మీకు ఆస్థి ఉండి
తగినంత రుణ సదుపాయం
పొందలేక పోతున్నారా?
ఉచిత సలహాలకై
మమ్మల్ని సంప్రదించండి
6303988189

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM
Postal License No. VSP / 96/ 2021 - 23
visit: www.visakhasamacharam.com

# విశాఖ సమాచారమ్




RNI No.52722/90 సంపుటి : 32 సంచిక : 299 విశాఖపట్నం, 21 సెప్టెంబరు 2022 బుధవారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00
Circulated at Visakhapatnam, Hyderabad, Vijayawada, Guntur, Tirupati, East Godavari, West Godavari, Kadapa, Nellore, Srikakulam, Vizianagaram, Yanam, Bhubaneswar, Raipur

## నాడు-నేడుపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ



**అమరావతి:** ఏపీలో విద్య, వైద్య రంగాల్లో అమలవుతున్న నాడు-నేడు కార్యక్రమంపై ఇవాళ అసెంబ్లీలో కీలక చర్చ జరిగింది. ఇందులో ముందుగా వైసీపీ ఎమ్మెల్యేలు, మంత్రులు తమ అభిప్రాయాలు వెల్లడించారు. అనంతరం చర్చకు ముగింపుగా ప్రసంగించిన సీఎం జగన్.. రాష్ట్రంలో ఏ స్థాయిలో నాడు-నేడు కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారో సుదీర్ఘంగా వెల్లడించారు. ప్రపంచ వ్యాప్తంగా చోటు చేసుకుంటున్న మార్పులకు తగినట్లుగా రాష్ట్రంలో నాడు-నేడు కార్యక్రమం చేపట్టినట్లు సీఎం జగన్ తెలిపారు.

నాడు-నేడుపై జగన్ ప్రసంగం రాష్ట్రంలో దశాబ్దాల క్రితం నెలకొల్పిన స్కూళ్లలో విద్యార్థులు వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చేవరకూ చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని సీఎం జగన్ తెలిపారు. ఈ దశలో ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిందన్నారు. ప్రభుత్వ స్కూళ్లను అలాగే ఉంచి కార్పోరేట్ స్కూళ్లను ప్రోత్సహించేందుకు తాము సిద్ధంగా లేమని, అందుకే పోటీ ప్రపంచానికి తగ్గటుగా విద్యార్థుల్ని, స్కూళ్లను మార్చేందుకు నాడు-నేడు చేపట్టామన్నారు. వైసీపీ అధికారంలోకి రాక ముందు ప్రభుత్వ స్కూళ్లలో ఇంగ్లీష్ మీడియం లేదని, సీబీఎస్ఈ చదువులు లేవని, ప్రభుత్వ రంగంలో స్కూళ్లే లేకుండా చేసే ప్రయత్నాలు జరిగాయని, కార్పోరేట్ రంగంలో కొందరి కోసమే ఇలా చేశారని జగన్ తెలిపారు. మౌలిక సౌకర్యాలు లేకపోయినా, డ్రాపౌట్లు పెరుగుతున్నా పట్టించుకోలేదన్నారు.

చంద్రబాబు సొంతూరులో స్కూళ్ల గత ప్రభుత్వంలో సీఎంగా ఉన్న చంద్రబాబు స్వగ్రామం నారావారిపల్లెలో స్కూళ్ల పరిస్థితి ఎంత అధ్వాన్నంగా ఉందో ఫొటోల్ని సీఎం జగన్ అసెంబ్లీలో పవర్ పాయింట్ ప్రజంటేషన్ ఇచ్చారు. ఆయన సొంత నియోజకవర్గం కుప్పంలోనూ అదే పరిస్థితి ఉందన్నారు. టాయిలెట్ల పరిస్థితి కూడా ఎలా ఉండేదో, తాము వచ్చాక ఎలా మార్చామో చూపించారు. కుప్పంలో శాంతిపురం స్కూల్ కూడా నాడు-నేడుతో ఎలా మారిందో జగన్ స్లైడ్ రూపంలో ప్రదర్శించారు. ఇలాంటి మార్పులు చేయకుండా స్కూళ్లను ఎందుకు గాలికి వదిలేశారో అందరూ ప్రశ్నించాల్సిన అవసరం ఉందన్నారు.

నాడు-నేడుతో స్కూళ్లలో 12 మార్పులు నాడు-నేడు పథకం ద్వారా ప్రతీ స్కూల్లోనూ 12 మార్పులు జరిగేలా చేశామని సీఎం జగన్ వెల్లడించారు. ప్రతీ స్కూల్లోనూ మంచి టాయిలెట్లు, నీటి సరఫరా, మరమ్మత్తులు, విద్యుదీకరణ, ఫర్నిచర్, గ్రీన్ చాక్ బోర్డ్స్, భవనాలకు రంగులు వేయడం, ఇంగ్లీష్ ల్యాబ్ ఏర్పాటు, ప్రహరీ గోడ, కిచెన్ షెడ్ల నిర్మాణం, అదనపు తరగతి గదులు, డిజిటల్ లెర్నింగ్ బోర్డుల ఏర్పాటు చేశామన్నారు. 45 వేల స్కూళ్లు, అంగన్ వాడీల రూపురేఖల్ని మూడు దశల్లో మారుస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ఇందుకోసం రూ.16 వేల కోట్లు ఖర్చుచేస్తున్నామన్నారు. నాడు-నేడు తొలిదశ పూర్తయిందని, రెండోదశ కూడా పూర్తవుతోందన్నారు.

స్కూళ్ల నిర్వహణ ప్రభుత్వ స్కూళ్లలో నాడు-నేడుతో పాటు విద్యార్థుల్ని స్కూళ్లకు రప్పించడం, మెరుగైన నిర్వహణ కోసం ప్రత్యేక నిధుల్ని ఇవ్వడంతో పాటు ప్రత్యేక పథకాల్ని కూడా అమలు చేస్తున్నట్లు సీఎం జగన్ తెలిపారు. ప్రతీ స్కూల్లోనూ 6 వేల గౌరవవేతనంతో ఆయాల్ని నియమించామన్నారు. అమ్మఒడి ద్వారా ప్రతీ పేద విద్యార్థి తల్లికి రూ.15 వేలు ఇవ్వడమే కాకుండా అందులో వెయ్యి రూపాయల్ని టాయిలెట్ల నిర్వహణ నిధికి, మరో వెయ్యి రూపాయలు స్కూళ్ల నిర్వహణ నిధికి ఇస్తున్నట్లు జగన్ వెల్లడించారు. వీటితో స్కూళ్లలో అవసరమైన మరమ్మత్తులు కూడా చేపట్టేందుకు వీలవుతుందన్నారు. 2035 నాటికి రాష్ట్రంలో అక్షరాస్యతను 70 శాతానికి తీసుకెళ్లేందుకు ప్రయత్నిస్తున్నట్లు జగన్ తెలిపారు.

విద్యాపథకాల వెల్లువ స్కూళ్లకు హాజరయ్యే విద్యార్థుల శాతం పెంచేందుకు అమ్మఒడితో పాటు జగనన్న గోరుముద్ద పేరుతో మధ్యాహ్న భోజన పథకం కూడా అమలు చేస్తున్నామన్నారు. గత మూడేళ్లలో అమ్మ ఒడికి రూ.17 వేల కోట్లు, గోరు ముద్దకు ఏటా రూ.1800 కోట్లు ఖర్చు పెడుతున్నట్లు జగన్ వెల్లడించారు. అలాగే విద్యాకానుక కింద రూ.886 కోట్లు ఖర్చుపెడుతున్నట్లు జగన్ తెలిపారు. అలాగే బైజూస్ కంటెంట్ తో విద్యార్థులకు ట్యాబ్ లు అందించే కార్యక్రమాన్ని కూడా ప్రారంభించినట్లు తెలిపారు. ఆయాల గౌరవ వేతనాన్ని సైతం రూ.3వేలకు పెంచామన్నారు. ఉన్నత విద్య చదివే పిల్లల కోసం వసతి దీవెన, విద్యాదీవెన వంటి పథకాల్ని కూడా విద్యార్థుల కోసం అమలుచేస్తున్నామన్నారు. డిగ్రీ, ఇంజనీరింగ్ వంటి కోర్సుల్లోనూ కరికులమ్ లో భారీ మార్పులు చేసి జాబ్ ఓరియంటెడ్ గా మార్చామన్నారు.

వైద్యరంగంలోనూ (మిగతా 2లో)

## శాసన సభ ఉప సభాపతిగా కోలగట్ల





**అమరావతి:** ఆంధ్రప్రదేశ్ శాసన సభ ఉప సభాపతిగా ఎన్నికైన విజయనగరం శాసన సభ్యులు కోలగట్ల వీరభద్రస్వామి మంగళవారం ఉదయం ఉప సభాపతిగా బాధ్యతలను చేపట్టారు. అమరావతిలోని ఆంధ్రప్రదేశ్ శాసన సభ భవనంలో వారికి కేటాయించిన ఛాంబరులో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన తదుపరి ఆయన ఈ బాధ్యతలను చేపట్టారు. ఉప సభాపతిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే పలువురు మంత్రులు, శాసన మండలి సభ్యులు, శాసన సభ్యులు ఆయన పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

సోమవారం జరిగిన శాసన సభ సమావేశంలో కోటగట్ల వీరభద్రస్వామి ఉప సభాపతిగా ఏకగ్రీవంగా ఎంపికైనట్లు శాసనసభ స్పీకర్ తమ్మినేని సీతారాం ప్రకటించిన వెంటనే సభాపతి సీటులో వీరు కూర్చొని కొంత సేపు సభను నిర్వహించడంతోనే వీరు ఉప సభాపతిగా బాధ్యతలను చేపట్టడం జరిగింది. అయితే ఉప సభాపతిగా బాధ్యతలను చేపట్టే అధికార ప్రక్రియను నేడు ఆయనకు కేటాయించిన ఛాంబరులో శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించిన తదుపరి మాత్రమే పూర్తిచేశారు.

ఈ సందర్భంగా ఉపసభాపతి కోలగట్ల వీరభద్రస్వామి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తనపై ఎంతో నమ్మకాన్ని ఉంచి ఎంతో గురుతరమైన బాధ్యతను తనకు అప్పగించినందుకు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని ఏ మాత్రం ఒమ్ముచేయకుండా తనకు అప్పగించిన గురుతర బాధ్యతలను నిష్పక్షపాతంగా నిర్వహిస్తూ శాసన సభా సమావేశాలు సజావుగా సాగే విధంగా తన శక్తి వంచనలేకుండా కృషిచేస్తానని ఆయన అన్నారు.

ఉప ముఖ్యమంత్రి (గిరిజన సంక్షేమం) పీడిక రాజన్న దొర, ప్రభుత్వ విఫ్ కరణం ధర్మశ్రీ, విజయనగరం పార్లమెంట్ సభ్యులు బెల్లాన చంద్రశేఖర్, శాసన మండలి సభ్యులు డా.పెనుమత్స వరాహ వెంకట సూర్యనారాయణ రాజు, పాకలపాటి రఘు వర్మ, పాలవలస విక్రాంత్, శాసన సభ్యులు బొత్స అప్పల నర్సయ్య, శంబంగి వెంకట చిన అప్పల నాయుడు, కడుబండి శ్రీనివాసరావు, బడ్డుకొండ అప్పల నాయుడు, అన్నంరెడ్డి అదీప్ రాజ్,యు.వి.రమణ మూర్తి రాజు, చెట్టి పాల్గుణ తదితరులు (మిగతా 2లో)

## ఆర్ఐఎన్ఎల్‌లో ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ కార్యక్రమం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆర్ఐఎన్ఎల్ సీఎండీ, అతుల్ భట్, & చీఫ్ మెంటర్ (కల్పతరు) మరియు ఎస్‌టీపీఐ (సాఫ్ట్‌వేర్ టెక్నాలజీ పార్క్ ఆఫ్ ఇండియా) డైరెక్టర్ జనరల్ అరవింద్ కుమార్, పరిశ్రమ 4.0 (కల్పతరు) ప్రతిష్టాత్మక సెంటర్ ఆఫ్ ఎంటర్‌ప్రెన్యూర్‌షిప్ (సీఓఈ)ని మరియు ఓసీపీ1 (ఓపెన్ ఛాలెంజ్ ప్రోగ్రామ్-1) మంగళవారం వర్చ్యువల్ విధానంలో ప్రారంభించారు.

ఈ కార్యకలాపం యొక్క మొదటి దశలో, ఆర్ఐఎన్ఎల్ అందుబాటులో ఉన్న కొన్ని సమస్య ప్రకటనలను (ఆర్ఐఎన్ఎల్ ఉత్పత్తి ప్రాంతానికి సంబంధించిన సవాళ్లు) వెబ్‌సైట్‌లో (https:\Kalpataru.stpi.in) షేర్ చేసింది మరియు ఈ ఓసీపీ ప్రోగ్రామ్ ద్వారా స్టార్ట్-అప్‌లు కల్పతరు ప్రాజెక్టులో పనిచేయడానికి ఎంపిక చేయబడతాయి. . .పరిశ్రమ 4.0లో పని చేయడానికి కంప్యూటర్ సైన్స్ మరియు సంబంధిత గ్రాడ్యుయేట్‌లు మాత్రమే అనే సాధారణ భావనకు విరుద్ధంగా ఈ సీఓఈలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పరిజ్ఞానంతో కూడిన ఇంజనీరింగ్‌కు సంబంధించిన అన్ని డొమైన్‌లు అవసరమని శ్రీ అరవింద్ కుమార్ తన కీలక ప్రసంగంలో వ్యక్తం చేశారు. భారతదేశం అంతటా ఉన్న మొత్తం 20 ఎస్‌టిపిఐ సీఓఈలకు కల్పతరు తల్లి పాత్ర పోషిస్తుందని మరియు ఇది అన్ని ఇతర సీఓఈలకు మరింత ప్రేరణ కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ఆర్ఐఎన్ఎల్, సీఎండీ, శ్రీ అతుల్ భట్ ప్రసంగిస్తూ, మీట్ (మినిస్ట్రీ ఆఫ్ ఎలక్ట్రానిక్స్ & ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ), ఎస్‌టిపిఐ మరియు ఆర్ఐఎన్ఎల్ కన్సార్టియం పరిశ్రమ 4.0ని రిల్ లోనూ , వైజాగ్‌లోని ఇతర పీఎస్‌యులు మరియు ఇతర ఉక్కు పరిశ్రమలలో అమలు చేయడంలో స్టార్టప్‌లను ప్రోత్సహించడంలో విశేషమయిన పాత్ర పోషిస్తాయని చెప్పారు. భారత ప్రభుత్వ ఆత్మ నిర్భర్ భారత్ విధానం ప్రకారం స్టార్టప్‌ల పెంపకంలో సహాయం చేయడానికి ఆర్ఐఎన్ఎల్ కట్టుబడి ఉందని మరియు ఆర్ఐఎన్ఎల్ యొక్క సమస్యలు/ సవాళ్లను పరిష్కరించుకోవడంలో ప్రయోజనాలను (మిగతా 2లో)

## దక్షిణ మధ్య రైల్వే రిక్రూట్‌మెంట్

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** 19.09.2022 మీడియాలో వచ్చిన వార్తలకు ఖండన

1. లెవెల్ - 1 (మునుపటి గ్రూప్ డి )పోస్టులకు జరుగుతున్న కంప్యూటర్ ఆధార ఎంపిక పరీక్ష సి ఈ ఎన్ నెంబరు

ఆర్ ఆర్ సి - 01/2019 నిర్వహణ కోసం ఆర్ ఆర్ బిలు ఎంతో పేరొందిన సంస్థ సేవలను తీసుకోవడం జరిగింది. ఈ పరీక్షలకు ఒక కోటీ పది లక్షల మంది హాజరవుతున్నారు. ఇప్పటివరకు 12 రైల్వే జోన్లలో కంప్యూటర్ ఆధార పరీక్ష మూడు దశలు పూర్తయ్యాయి. నాల్గవ దశ 19.09.2022న మొదలైంది.

2. పరీక్షను సక్రమంగా ఎలాంటి అవకతవకలకు తావులేకుండా వివిధ భద్రత, రక్షణ చర్యలను పరీక్ష నిర్వహణ వ్యవస్థలో ఏర్పాటు చేయడం జరిగింది. కంప్యూటర్ తర్కం ద్వారా నియమరహిత పద్ధతిలో అభ్యర్థులకు పరీక్షా కేంద్రాలను కేటాయించడం జరిగింది. అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి వచ్చి నమోదు చేసుకున్న తరువాత నియమరహితంగా ల్యాబ్ మరియు సీట్ల కేటాయింపు కూడా జరుగుతుంది.

3. పరీక్ష ప్రశ్నా పత్రం గట్టి సంకేత నిక్షిప్త సందేశం రూపంలో (256 బిట్ సంకేతరూపంలో) ఉంటుంది మరియు అభ్యర్థి మినయ్యా మరే వ్యక్తి కూడా ప్రశ్నా పత్రం చదువలేరు. అది కూడా పరీక్ష ప్రారంభమై అభ్యర్థి కంప్యూటర్ పై రెండవ మరియు తుది లాగిన్ అయిన తరువాత ఈ దశలో ప్రశ్నాపత్రం చదవడానికి వీలుగా తెరుచుకుంటింది.

4. ఒక గదిలో అభ్యర్థులకు ప్రశ్నాపత్రాలు నియమరహితంగా ఇవ్వడమే కాక ప్రశ్నా పత్రంలో ఒక్కో ప్రశ్నకు అభ్యర్థికి జవాబు ఎంచుకోవడానికి నాలుగు వికల్పాలు ఉంటాయి. వాటిని కూడా నియమరహితంగా అమర్చడం జరిగింది. అందువల్ల పరీక్షా కేంద్రంలో ప్రతి అభ్యర్థికి ఇచ్చే ప్రశ్నా పత్రం మరొకరికి రాదు. అంటే అది ఏకైక ప్రశ్నాపత్రం అన్నమాట. ఆవిధంగా సంస్థ రూపొందించిన ప్రధాన (మాస్టర్) ప్రశ్నా పత్రంలో ప్రశ్నల అమరిక ఏ ఒక్క అభ్యర్థి ప్రశ్నా పత్రంతో సరిపోలేదు. కావున ఎవరైనా అతడు/ఆమె ప్రశ్నా పత్రానికి జవాబుల కీ ఇస్తానని చెప్పడం పూర్తిగా బూటకం, నిరాధారం మరియు తప్పుదోవ పట్టించడమే అవుతుంది.

5. పరీక్షలను సి సి టి వి ల వీక్షణలో గట్టి నిఘా మధ్య నిర్వహించడం జరుగుతుంది. అభ్యర్థులందరూ కనిపించేలా ప్రతి ఒక్క అభ్యర్థి ప్రవేశం దగ్గర నుంచి నిష్క్రమించే వరకు పూర్తి రికార్డింగ్ చేయడం జరుగుతుంది. అంతేకాక పరీక్షలు సజావుగా జరిగేందుకు అభ్యర్థులు మరియు పరీక్షా నిర్వహణ సంస్థ సిబ్బంది ప్రవర్తనపై కన్నేసి ఉండటానికి రైల్వే మంత్రిత్వ శాఖా తమ సొంత సిబ్బందిని ప్రతి పరీక్షా కేంద్రానికి నియోగిస్తుంది.

(మిగతా 2లో)

## తలసేమియా రోగులకు ఉచితంగా మెరుగైన వైద్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** తలసేమియా వ్యాధితో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా మెరుగైన వైద్యం అందించేందుకు తలసేమియా సెంటర్ ను అందుబాటులోకి తీసుకొచ్చామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ మల్లికార్జున తెలిపారు. మంగళవారం ఉదయం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆవరణలో సుమారు రూ.20లక్షల వ్యయంలో కొత్తగా నిర్మించిన తలసేమియా సెంటర్ ను లారస్ ల్యాబ్స్ సిఈఓ డా. సిహెచ్ సత్య నారాయణతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున మాట్లాడుతూ తల సేమియా ఒక అరుదైన వ్యాధి అని దీనికి జీవిత కాలం వైద్యం అవసరమని పేర్కొన్నారు. ఈ సెంటర్ ప్రారంభించడానికి సహకరించిన లారెన్స్ లాబ్స్ సిబ్బందిని అభినందించారు. రానున్న రోజుల్లో ఇటువంటి కార్యక్రమాలు మరెన్నో చేపడతామని పేరొన్నారు.

లారెస్ ల్యాబ్స్ సీఈఓ డాక్టర్ సిహెచ్ సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సెంటర్ ద్వారా ప్రజలకు వైద్యం ఇంకా చేరువ కానుందన్నారు. ఈ సెంటర్లో 6000 నుంచి 10000 మంది రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలకు ఉచితంగా బ్లడ్ ట్రాన్స్మిషన్ చేసే సామర్థ్యం కలదన్నారు. రానున్న కాలంలో ఇటువంటి కార్యక్రమాలు (మిగతా 2లో)

## క్షేత్రస్థాయి పర్యటన చేసిన నూతన కమిషనర్ రాంబాబు



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** నగరంలో పారిశుధ్యం నిర్వహణలో నిర్లక్ష్యం వహించరాదని జివిఎంసి కమిషనర్ పి రాజాబాబు ప్రజారోగ్యపు అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన క్షేత్ర స్థాయి పర్యటనలో భాగంగా 4వ జోన్, 30వ వార్డు పరిశిలోని తాడివీధి, ఏనుగల వీధి, సాలిపేట తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ కె అప్పల రత్నం తో కలసి పర్యటించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ పారిశుద్యం పై నిర్లక్ష్యం వహించరాదని, వార్డులో చాల చోట్ల కాలువల లోనూ, బహిరంగ ప్రదేశాలలోనూ వ్యర్థాలు అధికంగా కనిపిస్తున్నాయని, వాటిని ఎప్పటికప్పుడు అధికారులు దగ్గరుండి పారిశుధ్య కార్మికులచే శుభ్రం చేయించాలని ఆదేశించారు. చెత్త ఎక్కువగా పడే ప్రాంతాలలోని చుట్టూ ప్రక్కల ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు.

ప్రతి రోజూ ఇంటిలోని చేత్తను ఏమి చేస్తున్నారూ..., క్లాప్ వాహనం సమయానికే వస్తుందా అని స్థానిక ప్రజలను కమిషనర్ ఆరా తీయగా సమయానికే చెత్త తరలించే వాహనం వస్తుందని, రాని రోజులలో ఇంటిలోని వ్యర్థాలను సమీప డస్ట్ బిన్లలో వేస్తున్నామని కమిషనర్ కు ప్రజలు తెలిపారు. సమీప టిఫిన్ సెంటర్ వద్దకు వెళ్లి ఆహార పదార్థాల ప్యాకింగ్, వాడే ప్లేట్లను పరిశీలించి, వ్యర్థాలను డస్ట్ బిన్లలో వేయాలని సూచించడంతో పాటూ ఎప్పటికీ ప్లాస్టిక్ క్యారీ బ్యాగులను వాడరాదని టిఫిన్ సెంటర్ యజామానికి సూచించారు.

నిరుపయోగంగా ఉన్న ప్రజా మరుగు దొడ్ల స్థానంలో కళ్యాణ మండపం నిర్మించాలని అడిగామని అందుకు స్పందించి, ప్రజా మరుగుదొడ్లను తొలిగించారు కాని, కళ్యాణ మండపం నిర్మించుటకు అనుమతులు ఇంకా మంజూరు కాలేదని ఇక్కడ ప్రజల అవసరార్థం కళ్యాణ మండపం నిర్మించుటకు అనుమతులు మంజూరు చేయాలని స్థానిక కార్పొరేటర్ కమిషనర్ దృష్టికి తీసుకు రాగ కమిషనర్ సానుకూలంగా స్పందించి పరిస్కరిస్తామని తెలిపారు.

అనంతరం వార్డులో ఏర్పాటు చేసిన సీజనల్ వ్యాధులపై అవగాహనా కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు దోమల వృద్ధిపై అవగాహన కల్పించడంతో పాటూ మలేరియా, డెంగ్యూ లాంటి వ్యాధులు ప్రబల కుండా ప్రజలు జాగ్రత్తలు పాటించాలని, డెంగ్యూ దోమ మంచి నీటిలోనే పుడుతుందని, అందుకు ఇళ్లలోని మంచి నీరు మూడు రోజుల కంటే ఎక్కువగా ఉంచరాదని, పరిసరాలను పొడిగా ఉంచుకోవాలని, ఖాళీ సీసాలు, పూల కుండీలు లోని నీరు, కొబ్బరి బొండాలు మొదలైన వాటిలో నీరు నిల్వ లేకుండా చూడాలని పనికిరాని వ్యర్థాలను ప్రతి రోజూ ఇంటికి వచ్చే పారిశుధ్య కార్మికులకు అందించాలని సూచించారు. వర్షాలు అధికంగా పడుతున్నందున రోడ్డు ఇరుపక్కల ఉన్న గుంతలలోనూ, కాలువలలోనూ, నీరు నిల్వ లేకుండా చూడాలని అధికారులను (మిగతా 2లో)

(మొదటి పేజీ తరువాయిలు)

## నాడు-నేడుపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చ

పెను మార్పులు వైద్యరంగంలోనూ భారీ మార్పులు చేపడుతున్నట్లు జగన్ వెల్లడించారు. వైసీపీ ప్రభుత్వం రాకముందు గ్రామాల్లో పరిస్థితులు దారుణంగా ఉండేవన్నారు. అక్కడా నాడు-నేడు అమలు ద్వారా ఆస్పత్రుల రూపురేఖలు మార్చామన్నారు. ఎలుకలు కొరికి పిల్లలు చనిపోయే పరిస్థితులు, సెల్ ఫోన్ల వెలుగులో ఆపరేషన్లు చేసే పరిస్థితుల నుంచి ఇప్పుడు నాడు-నేడుతో భారీ మార్పు వచ్చిందన్నారు. అలాగే రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా కొత్తగా 17 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేస్తున్నట్లు జగన్ చెప్పారు. ఆరోగ్య శ్రీ అమలు ద్వారా రాష్ట్రంలో వైద్యాన్ని పేదలకు సూపర్ స్పెషాలిటీ సేవలు అందిస్తున్నామన్నారు.

### శాసన సభ ఉప సభాపతిగా కోలగట్ల

శాసన సభ ఉప సభాపతిగా నూతంగా బాధ్యతలను చేపట్టిన కోలగట్ల వీరభద్ర స్వామికి పుష్పగుచ్చాలు అందజేస్తూ అభినందనలు తెలిపారు.

### ఆర్ఐఎన్ఎల్‌లో ఎంటర్‌ప్రెన్యూర్ షిప్ కార్యక్రమం

పొందుతుందని ఆయన చెప్పారు. అతుల్ భట్ విశాఖపట్నంలోని ఎన్‌టిపిసి, హెచ్‌పీసీఎల్, బిఎఆర్‌సి, హెచ్ఎస్‌వై, పోర్ట్ ట్రస్ట్, బిహెచ్ఈఎల్ వంటి అన్ని ప్రధాన పరిశ్రమలు కూడా తమ సమస్యలను పరిష్కరించుకోవడంలో కల్పతర్పు సేవలను ఉపయోగించుకోవాలని అభ్యర్థించారు. "ఈ దిశలో ఇతర పరిశ్రమల సహకారంతో పరిశ్రమ 4.0 యొక్క ముందస్తు అమలు ద్వారా భారతదేశానికి ప్రయోజనం చేకూరుతుందని అని శ్రీ అతుల్ భట్ చెప్పారు.

కేశవ్ ఆర్ మురుగేష్, డబ్ల్యుఎన్ఎస్ గ్రూప్ సీఈఓ మరియు కో-చీఫ్ మెంటర్, కల్పతరు, ప్రొఫెసర్ పివిజిడి ప్రసాద్ రెడ్డి, ఆంధ్రా యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ మరియు ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్లు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

హైదరాబాద్‌లోని (STPI & STPINEXT) డైరెక్టర్ డాక్టర్ సివిడి రాంప్రసాద్ స్వాగతోపన్యాసం చేయగా, ఎస్‌టిపిఐ-విశాఖపట్నం అదనపు డైరెక్టర్ మరియు ఒఐసి డాక్టర్ బి. సురేష్ వందన సమర్పణ చేశారు.

### దక్షిణ మధ్య రైల్వే రిక్రూట్‌మెంట్

6. అందువల్ల అభ్యర్థులను తప్పుదోవపట్టించి, అక్రమ పద్ధతిలో (లంచం తీసుకొని) ఉద్యోగం ఇప్పిస్తామని బూటకపు హామీలతో మోసగించడానికి ప్రయత్నించే దళారుల నుంచి జాగ్రత్త పడవలసిందిగా అభ్యర్థులను మరొకసారి విజ్ఞప్తి. మరియు ఎలక్ట్రానిక్ & ప్రింట్ మీడియాలో వెలువడుతున్న వార్తలను పట్టించుకోరాదని కోరుతున్నాము. ఇదే విషయాన్ని ఇదివరకే అభ్యర్థులకు రైల్వే రిక్రూట్మెంట్ బోర్డులు ఒక ప్రకటన ద్వారా ఆర్ ఆర్ బిల వెబ్ సైట్ లో 29.08.2022న ప్రచురించిన నోటీసులో స్పష్టం చేయడం జరిగింది.

### తలసేమియా రోగులకు ఉచితంగా మెరుగైన వైద్యం

ఇంకా చేపడతామని అన్నారు.

అనంతరం జిల్లా కలక్టర్ డా.ఎ.మల్లిఖార్జున వార్డులో పరిశీలించి రక్తహీనతతో బాధపడుతున్న పిల్లలు, వారి తల్లిదండ్రులతో మాట్లాడి అక్కడ అందుతున్న వైద్య సేవలు, ల్యాబ్ టెస్టులు తదితర విషయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

ఈ కార్యక్రమంలో ఇండియన రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డా. వై. శివ నాగేందర్ రెడ్డి, డాక్టర్ లక్ష్మి, లారస్ ల్యాబ్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### క్షేత్రస్థాయి పర్యటన చేసిన నూతన కమిషనర్ రాంబాబు

ఆదేశించారు. ఈ పర్యటనలో ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్జి శాస్త్రి, జోనల్ కమిషనర్ చక్రవర్తి, కార్య నిర్వాహక ఇంజనీరు రమణ మూర్తి, ఎఎంఒహెచ్ డాక్టర్ కిషోర్, ఎసిపి వెంకటేశ్వర రావు, ఇతర ప్రజారోగ్యపు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ మళ్లీ సమస్యలు రాకుండా రీ-సర్వే

**విజయనగరం:** మళ్లీ మళ్లీ భూ సమస్యలు రాకుండా.. రైతులకు భవిష్యత్తులో ఎలాంటి సమస్యలు ఎదురు కాకుండా శాశ్వత హక్కులు కల్పించే లక్ష్యంతో జగనన్న శాశ్వత భూ హక్కు- భూ రక్ష పథకంలో భాగంగా జిల్లాలో రీ-సర్వే ప్రక్రియ ఆశాజనకంగా సాగుతోందని జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్ పేర్కొన్నారు. బాడంగి, రామభద్రపురం, తెర్లాం, బొబ్బిలి, జామి, కొత్తవలస, వంగర, సంతకవిడి తదితర మండలాల పరిధిలో 125 గ్రామాల్లో రీ-సర్వే పూర్తయిందని వివరించారు. ఇప్పటి వరకు సర్వే పూర్తయిన గ్రామాల్లో అక్టోబర్ తొలి వారం నుంచి ఎల్.పి.ఎన్.(ల్యాండ్ పార్శిల్ నెంబర్)తో కూడిన పత్రాలను అందజేస్తామని తెలిపారు. జిల్లాలో జరుగుతున్న రీ-సర్వే ప్రక్రియపై రైతులకు ఉన్న సందేహాలను నివృత్తి చేస్తూ.. ఇప్పటి వరకు జరిగిన ప్రక్రియపై మంగళవారం పూర్తిస్థాయి వివరాలు అందజేశారు.

రైతులకు ఎలాంటి ఇబ్బందీ లేకుండా రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా సులభతర విధానంలో భూ హక్కులు కల్పించాలని నిర్దేశించినట్లు జేసీ పేర్కొన్నారు. ఈ మేరకు జిల్లాలో వీఆర్వోలు, సర్వేయర్లు, సాంకేతిక సిబ్బంది, గ్రామ వాలంటీర్లు మొత్తం 2000 మందితో రీ-సర్వే ప్రక్రియ నిరంతరం సాగుతోందని వివరించారు. వీరందరి సాయంతో జిల్లాలో తక్కువ కాలంలో అనుకున్న లక్ష్యాలను సాధించగలిగామని హర్షం వ్యక్తం చేశారు. రీసర్వే సజావుగా సాగేందుకు ఇప్పటికే పలు దఫాలు క్షేత్రస్థాయి సిబ్బందికి శిక్షణలు ఇప్పించామని తెలిపారు. ఇప్పటికే 60 శాతం డ్రోన్ సర్వే పూర్తయిందని వెల్లడించారు.

నిబంధనల మేరకే రీ-సర్వే ప్రక్రియ జిల్లాలో చేపడుతున్న రీ-సర్వే ప్రక్రియలో ప్రభుత్వ నిబంధనలను తు.చ తప్పకుండా పాటిస్తున్నామని జేసీ అన్నారు. దీనిలో భాగంగా సర్వే చేపట్టబోయే గ్రామంలో ముందుగా సెక్షన్.13 ద్వారా సమాచారం తెలియజేస్తున్నామని, ఫారం.8 ద్వారా నోటీసులు కూడా అందజేస్తున్నామని తెలిపారు. సర్వే ప్రక్రియ మొదలైన నాటి నుంచి పత్రాలు అందజేసే వరకు ఐదు సార్లు గ్రామ సభలు నిర్వహిస్తున్నామని వివరించారు. గ్రామ సభల్లో ప్రజల ఆమోదం మేరకే ముందుకు వెళుతున్నామని స్పష్టం చేశారు. రీసర్వే జరిగే గ్రామాల్లో లేదా పూర్తయిన గ్రామాల్లోని ప్రజలకు ఎలాంటి అభ్యంతరాలున్నా స్థానిక సచివాలయల్లో దరఖాస్తులు చేసుకోవచ్చని జేసీ ఈ సందర్భంగా పేర్కొన్నారు.

ఎలాంటి సమస్యలకు పరిష్కారం లభిస్తుంది రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఈ రీ-సర్వే ప్రక్రియ ద్వారా ఏళ్లనాటి సమస్యలకు పరిష్కారం లభిస్తుందని జేసీ చెప్పారు. సాదా బై నామా భూములకు, చుక్కల భూములు అనుభవిస్తున్న వారికి, డీ-పట్టాదార్లకు, పార్టీషన్ డీడ్‌కు సంబంధించిన భూములకు రీసర్వే ద్వారా శాశ్వత పరిష్కారం దొరుకుతుందని జేసీ పేర్కొన్నారు. కోర్టు పరిధిలో ఉన్న అంశాలకు తప్ప మిగతా అన్ని రకాల భూ సమస్యలకు సులభతరమైన విధానంలో పరిష్కారం లభిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పార్టీషన్ డీడ్‌కు సంబంధించి రిజిస్ట్రేషన్ చేయాలనే నిబంధన ఏమీ లేదని నోటరీ ద్వారా అంగీకార పత్రం అందజేసినట్లయితే సమస్యను పరిష్కరిస్తామని జేసీ చెప్పారు. ప్రధానంగా 22ఏ భూములకు శాశ్వత పరిష్కారం దొరుకుతుందని జేసీ వివరించారు.

**అక్టోబర్ తొలివారంలో భూ హక్కు పత్రాలు పంపిణీ :** ఇప్పటి వరకు జిల్లాలో రీ-సర్వే పూర్తయిన 125 గ్రామాల్లో అక్టోబర్ తొలి వారం నుంచి ఎల్.పి.ఎన్.(ల్యాండ్ పార్శిల్ నెంబర్)తో కూడిన భూహక్కు పత్రాలు సుమారు 15వేల మంది రైతులకు అందజేస్తామని జేసీ మయూర్ అశోక్ పేర్కొన్నారు. అలాగే సర్వే రాళ్ల విషయంలో ప్రభుత్వం నేరుగా అందించినవి తీసుకున్నా ఫర్వాలేదు లేదా రైతులే నేరుగా రాళ్లను పాతుకోవచ్చని స్పష్టం చేశారు. నిబంధనల మేరకు సంబంధిత రైతుకు సర్వే రాళ్ల నిమిత్తం నగదు కూడా అందజేస్తామని చెప్పారు. రైతుల ప్రాథమిక సమాచారం సేకరించే పనిలో క్షేత్రస్థాయి సిబ్బంది నిమగ్నమై ఉన్నారని, వారికి రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు సహకరించాలని జేసీ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక సమాచారంలో భాగంగా రైతులు వారి పూర్తి వ్యక్తిగత వివరాలు, చిరునామా, ఆధార్ కార్డు, ఫొటో, ఫోన్ నెంబర్ అందజేయాల్సి ఉంటుందని వివరించారు. రీ-సర్వే ప్రక్రియపై అపోహలు వీడి.. మరింత ఆశాజనకంగా ఈ ప్రక్రియ కొనసాగేందుకు జిల్లాలోని రైతాంగం సహకరించాలని జేసీ కోరారు.

# ఏయూ వీసీ ప్రసాదరెడ్డిపై పోలీస్ కేసు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ప్రాంతీయ విద్వేషాలు రెచ్చగొట్టే విధంగా వ్యాఖ్యలు చేశారంటూ ఏయూ ఉపకులపతి ప్రసాద్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలంటూ విశాఖపట్నం మూడో పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం వి ప్రణవ్ గోపాల్ .

ఉత్తరాంధ్ర పై దండయాత్ర చేస్తామంటే చూస్తూ ఊరుకుంటామా అనే వ్యాఖ్యల విషయంలో ఫిర్యాదు.

ఆంధ్ర విశ్వవిద్యాలయ ఉపకులపతిగా వ్యవహరిస్తూ రెచ్చగొట్టే వ్యాఖ్యలతో ప్రాంతీయ విద్వేషాలు రగిల్చేలా చేయడం చట్ట వ్యతిరేకం.

గతంలో కూడా రెడ్డి కుల ఆత్మీయ సమావేశం లో పాల్గొని వైసీపీకి ఓటు వేయాలని వివాదాన్ని సృష్టించారు.

ఎయు ఉపకులపతి ప్రసాద్ రెడ్డి వ్యాఖ్యలు విశ్వవిద్యాలయాల చట్టానికి వ్యతిరేకంగా ఉన్నాయి.

ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని వైకాపా కార్యాలయం గా మార్చారు.

యూనివర్సిటీ ప్రతిష్టకు , ఔన్నత్యానికి ప్రతిబంధకంగా మారారు.

రాజకీయాలకు అతీతంగా వ్యవహరించవలసిన ఉపకులపతి విద్వేషపూరిత వ్యాఖ్యలతో ప్రాంతీయ విభేదాలను రెచ్చగొట్టడం దురదృష్టకరం.

ఎయు ఉపకులపతి ప్రసాద్ రెడ్డిని తక్షణమే భర్తరఫ్ చేయాలి.

అడవులను నరికి వేయడం, రాజకీయ కార్యకలాపాల్లో ప్రత్యక్షంగా పాల్గొనడం, అవినీతి వంటి చర్యలతో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారు.

ఏయూ ఉపకులపతి చట్ట వ్యతిరేకంగా వ్యవహరిస్తుంటే ప్రభుత్వం ఏమి చేస్తుంది? ఏయూ ఉపకులపతి పై ప్రభుత్వం చర్యలు తీసుకోకుంటే గవర్నర్‌ని కలుస్తాం.

పంచాంగం

బుధవారం 21-9-2022
శుభకృత్ నామ సంవత్సరము
దక్షిణాయణం వర్ష రుతువు
భాద్రపద మాసం

తిథి : బ. ఏకాదశి రా. 11.32
నక్షత్రం : పుష్యమి రా. 11.45
వర్జ్యం : ఉ. 05.57 ల 07.43 వ



సమస్యలతో సతమతమవడం కంటే సాధకుల సహాయం కోరుట మేలు.

బ్రహ్మశ్రీ హనుమద్దాస్ స్వామీజీ గారు ప్రస్తుతం చెన్నై నగరంలో ఉన్నారు.

సెల్ : 9440537607

## రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిగా భీమరశెట్టి



అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా లోనీ ఎలమంచిలి నియోజక వర్గం తిమ్మరాజుపేట గ్రామం చెందిన భీమరశెట్టి శ్రీనివాసరావు తెలుగుదేశం పార్టీకి కరుడుగట్టిన కార్యకర్త భీమరశెట్టి శ్రీనివాసరావుకు రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి పదవి వరించింది. శ్రీనివాసరావు .రాజకీయ రంగ ప్రవేశం తెలుగుదేశం పార్టీలోనే, గ్రామ కమిటీ అధ్యక్షులుగా మండల బీసీ సెల్ అధ్యక్షులుగా, విశాఖ జిల్లా తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులుగా, పలు పదవులు నిర్వహించారు ఇప్పుడు రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా అనకాపల్లి జిల్లా నుంచి అందరి నేతలు సహకారంతో ఏకగ్రీవంగా ఎంపిక చేసిన మాజీ టీటీడీ చైర్మన్, మాజీ ఎమ్మెల్సీ పప్పల చలపతిరావు, ఎలమంచిలి నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రగడ నాగేశ్వరరావు సహాయ సహకారాలతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ , తెలుగుదేశం పార్టీ రాష్ట్ర బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా భీమరశెట్టి. శ్రీనివాసరావు నునియమించారు .బీసీలలో మంచిపట్టున నేతగా గుర్తింపు ఉంది బీసీ సంఘాలతో బీసీ సమస్యలపై అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు . ప్రమాణ స్వీకారం అనంతరం అనకాపల్లికి వచ్చిన వెంటనే ఘనంగా స్వాగత సత్కారములు ఏర్పాట్లు చేయుటకు తెలుగుదేశం పార్టీ బీసీ నేతలు సన్నాహాలు చేస్తున్నారు. తనకు గౌరవాన్ని కల్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు అందరికీ ఈ సందర్భంగా శ్రీనివాస రావు కృతజ్ఞతలు తెలిపారు

# జిల్లాలో 3 లక్షల 4వేల మందికి ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ

**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** బుధవారం జిల్లాలో గల 3 లక్షల 4వేల 176 మంది పిల్లలకు నులి పురుగుల నిర్మూలన నిమిత్తము ఆల్బెండజోల్ మాత్రలను ఉచితంగా ఇస్తారని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏ.హేమంత్ తెలిపారు. ఒక సం. నుండి 19 సం.ల వయస్సు గల బాలబాలికలకు అంగన్వాడి కేంద్రాలు, పాఠశాలలు, కళాశాల విద్యార్థిని విద్యార్థులకు, కౌమార బాలబాలికలకు అన్ని ప్రభుత్వ ప్రైవేటు విద్యా సంస్థలలో ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లుచెప్పారు. 1364 ప్రభుత్వ 312 ప్రైవేటు పాఠశాలలు 57 ప్రభుత్వ, ఎయిడెడ్, 49 ప్రైవేటు జూనియర్ కళాశాలలు, 15 టెక్నికల్, కళాశాలల్లో పిల్లలకు మాత్రలు ఇస్తామన్నారు. 2సం.ల లోపు వయసున్న పిల్లలకు సగం మాత్ర కరిగించి త్రాగించాలని, 2నుండి 19 సం. వయసు వారికి పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత చప్పరించేటట్లు చూడాలన్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు విద్యాశాఖ, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖల సహకారంతో ఈ కార్యక్రమం జరుగుతుందని వెల్లడించారు.

# పెళ్లైన ఏడాదిలోనే విడాకులు తీసుకుంటున్న యువ జంటలు

పెళ్ళి చేసుకున్న కొత్త జంటలు.. ఇలాంటి వెర్రి కారణాల వల్ల ఏడాదిలోపే విడాకులు తీసుకుంటారు..

పెళ్లయి నెల రోజులు కావస్తున్నా విడాకులు తీసుకున్నట్లు పొరుగువారి గాసిప్‌ల వల్లనో, వాట్సాప్ గ్రూప్ చాటింగ్‌ల వల్లనో మీరు వినే ఉంటారు. అవును.. ఇటీవల పెళ్లయిన ఏడాదిలోపే విడాకులు తీసుకునే వారి సంఖ్య పెరుగుతోంది. ఇందులో విద్యావంతులు ముందుంటారనేది చేదు నిజం.పెద్దలు కుదిర్చిన పెళ్లి అయినా.. ఎన్నో ఏళ్లుగా ప్రేమించుకుంటున్న యువకులు, పెళ్లయిన ఆరు నెలల్లోనే నేను ఓ వైపు, నువ్వు మరో వైపు అంటూ విడాకులు తీసుకుని వివాహ బంధాన్ని ముగించుకుంటున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందనేది మీ ప్రశ్న అయితే, విడాకులే మార్గమని మీరు ఎందుకు నిర్ణయించుకుంటారు, దీనికి చాలా కారణాలు ఉన్నాయి..

తమ భాగస్వామి కంటే తామే బెటర్ అనే ఫీలింగ్ పెళ్లయ్యాక చాలా మందికి తమ భాగస్వామి కంటే తామే బెటర్ అనే అహంభావం ఏర్పడుతుంది. నా మంచితనం కోసం మరో అబ్బాయి/అమ్మాయి పడిపోతున్నారు. నాకు సరిపోని వాడిని ఎందుకు పెళ్లి చేసుకున్నానా, నా మంచి క్యారెక్టర్‌కి వీళ్లే సరైన జోడీ కాదా అని నా మనసులో 'ఇగో' క్రాస్‌లైట్ విసురుతుంది. కాలం గడుస్తున్న కొద్దీ జీవిత భాగస్వామి ఏ మంచి పని చేసినా అందులో తప్పులు దొరుకుతాయి. ఇది తప్పని తెలిసినా సరే అన్నట్లు ఆడే బిగుమన ఆగ్రహానికి దారి తీస్తుంది. ఇది కొనసాగుతుంది మరియు జంట విడాకులపై సంతకం చేయడానికి దారితీస్తుంది. కానీ ప్రపంచంలో అందరూ మంచివారు కాదని గుర్తుంచుకోండి, ప్రతి ఒక్కరికీ ఏదో ఒక రకమైన నల్ల మచ్చ ఉంటుంది. దాని కోసం వెతకడానికి బదులుగా, మీ భాగస్వామి యొక్క మంచి లక్షణాలను పరిగణించండి మరియు మీరు మంచిగా ఉండటం గురించి మరచిపోండి.స్వేచ్ఛ లేదన్న ఫీలింగ్ పెళ్లయ్యాక నా స్వేచ్ఛ



ముడిపడిపోయిందని, అనుకున్నది సాధించలేక పోతున్నానని మొరపెట్టుకుంటాను. ఈ రోజుల్లో అందరూ విద్యావంతులే. అందువల్ల, చాలా మంది బాలికలు ఉపాధి పొందుతున్నారు. పెళ్లయిన తర్వాత కెరీర్‌ను కొనసాగించలేకపోవడం వల్ల పంజరంలో కూరుకుపోయిన అనుభూతి కలుగుతుంది. కెరీర్ ముఖ్యం, పెళ్లయ్యాక పెద్ద పెద్ద అవకాశాలు వస్తాయి అనుకునే వారికి, బయటికి వెళ్లి ఇంట్లో పని చేయాల్సిన అవసరం లేనప్పుడు, లోలోపల కలకలల గోపురం కూలిపోతున్నట్లు అనిపించవచ్చు. ఇది విడాకులకు కూడా దారి తీస్తుంది.

కమ్యూనికేషన్ లేకపోవడం పెద్దలు కుదిర్చిన వివాహం అంటే వధూవరులకు ఒకరికొకరు పెద్దగా పరిచయం లేదు. పెళ్లి తర్వాతే ఒకరినొకరు అర్థం చేసుకుని ముందుకు వెళ్లగలుగుతున్నారు. కానీ పెళ్లయ్యాక భార్యాభర్తలు ఉద్యోగరీత్యానో, ఇతరత్రా కారణాల వల్లనో స్వేచ్ఛగా మాట్లాడుకునే అవకాశాలు రాకపోవడంతో లోలోపల మనస్తాపానికి గురవుతారు. దాంపత్య జీవితంలో ఒకరి ఇష్టాయిష్టాలు, ఆనందాలు, సంతోషాలు తెలియక, ఒకరినొకరు అర్థం చేసుకోనప్పుడు మౌనంగా ఉన్న మాటలు కూడా ఒక్కసారిగా పేలవచ్చు. అలాంటప్పుడు వినే ఓపిక లేనప్పుడు ఇద్దరి గుండెలు పగిలి విడాకులకు దారి తీయవచ్చు.

కమ్యూనికేషన్ లేకపోవడం పెద్దలు కుదిర్చిన వివాహం అంటే వధూవరులకు ఒకరికొకరు పెద్దగా పరిచయం లేదు. పెళ్లి తర్వాతే ఒకరినొకరు అర్థం చేసుకుని ముందుకు వెళ్లగలుగుతున్నారు. కానీ పెళ్లయ్యాక భార్యాభర్తలు ఉద్యోగరీత్యానో, ఇతరత్రా కారణాల వల్లనో స్వేచ్ఛగా మాట్లాడుకునే అవకాశాలు రాకపోవడంతో లోలోపల మనస్తాపానికి గురవుతారు. దాంపత్య జీవితంలో ఒకరి ఇష్టాయిష్టాలు, ఆనందాలు, సంతోషాలు తెలియక, ఒకరినొకరు అర్థం చేసుకోనప్పుడు మౌనంగా ఉన్న మాటలు కూడా ఒక్కసారిగా పేలవచ్చు. అలాంటప్పుడు వినే ఓపిక లేనప్పుడు ఇద్దరి గుండెలు పగిలి విడాకులకు దారి తీయవచ్చు.

అంచనాలు తప్పుగా ఉన్నప్పుడు పెళ్లికి ముందు, పెళ్లి తర్వాత జీవితం ఇలాగే ఉండాలని అందరూ పగటి కలలు కంటారు. కానీ పెళ్లయిన వారం రోజుల్లోనే అనుకున్నవి జరగనప్పుడు కలలు చెదిరిపోతాయి. ప్రేమ వివాహమే అయినా పెళ్లి తర్వాత ఎన్నో అంచనాలు నెలకొంటాయి. ఉదాహరణకు, పెళ్లికి ముందు మాటకారి అయిన అబ్బాయి, పెళ్లి తర్వాత తన కుటుంబ సభ్యుల మాటలకు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చినప్పుడు, కొత్తగా పెళ్లయిన భార్య కోరికలను తిరస్కరించినప్పుడు, అక్కడ పగ పుట్టవచ్చు. వారి అంచనాలు మరియు కోరికలు అనుకూలించనప్పుడు కూడా ఇది ఇద్దరు వ్యక్తులను దూరం చేస్తుంది.

సంప్రదాయాలకు అనుగుణంగా ఉండటం కష్టం నేటితరం ఆధునిక మనస్తత్వం, పూజలు, తపస్సులకు దూరంగా ఉంటున్నారు. అలాంటి వ్యక్తులు స్నానం చేయమని బలవంతం చేస్తే, అది సంబంధంలో అసంతృప్తికి దారితీస్తుంది. ప్రేమ వివాహాల్లో ఈ తరహా సమస్యలు ఎక్కువగా కనిపిస్తాయి, ముఖ్యంగా కులాలు, మతాలకు అతీతంగా పెళ్లి చేసుకున్న తర్వాత కుటుంబ సంప్రదాయాలకు తగ్గట్టుగా భర్త ఇంట్లో గొడవలు మొదలవుతాయి. అది విడాకులకు దారి తీస్తుంది. కానీ తమ సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించే స్ఫూర్తి భార్యాభర్తలలోనే కాదు కుటుంబంలోనూ ఉంటే ఇలాంటి సమస్యలు ఉండకూడదు.జీవిత భాగస్వామి వారి అవసరాలను తీర్చడం లేదు ఇది జంటలలో విడాకులకు ప్రధాన కారణం. జీవితంలో మన స్వంత అవసరాలు మరియు కోరికలు ఉన్నాయి. భాగస్వామి దానిని నెరవేర్చనప్పుడు సమస్య తలెత్తుతుంది. జీవిత భాగస్వామి వారి అభిరుచుల పట్ల శ్రద్ధ చూపనప్పుడు, నేను మరొకరి కోసం నా కలలను ఎందుకు పక్కన పెట్టాలి అనే వైఖరి విడాకులకు దారి తీస్తుంది.జీవనశైలిలో ఊహించని మార్పు పెళ్లి వరకు ఇష్టం వచ్చినట్లు తిని పడుకుని, ఇష్టం వచ్చినట్లు పని చేసే వారికి పెళ్లయ్యాక బాధ్యతలు భుజాలపై పడడంతో అంతా తలకిందులు అవుతుంది. ఒకరిద్దరు కాదు ఇద్దరు ప్రయాణీకులు ఉండే కొత్త జీవితమే పెళ్లి అని అర్థం చేసుకోవాలి. అలా కాకుండా ఎవరికి తోచిన విధంగా వారు ప్రవర్తిస్తే దాంపత్య జీవితంలో ఎదురయ్యే సమస్యలను ఎప్పటికీ అర్థం చేసుకోలేరు. వారి ప్రైవేట్ లైఫ్ పోయింది, ఊపిరి పీల్చుకున్నట్లు అనిపిస్తుంది, వారికి ఎలాంటి ప్రైవసీ ఉండదు, అందుకే కొందరు మరో ఆలోచన చేయకుండా విడాకులపై సంతకం చేస్తారు. వివాహం అనేది విడాకుల ద్వారా రద్దు చేయబడే బంధం కాదు. ఇద్దరు అపరిచితులు, పరిచయస్తులుగా, ఒకరినొకరు అర్థం చేసుకుంటారు మరియు ప్రేమతో సహజీవనాన్ని కొనసాగిస్తారు. ఒకరి భావాలకు మరొకరు బహిరంగ స్వేచ్ఛ ఉండాలి. ఇది ఒకరి వ్యక్తిగత జీవితం కాదు, వ్యక్తిగత సమయాన్ని ఇద్దరికీ కేటాయించాలి. ఒకరి కలను మాత్రమే కాకుండా ఇద్దరి కలలను కూడా నెరవేర్చుకునే స్వేచ్ఛ ఉండాలి. అన్నింటికీ మించి రెండు కుటుంబాల సంప్రదాయాల పట్ల గౌరవం ఉండాలి. తప్పులను అంగీకరించండి, వాటిని సరిదిద్దండి మరియు ముందుకు సాగండి. అన్నింటికీ మించి అహం ఉండకూడదు. ఈ సందర్భంలో, విడాకుల గురించి మాట్లాడకూడదు.

విశాఖ సమాచారమ్

బుధవారం 21-9-2022

# వంట గది గుణపాఠం

ఇంట్లో వంటలు చేయడం క్రమక్రమంగా తగ్గిపోయినప్పుడు యునైటెడ్‌స్టేట్స్‌లో ఏం జరిగింది?

1980ల నాటి ప్రసిద్ధ అమెరికన్ సోషియాలజిస్టులు, అమెరికా ప్రజలను పర్యవసానాల గురించి హెచ్చరించారు.

వంటగది క్రమంగా కార్పొరేట్లకు అప్పగించబడింది. ఇంతకు ముందు ఇంట్లో ఉన్న వృద్ధులు, చిన్న పిల్లలను చూసుకుంటే ఇప్పుడు డేకేర్ సెంటర్లకు వదిలేశారు. కుటుంబ బాధ్యతలు మరియు దాని ఔచిత్యం, క్రమంగా నాశనం చేయబడ్డాయి. "

అయితే చాలా తక్కువ మంది వారి సలహాలు వింటూ క్రమంగా ఇంట్లో వంట చేయడం పూర్తిగా ఆగిపోయింది.

బయట నుండి ఆహారాన్ని ఆర్డర్ చేసే అలవాటు, నిపుణులు ముందుగా హెచ్చరించినట్లుగా అమెరికన్ కుటుంబాలు అంతరించిపోయేలా చేసింది.

ప్రేమతో వంట చేయడం అంటే కుటుంబంలోని సభ్యులందరినీ బంధం, ఆప్యాయతతో కలుపుకోవడం.

కలనరీ ఆర్ట్ కేవలం వంట మాత్రమే కాదు. కుటుంబ బంధం యొక్క సంస్కృతి కేంద్ర బిందువు.

వంటగది లేకపోయినా, ఇంట్లో పడక గదులు మాత్రమే ఉంటే అది కుటుంబమే కాదు. అది హాస్టల్.

వంటగదిని మూసివేసి, పడక గదులు మాత్రమే సరిపోతాయని భావించిన అమెరికన్ కుటుంబాల సంగతేంటి?

1971లో, దాదాపు 70% యు.ఎస్. కుటుంబాల్లో భార్యాభర్తలు ఉన్నారు, పిల్లలతో కలిసి జీవిస్తున్నారు.

2020 నాటికి ఇది 24%కి పడిపోయింది.

కలిసి జీవించిన కుటుంబంలోని వృద్ధులు ఇప్పుడు వృద్ధాశ్రమాల్లో ఉంటున్నారు.

యునైటెడ్ స్టేట్స్‌లో, ఒంటరి తల్లిదండ్రుల కుటుంబాలలో 18% మహిళలు ఉన్నారు.

సింగిల్ పేరెంట్ కుటుంబాల్లో పురుషులు 12% ఉన్నారు.

అమెరికాలో 28% గృహాలు, నాన్నలు మరియు తల్లుల యాజమాన్యంలో ఉన్నాయి.

అమెరికాలో 16% కుటుంబాలు, స్త్రీ-పురుష లివ్-ఇన్ సంబంధాలను కలిగి ఉన్నాయి.

అమెరికాలో ఈరోజు జన్మించిన మొత్తం శిశువులలో 35%, అవివాహిత స్త్రీలకు వివాహేతర సంబంధం లేకుండా జన్మించారు.

వారిలో సగం మంది బాలికలు ఒకే తల్లితండ్రులతో పాఠశాలకు వెళ్తున్నారు.

యునైటెడ్ స్టేట్స్‌లో దాదాపు 45% మొదటి వివాహాలు విడాకులతో ముగుస్తాయి.

74% రెండవ వివాహాలు కూడా చాలా సమస్యాత్మకమైనవి.

పడక గది ఇల్లు కాదు.

ప్రస్తుతం, వంటగదిని ఉపయోగించడం లేదు, మరియు బెడ్‌రూమ్‌లు మాత్రమే ఉపయోగించబడుతున్నాయి.

వివాహ సంస్థ విచ్ఛిన్నానికి యునైటెడ్ స్టేట్స్ ఒక విలక్షణ ఉదాహరణ.

మా మహిళా కార్యకర్తలు రోజువారీ వంట పనుల నుండి విముక్తి పొందేందుకు చాక్లెట్లు & కేక్‌లను కొనుగోలు చేస్తారు.

కుటుంబాలు విచ్ఛిన్నమైనప్పుడు మానసిక మరియు శారీరక ఆరోగ్యం క్రమంగా క్షీణిస్తుంది.

బయటి నుండి జంక్ ఫుడ్ తినడం వల్ల శరీరంలో కొవ్వు పెరగడం మరియు మధుమేహం మరియు హైపర్‌టెన్షన్ వంటి ఇతర జీవనశైలి వ్యాధులు, అనవసరమైన ఖర్చుతో పాటు కాబట్టి వంటగదిలో వంట చేయడం, కుటుంబ శ్రేయస్సుకు మాత్రమే కారణం కాదు.

దేశ ఆర్థిక వ్యవస్థకు శారీరక ఆరోగ్యం మరియు మానసిక ఆరోగ్యం సమానంగా అవసరం.

అందుకే మన ఇంట్లోని పెద్దలు బయటి ఆహారం తినడం తగ్గించాలని / మానుకోవాలని సూచించారు.

కానీ ఈరోజు, మేము మా కుటుంబాలతో కలిసి రెస్టారెంట్లలో తింటాము.

స్విగ్గీ, జొమాటో, ఉబర్ ఈట్స్ నుండి ఆన్‌లైన్‌లో ఫుడ్ ఆర్డర్ చేయడం మరియు తినడం ఇప్పుడు ఉన్నత విద్యావంతులు, మధ్యతరగతి ప్రజలలో ఫ్యాషన్‌గా మారుతోంది.

ఈ అలవాటు దీర్ఘకాల విపత్తు.

ప్రస్తుతం, ఈ ఆన్‌లైన్ కంపెనీలు మనం ఏమి తినాలో నిర్ణయిస్తాయి.

మన పూర్వీకులు, ఏదైనా సుదూర ప్రయాణానికి (లేదా) తీర్థయాత్రకు వెళ్లే ముందు, ఇంటి నుండి ఆహారాన్ని తయారు చేసుకొని తీసుకువెళ్లేవారు.

# గవరపాలెం శ్రీ కనకదుర్గమ్మ ఉత్సవ గోడ పత్రికలు ఆవిష్కరించిన ఉత్సవ కమిటీ



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** దసరా శరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా అనకాపల్లి గవరపాలెం సతకం పట్టు వద్ద వేంచసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి నవరాత్రి ఉత్సవాలు ఈనెల 26వ తేదీ నుండి అక్టోబర్ 5వ తేదీ వరకు జరుగునున్న సందర్భంగా అమ్మవారి ఉత్సవ గోడపత్రికలను, కరపత్రాలను ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు మంగళవారం ఆవిష్కరించారు. స్థానిక గవరపాలెం బీసెట్టి అప్పారావు కళ్యాణ మండపంలో ఈ కార్యక్రమం అత్యంత ఘనంగా జరిగింది. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు పివి రమణ ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు, మాజీ ఎంపీపీ కొణతాల బాబురావు, కొణతాల మురళీకృష్ణ, కొణతాల శ్రీనివాసరావు, విల్లూరి శ్రీనివాసరావు, కే యం నాయుడు ఉత్సవ కమిటీ డైరెక్టర్లు పాలిమేరమణి ,దొడ్డి రవి, ఆళ్ల సూరిబాబు, పెంటకోట శ్రీనివాసరావు,పొలమర్శెట్టి కాళిదాసు, బిశెట్టి సంతోష్, దాడి అప్పలనాయుడు, పెంటకోట లక్ష్మీనారాయణ సూరిశెట్టి హృదయ్ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26 నుండి కర్రి రమేష్ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వానపు నాటిక పోటీలు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** పట్టణంలో ఉన్న గవరపాలెం శతకం పట్టు శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల సందర్భంగా గవరపాలెం పరమేశ్వరి పార్క్ సెంటర్ వద్దనున్న శ్రీ మల్ల జగన్నాథం కళ్యాణ మండపంలో కర్రి రమేష్ మెమోరియల్ ఉభయ తెలుగు రాష్ట్రాల ఆహ్వాన నాటకోత్సవాలు ఈనెల 26వ తేదీ నుండి ఐదు రోజులు పాటు నిర్వహిస్తున్నట్టు ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కర్రి సన్యాసినాయుడు, ఆలయ వ్యవస్థాపకుడు పివి రమణ, ఆలయ నిర్వహకులు కాండ్రేగుల నాయుడు ఒక ప్రకటనలో తెలిపారు. 26వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు గుంటూరు జిల్లా తాడేపల్లి అరవింద ఆర్ట్స్ వారిచే జరుగుతున్న కథ నాటిక, రాత్రి 8 గంటలకు పెదకాకాని గంగోత్రి వారిచే ఆస్తికులు నాటికల్లు ప్రదర్శించబడతాయి. 28వ తేదీ సాయంత్రం గుంటూరు జిల్లా కొలుకులూరు శ్రీ సాయి ఆర్ట్స్ వారిచే గమ్యస్థానాలవైపు, నాటిక రాత్రి 8 గంటలకు నెల్లూరు ప్రియదర్శిని వారిచే రౌతు నాటిక ప్రశించబడుతుందని తెలిపారు. 29వ తేదీ సాయంత్రం 6:30 కు కరీంనగర్ చైతన్య కళాభారతి వారిచే చీకటి పువ్వు, రాత్రి 8 గంటలకు గుంటూరు సద్గురు కళానిలయం వారిచే కమనీయం నాటిక ప్రదర్శించబడుతుంది. 30వ తేదీ సాయంత్రం 6:30 గంటలకు హైదరాబాద్ మురళీ కళానిలయం వారిచే ఓర్నీ అదా విషయం హాస్యనటిక, పిఠాపురం కొండవరం శ్రీ మణికంఠ ఆర్ట్స్ వారిచే కొత్త తరం కొడుకులు నాటికలు ప్రదర్శించబడతాయి. రెండవ తేదీ సాయంత్రం 6:30 గంటలకు హైదరాబాద్ విశ్వశాంతి కల్చర్ అసోసియేషన్ వారిచే సాక్షి నాటిక, హైదరాబాద్ సిరిమువ్వ కల్చరల్ వారిచే థింక్ నాటిక రక్షించబడతాయని నిర్వాహకులు తెలిపారు. కళాభిమానులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని నాటకోత్సవాలను విజయవంతం చేయాల్సిందిగా ఉత్సవ కమిటీ కోరింది

# 11వ వార్డు లో గడప గడపకు మన ప్రభుత్వం



**ఆరిలోవ, (విశాఖ సమాచారమ్):** ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు వివరించేందుకు "గడప గడపకు మన ప్రభుత్వం" కార్యక్రమం నిర్వహించారు . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నగర మేయర్ గొలగాని కుమారి పాల్గొన్నారు . 11వ వార్డు అంబేద్కర్ నగర్ 14వ సచివాలయం పరిధిలో ని తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాన్ని విజయనిర్మల తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులను ప్రజలకు వివరించేందుకు నియోజకవర్గంలో పర్యటించడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన "గడప గడపకు మన ప్రభుత్వం' ముఖ్య ఉద్దేశం పేద,బడుగు, బలహీన వర్గాల ప్రజలు అర్హత ఉన్న వారు ఎవ్వరు కూడా సంక్షేమ పథకాలు కోల్పోకూడదనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

ప్రభుత్వము ఇప్పటివరకు అమలు చేస్తున్న సంక్షేమము , అభివృద్ధికి సంబంధించి పథకాలను ప్రజలకు వివరించడం జరిగిందని తెలిపారు. నగర ప్రజల నుండి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన వస్తుందని తెలిపారు. వార్డు ప్రజలు జగనన్న దయవల్ల సంక్షేమ పథకాలు అందుతున్నాయని , నవరత్నాలు లో భాగంగా జగన్ అందిస్తున్న పథకాలు బాగున్నాయని తెలిపారని అన్నారు . దేశంలో ఎక్కడా లేని విధంగా కుల,మత, పార్టీలకతీతంగా అర్హత ఉన్న పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలను అందించిన ఏకైక ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అని మేయర్ అన్నారు. రాష్ట్రంలో ని అన్ని వర్గాల అభివృద్ధి కోసం అహర్నిశలు ఆలోచించే ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డిని కలకాలం ఆయనే ముఖ్యమంత్రిగా ఉండాలని ప్రజలు ఆశీర్వదించాలని ఆమె కోరారు. ఇంకా కొన్ని సమస్యలు ప్రజలు వివరించారని వాటిని త్వరలోనే నెరవేరుస్తామని తెలిపారు.

అనంతరం తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అక్రమాన్ని విజయనిర్మల మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో అందిస్తున్న సంక్షేమ పథకాలు అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి అందాలనే ఉద్దేశ్యంతో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇంత వరకు ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకం ప్రజలకు తెలియపరచాలని ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని అర్హత ఉండీ సంక్షేమ పథకం అందని ఎవరైనా ఉంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రజల నుండీ పెద్ద ఎత్తున స్పందన లభిస్తుందని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో 11వ వార్డు వైఎస్ఆర్ సిపి అధ్యక్షులు సత్యనారాయణ, నగరాల కార్పొరేషన్ డైరెక్టర్ కె మోహన్ రావు, మహిళా అధ్యక్షురాలు పద్మ, బీసీ సెల్ అధ్యక్షులు బోని శ్రీనివాసరావు , వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాసరావు, రత్నం, సచివాలయం సిబ్బంది వాలంటరీలు తదితరులు పాల్గొన్నారు.

# వంతెన నిర్మాణం చెయ్యండి 2 రోజు ప్రజా పోరు యాత్ర లో డిమాండ్



**పాడేరు, (విశాఖ సమాచారమ్):** పాడేరు నియోజకవర్గంలో కొయ్యూరు మండలం రత్నంపేట వద్ద కూలిపోయిన వంతెనను వెంటనే ప్రభుత్వ అధికారులు నిర్మాణం చెయ్యాలని బీజేపీ గిరిజన మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కురుసా ఉమామహేశ్వరరావు డిమాండ్ చేశారు.

పాడేరు అసెంబ్లీ ,పరిధిలో కొయ్యూరు మండలం, కొత్తపాడి, పాతపడి డ్ కొత్తూరు గ్రామంలో 2 వ రోజు ప్రజా పోరు యాత్ర,లో ముక్య అతిథి గా కేంద్ర కాఫీ బోర్డు మెంబెర్ , బీజేపీ గిరిజన రాష్ట్ర అధ్యక్షలు శ్రీ కురుస ఉమామహేశ్వరవు హాజరయ్యారు, స్థానిక సమస్యలు పై స్పందించారు పాతపాడి మరియు రత్నంపేట లోకూలిపోయిన బ్రిడ్జి వెంటనే ప్రభుత్వం వెంటనే నిర్మించాలి, మరియు ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా గ్రామాల్లో రహదారి నిర్మాణం చేపట్టాలని కొత్తూరు గ్రామములో ఇంటి ఇంటికి కొలయిలు వెంటనే ఎర్పాటు చయ్యాలని ఆయన అన్నారు, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రవేశపెట్టిన పథకాలు ప్రచారం ఆంధ్రప్రదేశ్ లో అమలు చేయాలని ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి బీజేపీ తో సాద్యం సూపరిపాలన దిశగా అడుగుల వేయడానికి బీజేపీ తో సాధ్యం అనే విషయాన్ని ప్రజలు. గ్రహించాలి అని ఆయన అన్నారు, మరియు రాష్ట్ర లో వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి నిరోధక విధానాలకు వెతిరేకంగా గ్రామ గ్రామన ప్రజలను సమన్వయం ప్రజలు కు తెలిపేందుకుకె ఈ ప్రజాపోరు యాత్ర ముఖ్య ఉద్దేశ్యం అని ఆయన వివరించారు, వైసీపీ అధినేత ఎన్నికల్లో ఇచ్చిన హామీలు విస్మరించి, పాలన సాగుతోందని ఆయన విమర్శించారు, 2వరోజు ప్రజా పోరు యత్ర లో .ఈ కార్యక్రమంలో మండలం అధ్యక్షులు శ్రీ ఎం అప్పలరాజు ,అధ్యక్షతన గిరిజన మోర్చా జిల్లా కార్యదర్శి అరిమేల రాజు, జిల్లా ఇంచార్జి సల్లా రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# బి.టెక్. విద్యార్ధినికి లాప్ టాప్ అందజేత



**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** డా.తుమ్మల సత్యనారాయణ రెడ్డి , సరోజలు రూ. 30 వేలు విలువ చేసే కంప్యూటర్ లాప్ టాప్‌ను బి.టెక్ విద్యార్థినికి చదువు నిమిత్తం అందజేశారు. భీమిలికి చెందిన విక్రమాదిత్య అనే యువకుడి చొరవతో ఎస్.ఓ.ఎస్ సమీపంలో నివసిస్తున్న మూర్తి కుమార్తె ఈశ్వరి బి.టెక్ ద్వితీయ సంవత్సరం పై చదువుల నిమిత్తం స్థానిక వైద్యులు అయిన డా. ఎన్. ఎల్.రావు చేతుల మీదుగా అందజేసారు.ఈ సందర్భంగా ఎన్. ఎల్.రావు మాట్లాడుతూ ఆ యువతి ప్రాజెక్ట్ వర్క్ ఉన్నత చదువుల కోసం సహకరించిన సత్యనారాయణ రెడ్డి, సరోజ , విక్రమాదిత్యాలకు కృతజ్ఞతలు తెలిపి ఆ విద్యార్థిని ఉన్నత చదువులకు ఎటువంటి సహకారం అయినా అందిస్తానని హామీ ఇచ్చారు.

# డిసిసిబిలో జరిగిన అవినీతిపై విచారణ జరిపించాలి

## విశాఖ జిల్లా కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన తెదేపా నాయకులు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** జిల్లా కలెక్టర్ కార్యాలయంలో, ఉమ్మడి విశాఖ జిల్లా జిల్లా కేంద్ర సహకార బ్యాంకులో జరిగిన పది కోట్ల రూపాయల అవినీతిపై విచారణ జరిపించాలని కోరుతూ విశాఖ జిల్లా కలెక్టర్ కు జిల్లా తెలుగుదేశం నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు . ఈ కార్యక్రమంలో అనకాపల్లి పార్లమెంటు అధ్యక్షులు బుద్ధ నాగ జగదీశ్వరరావు, విశాఖ పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, రాష్ట్ర పార్టీ ప్రధాన కార్యదర్శి ఎండి నజీర్, అనకాపల్లి పార్లమెంటు నియోజకవర్గం మీడియా కోఆర్డినేటర్ కొణతాల వెంకటరావు, అనకాపల్లి వ్యవసాయదారుల సంఘం ఉపాధ్యక్షుడు విల్లూరి పైడారావు, కే సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 23న ఓ క్రిడ్జ్ స్కూల్ లో గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్-2022

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** తగరపువలస దగ్గర ఉన్న ఓ క్రిడ్జ్ ఇంటర్నేషనల్ స్కూల్ లో సెప్టెంబర్ 23న గ్లోబల్ యూనివర్సిటీ ఫెయిర్ 2022 ను నిర్వహించనున్నట్లు ప్రిన్సిపాల్ శైలా భమిడిపాటి తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా సుమారు 40 మంది ప్రపంచ స్థాయి విశ్వవిద్యాలయాల ప్రతినిధులతో విద్యార్థుల తల్లితండ్రులు, మిడిల్, హైస్కూల్ విద్యార్థులతో ముఖాముఖి సరైన కోర్సు,విశ్వ విద్యాలయం ను ఎంచుకోవడం ప్రతీ విద్యార్థి కెరీర్ లో కీలకమైన నిర్ణయం గురించి కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆరోజు ఉదయం 10 నుండి 3 వరకు ఉంటుందని తెలిపారు. భారతదేశంలో ఉన్నత విద్యను అభ్యసించాలనుకునే విద్యార్థుల అవసరాలకు అనుగుణంగా రూపొందించబడిందనీ చెప్పారు.విదేశాలలోను ఇతర రాష్ట్రాలలోని విద్యార్థులు https//bit.ly/oisvuniversityfair ద్వారా ఆన్లైన్ లో ఈవెంట్ కోసం నమోదు చేసుకోవచ్చనీ చెప్పారు.

# నేడు మెగా రక్తదానశిబిరం

**భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్):** భీమిలి సీడీ వెల్ఫేర్ అసోసియేషన్, ఓఎస్ జి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం మెగా రక్తదానశిబిరం నిర్వహించనున్నట్లు మణికంఠ బ్రదర్స్ ఆదిమూలం నాగరాజు,సత్యనారాయణలు తెలిపారు. కీర్తిశేషులు ఆదిమూలం రామారావు జ్ఞాపకార్థం తలసేమియా చిన్నారుల కోసం తగరపువలస బంగ్లామెట్ట,శ్రీ మణికంఠ ప్రోసిసింగ్ యూనిట్ దగ్గర ఈ రక్తదాన శిబిరం నిర్వహించనున్నట్లు చెప్పారు.

# మానవత స్వచ్ఛంద సంస్థ ప్రత్యేక సమావేశం



**గాజువాక, (విశాఖ సమాచారమ్):** మానవతా స్వచ్ఛంద"సంస్థ ఆధ్వర్యంలో తోకాడ రత్నాజీ కళ్యాణ మండపంలో గాజువాక బ్రాంచి సమావేశం కృష్ణం రాజు అధ్వర్యం లో ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో మానవతా సంస్థ గాజువాక అధ్యక్షుడు శంకర్ నారాయణ పాల్గొని ప్రసాద్ మాట్లాడుతూ పెద ప్రజాలకు సేవచేసి అనేక సేవా కార్యక్రమలు ఉచ్ఛిత్తంగా నేర్వహిస్తునట్లు చెప్పారు. అనంతరం కృష్ణరాజు , కే గోవిందరావు లు మాట్లాడుతు.సంస్థ అర్దర్యంగా గుర్తుంచగల "శాంతి రథం"ఫ్రీజీర్ బాక్సులను ప్రజలకు జాగ్రత్తగా వినియోగించు వినియోగించుకోవాలని పిలుపునిచ్చా రు.ఈ కార్యక్రమంలో సంస్థ ఉపాధ్యక్షులు బలివాడ సత్యారావు డైరెక్టర్లు టీ. ఎల్. యం. కె. ఎన్.అచ్చుతరావు, యం. వి. సుబ్బరాజు , తోకాడ గ్రామ సంక్షేమ సంఘం అధ్యక్షులు కె. గోవిందరావు, డి. ప్రసాద్ రావు , సుబ్రహ్మణ్యం, పావని, పద్మావతి, భారతి తదితరులు పలు అంశాలపై ప్రసంగించారు.

# షుగర్ పేషెంట్స్ పింక్ జామ తింటే.. మంచిది



పండ్లు మన డైట్‌లో చేర్చుకుంటే.. ఆరోగ్యానికి మేలు జరుగుతుందని అందరికీ తెలుసు. ప్రతిరోజా పండ్లు తీసుకుంటే.. శరీర పనితీరుకు అవసరమైన పోషకాలు అందుతాయి. ఒక్కో పండు తింటే.. ఒక్కో ప్రయోజం ఉంటుంది. పండ్లలో ముఖ్యంగా జామకాయ గురించి చెప్పుకోవాలి . దీన్ని పేదవాడి యాపిల్ అని పిలుస్తారు. జామకాయలో పోషకాలు పుష్కలంగా ఉంటాయి, అందుకే దీన్ని సూపర్ ఫుడ్ అని అంటారు. జామకాయ పోషకాల పవర్ హౌస్ దీనిలో విటమిన్ సి, లైకోపీన్, సోడియం, పొటాషియం, ప్రొటీన్లు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి మీ చర్మానికి మేలు చేస్తాయి. దీనిలో మాంగనీస్ కూడా సమృద్ధిగా ఉంటుంది. మీరు తినే ఆహారం నుంచి ఇతర కీలక పోషకాలను శరీరం గ్రహించుకోవడానికి సహాయపడుతుంది. జామకాయలో ఉండే ఫైబర్ జీవక్రియను వేగవంతం చేస్తుంది. ఇందులోని బి-3, బి-6 రక్తాన్ని సాఫీగా సరఫరా చేయడం వల్ల మెదడు పనితీరు మెరుగుపడుతుంది. దీనిలో యాంటీ క్యాన్సర్ గుణాలు ఉన్నాయి, ఇది తరచుగా తీసుకుంటే.. క్యాన్సర్ నుంచి రక్షణ లభిస్తుంది. జామకాయలో ఉండే.. ఫోలేట్ సంతానోత్పత్తిని ప్రోత్సహిస్తుంది.

జామపండులో రెండు తెలుపు, గులాబీ రెండు రకాలు ఉంటాయి. వీటిలో ఏ రకంలో ఎక్కువ పోషకాలు ఉంటాయో వివరించారు.

యునైటెడ్ స్టేట్స్ డిపార్ట్మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ (USDA) డేటా ప్రకారం, 100 గ్రాముల జామ పండులో కేవలం 68 కేలరీలు, 8.92 గ్రాముల చక్కెర ఉంటుంది. 100 గ్రాముల పండ్లలో 18 గ్రాముల మినరల్స్ ఉంటాయి. దీనిలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. దీనిలో 22 గ్రాముల మెగ్నీషియం, పాస్పరస్, పొటాషియం ఉంటాయి

**ఏ జామకాయ మంచిది..** పింక్ జామలో నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇందులో చక్కెర, కార్బస్ , విటమిన్ సి తక్కువగా ఉంటాయి. దీనికి గింజలు కూడా తక్కువ. తెల్లజామలో చక్కెర, స్టార్చ్, విటమిన్ సి, విత్తనాలు ఎక్కువగా ఉంటాయి. తెల్ల జామలో యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. పింక్ జామలో యాంటీఆక్సిడెంట్ కంటెంట్ ఇంకా ఎక్కువగా ఉంటాయి.

**పింక్ జామ కెరోటినాయిడ్స్ స్టోర్ హౌస్..** పింక్ జామపండ్లలో కెరోటినాయిడ్స్ మెండుగా ఉంటాయి. ఇవి క్యారెట్, టమాటాకు ఎరుపుగా ఉండటానికి కెరోటినాయిడ్స్ కారణం. కెరోటినాయిడ్స్ కారణంగానే పింక్ జామ ఆ రంగులో ఉంటుంది. తెలుపు, పింక్ జామ టేస్ట్‌లో కూడా కొంత భిన్నంగా ఉంటాయి.

**పింక్ జామ పోషకాల స్టోర్ హౌస్..** పింక్ జామపండ్లలో విటమిన్ ఎ, సి, ఒమేగా 3, ఒమేగా 6 పాలీఅన్‌శాచురేటెడ్ ఫ్యాటీ యాసిడ్స్, ఫైబర్ అధికంగా ఉంటాయి. ఇందులో పీచుపదార్థం కూడా ఎక్కువగా ఉంటుంది. డయాబెటిస్ పేషెంట్స్ పింక్ జామ తింటే.. రక్తంలో చక్కెర స్థాయులు కంట్రోల్‌లో ఉంటాయి.

# వీళ్లు పసుపు తీసుకుంటే.. విషంతో సమానం..!



మన దేశంలో ఎన్నో శతాబ్దాలుగా పసుపును మన ఆహారంలో వాడుతున్నాం. ఇది వంటకాల రంగు, రుచిని పెంచుతుంది. దీన్ని ఆహారంగానే కాదు, ఔషధంగానూ వాడతాం. పసుపులో ఉండే కర్కుమిన్ కారణంగా దానికి ఆ రంగు, శక్తి వచ్చింది. పసుపులోయాంటీ ఆక్సిడెంట్, యాంటీ వైరల్, యాంటీ బాక్టీరియల్, యాంటీ ఫంగల్, యాంటీ కార్సినోజెనిక్, యాంటీ మ్యూటాజెనిక్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటిక్యాన్సర్ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. పసుపులో విటమిన్లు, మినరల్స్, మాంగనీస్, ఐరన్, ఫైబర్, విటమిన్ బి6, కాపర్, పొటాషియం ఉంటాయి. ఆయుర్వేదంలో ఎన్నో ఎళ్లుగా దీన్ని ఔషదంలా ఉపయోగిస్తున్నారు.

దగ్గు, జలుబు, గొంతునొప్పి లాంటి సమస్యలతో బాధపడుతున్నప్పుడు పాలలో పసుపు వేసుకుని తీసుకుంటే ఉపశమనం లభిస్తుంది. పసుపులో ఉండే యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు లివర్ పనితీరును మెరుగుపరుస్తాయి. కర్క్యుమిన్ కీళ్ల నొప్పుల నుంచి ఉపశమనం కలిగిస్తుంది. పసుపు తీసుకుంటే.. కొలెస్ట్రాల్‌ను తగ్గించి గుండెకు రక్షణ కల్పిస్తుంది. పసుపు మతిమరుపు రాకుండా చేస్తుంది. పసుపులో క్యాన్సర్ కణాలతో పోరాడే సమర్థ్యం ఉంది. పసుపులో ఉండే కర్క్యుమిన్ శరీరంలో వైరస్ వృద్ధిని అరికడుతుంది. పసుపులో ఉండే యాంటీసెప్టిక్, యాస్ట్రింజెంట్ వల్ల శ్వాసకోస సంబంధిత వ్యాధులను దూరం చేస్తుంది. పసుపు పాలలో ఉండే పోషకాలు రక్త ప్రసరణను మెరుగుపరిచి లింఫాటిక్ సిస్టమ్‌ను కూడా శుద్ధిచేస్తాయి. పసుపు తీసుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నా.. దీన్ని నిర్దిష్ట పరిమాణంలో మాత్రమే తీసుకోవాలి. పసుపు తీసుకుంటే, కొంతమందికి హాని కలిగే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు.

పిత్తాశయ సమస్యలు ఉన్నవారు పసుపు తీసుకుంటే మంచిది కాదని నిపుణులు చెబుతున్నారు. పసుపులోని లక్షణాలు.. పిత్త స్రావాన్ని పెంచుతుంది. పసుపు తీసుకుంటే.. పిత్తాశయ సమస్యలు ఉన్నవారి ఆరోగ్యం మరింత క్షీణించే ప్రమాదం ఉంది.

**షుగర్ పేషెంట్స్ జాగ్రత్త..**

మెడిసిన్ తీసుకుంటున్న షుగర్ పేషెంట్స్ పసుపును తీసుకోకూడదు. పసుపులో ఉండే.. ఔషద గుణాలు రక్తంలోని చక్కెర స్థాయిలను తగ్గిస్తాయి. దీని కారణంగా ట్యాబ్లెట్లు తీసుకునే షుగర్ పేషెంట్స్ సమస్యలు ఎదుర్కొనే ప్రమాదం ఉంది.

**GERD సమస్య ఉంటే పసుపు వద్దు..** గ్యాస్ట్రోఎసోఫాగియల్ రిఫ్లక్స్ డిజార్డర్ (GERD) ఉన్న వ్యక్తులు పసుపు తీసుకోకూడదని నిపుణులు సూచిస్తున్నారు. పసుపు వారి పరిస్థితిని మరింత దిగజార్చవచ్చని చెబుతున్నారు.

ఐరన్ లోపం ఉంటే పసుపు దూరం పెట్టండి..

పసుపు శరీరం ఐరన్ శోషణ సామర్థ్యానికి ఆటంకం కలిగిస్తుంది. మీకు ఇప్పటికే ఐరన్ లోపం ఉంటే పసుపు తీసుకోవడం మానేయండి. మీకు లివర్ సమస్యలు ఉంటే, మీరు పసుపుకు దూరంగా ఉండాలి. ఇది మీ పరిస్థితిని మరింత దిగజార్చవచ్చు.

# బ్రెయిన్ మరియు డయాబెటిస్ మధ్య సంబంధం ఏమిటి?



మన శరీర ఆరోగ్యంతో పాటు మెదడు ఆరోగ్యాన్ని కూడా చక్కగా కాపాడుకుంటే శారీరక, మానసిక ఆరోగ్యం రెండూ బాగుంటాయి. మానసిక ఆరోగ్యం బాగుంటే అన్ని రకాల మానసిక, శారీరక సమస్యలను ధైర్యంగా ఎదుర్కోగలుగుతారు.

అవును, మధుమేహం మీకు ఉంటే మెదడుపై ప్రభావం చూపుతుంది. మధుమేహం మెదడులో ఆలోచన మరియు జ్ఞాపకశక్తిని ప్రభావితం చేస్తుంది. మధుమేహ వ్యాధిగ్రస్తులను అధ్యయనం చేసినప్పుడు ఈ అంశాలు వెల్లడయ్యాయి. కాబట్టి మీరు డయాబెటిస్‌ను ఎలా నిర్వహించాలి మరియు మెదడును ఆరోగ్యంగా ఉంచడం ఎలా? దీన్ని సరిగ్గా ఉంచడానికి మనకు చాలా మార్గాలు ఉన్నాయి.

1. మెదడు మరియు మధుమేహాన్ని ఆరోగ్యంగా ఉంచుకోవడం ఎలా? మెదడుకు మధుమేహానికి అవినాభావ సంబంధం ఉందని ఇదివరకే చెప్పుకున్నాం కాబట్టి మధుమేహాన్ని నివారించడం మంచిది. మీకు డయాబెటిస్ ఉన్నట్లయితే, మీ మెదడును రక్షించుకోవడానికి మీరు చర్యలు తీసుకోవాలి. ప్రధానంగా పీచుపదార్థాలు తక్కువగా ఉండే ఆహారం తీసుకుంటే మధుమేహం సమతుల్యంగా ఉంటుంది. మధుమేహం, మెదడు ఆరోగ్యానికి ఎన్ని ఆహారాలు తీసుకోవాలి.

2. పదునైన మెదడు మరియు ఆరోగ్యకరమైన మధుమేహం కోసం వ్యూహాలు ఏమిటి? మీకు పదునైన మెదడు మరియు ఆరోగ్యకరమైన మధుమేహం కావాలంటే మీరు కొన్ని ఆలోచనలను అనుసరించాలి. ఆహారం, వ్యాయామం, మంచి జీవనశైలి. ఈ విషయాలన్నీ మీ మనస్సులో ఉండాలి.

3. ఆరోగ్యకరమైన కొవ్వులు! మానవులందరికీ ఆరోగ్యకరమైన కొవ్వులు అవసరం. సాల్మన్ మరియు ట్యూనా వంటి కొవ్వు చేపలు మరింత ప్రో-ఇన్ఫ్లమేటరీ. అలాగే ఒమేగా-3 ఫ్యాటీ యాసిడ్స్, నట్స్ మరియు ఆలివ్ ఆయిల్‌లో యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉంటాయి. ఈ రెండు పోషకాలు మీ మెదడును టిప్-టాప్ ఆకారంలో ఉంచడంలో ముఖ్యమైన పాత్ర పోషిస్తాయి మరియు మధుమేహం ఉన్నవారికి ఈ ఆహారాలను మంచి ఎంపికలుగా చేస్తాయి.

4. వ్యాయామం! రక్త చక్కెరను మెరుగుపరచడానికి లేదా సమతుల్యం చేయడానికి వ్యాయామ కార్యకలాపాలను పెంచడం ఒక ముఖ్యమైన వ్యూహం. వ్యాయామం మీ మెదడును ఆరోగ్యంగా ఉంచుతుందని పరిశోధనలు కూడా చెబుతున్నాయి.

5. నిద్రకు ప్రాధాన్యత ఇవ్వండి! ప్రతి రాత్రి ఏడు గంటలు నిద్రపోయే పెద్దలు వయసు పెరిగే కొద్దీ మంచి అభిజ్ఞా పనితీరును కలిగి ఉంటారని పరిశోధనలు చెబుతున్నాయి. అదనంగా, మంచి-నాణ్యత నిద్ర ఆరోగ్యకరమైన రక్తంలో చక్కెరతో ముడిపడి ఉంటుంది మరియు ఉదయం నిద్ర చాలా ముఖ్యమైనది.

6. ఎక్కువ తినండి! పండ్లు మరియు కూరగాయలు, ముఖ్యంగా ఆకు కూరలు మరియు బెర్రీలు మెదడు ఆరోగ్యాన్ని మరియు రక్తంలో చక్కెరను మెరుగుపరచడంలో చాలా సహాయకారిగా ఉంటాయి. అవి యాంటీఆక్సిడెంట్-రిచ్ మరియు ఫైబర్ అధికంగా ఉంటాయి, ఇవి రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడంలో సహాయపడతాయి. మరియు వీటిలో కేలరీలు తక్కువగా ఉంటాయి.

7. నీరు త్రాగండి! క్రమం తప్పకుండా నీరు త్రాగడం మీ మెదడును పదునుగా ఉంచడంలో సహాయపడుతుంది. నీరు కార్బోహైడ్రేట్ లేనిది మరియు చక్కెర-తీపి పానీయాలు మరియు జ్యూస్ వంటి మీ రక్తంలో చక్కెరను పెంచదు కాబట్టి మధుమేహాన్ని నియంత్రించడానికి నీరు కూడా మంచి ఎంపిక. తృణధాన్యాలు తినండి: అనేక తృణధాన్యాలలో మెగ్నీషియం అధికంగా ఉంటుంది, ఇది మన మెదడుకు ముఖ్యమైన పోషకం, అలాగే ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంటుంది మరియు రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరీకరించడానికి ప్రత్యేకంగా ఉపయోగకరంగా ఉంటుంది.

ఆరోగ్యకరమైన మెదడు, మధుమేహం కోసం ఎలాంటి ఆహారం పాటించాలి! మీ ఆహారంలో కూరగాయలు, పండ్లు, చిక్కుళ్ళు మరియు తృణధాన్యాలు సమృద్ధిగా ఉండేలా చూసుకోండి, ఇది మీ మెదడు మరియు మధుమేహాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. రోజు 1 అల్పాహారం (403 కేలరీలు, 25 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 అవోకాడో మరియు కాలే ఆమ్లెట్, కప్ బ్లూబెర్రీస్ చిరుతిండి (228 కేలరీలు, 19 గ్రాముల కార్బోహైడ్రేట్), కప్ ఉప్పు లేని కాల్చిన గుమ్మడికాయ గింజలు 1 మీడియం పీచు లంచ్: (338 కేలరీలు, 43 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 వైట్ బీన్ మరియు అవోకాడో టోస్ట్ 1 ప్లం 1. గుడ్డు సాయంత్రం స్నాక్స్ 1 కప్పు తక్కువ కొవ్వు సాదా కేఫీర్, కప్ రాస్ప్బెర్రీస్ విందు 1 షీట్-పాన్ చిల్లీ-లైమ్ సాల్మన్ విత్ బంగాళదుంపలు & మిరియాలు రోజు 2 అల్పాహారం (388 కేలరీలు, 20 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 కప్పు తక్కువ కొవ్వు సాదా గ్రీకు పెరుగు _ కప్ బ్లాక్బెర్రీస్, కప్పు తరిగిన వాల్‌నట్‌లు చిరుతిండి (142 కేలరీలు, 19 గ్రాముల కార్బోహైడ్రేట్) 1/2 కప్పు ఎడామామ్ 1 కివి పండు భోజనం (469 కేలరీలు, 40 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 సర్వింగ్ బచ్చలికూర మరియు స్ట్రాబెర్రీ మీల్ ప్రిపరేషన్ సలాడ్ 1 మీడియం ఆపిల్ పండు సాయంత్రం స్నాక్స్ (74 కేలరీలు, 18 గ్రాముల కార్బోహైడ్రేట్) _ కప్ రాస్ప్బెర్రీస్ _ కప్ బ్లూబెర్రీస్ డిన్నర్ (441 కేలరీలు, 30 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 గొర్రె గైరోస్ రోజు 3 అల్పాహారం (343 కేలరీలు, 39 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 బెర్రీ చియా పుడ్డింగ్ అల్పాహారం స్నాక్స్ (140 కేలరీలు, 20 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 కప్పు తక్కువ కొవ్వు సాదా కేఫీర్ 1 ప్లం మధ్యాహ్న భోజనం (469 కేలరీలు, 40 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 బచ్చలికూర మరియు స్ట్రాబెర్రీ మీల్ ప్రిపరేషన్ సలాడ్ 1 మీడియం ఆపిల్ సాయంత్రం స్నాక్స్ (116 కేలరీలు, 4 గ్రాముల కార్బోహైడ్రేట్) 15 ఉప్పు లేని పొడి కాల్చిన బాదం డిన్నర్ (432 కేలరీలు, 41 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 బీట్ క్రీమాతో కాజున్-మసాలా టోఫు తోస్టాడాస్

రోజు 4 అల్పాహారం (343 కేలరీలు, 39 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 బెర్రీ చియా పుడ్డింగ్ చిరుతిండి (169 కేలరీలు, 4 గ్రాముల కార్బోహైడ్రేట్) కప్ ఉప్పు లేని కాల్చిన గుమ్మడికాయ గింజలు మధ్యాహ్న భోజనం (469 కేలరీలు, 40 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 బచ్చలికూర మరియు స్ట్రాబెర్రీ మీల్ ప్రిపరేషన్ సలాడ్ 1 మీడియం ఆపిల్ సాయంత్రం స్నాక్స్ (62 కేలరీలు, 15 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 మధ్యస్థ నారింజ డిన్నర్ (432 కేలరీలు, 44 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 షీట్-పాన్ రొయ్యలు మరియు దుంపలు కప్పు వండిన క్వినోవా రోజు 5 అల్పాహారం (388 కేలరీలు, 20 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 కప్పు తక్కువ కొవ్వు సాదా గ్రీకు పెరుగు కప్ బ్లాక్బెర్రీస్ట్ కప్పు తరిగిన వాల్‌నట్‌లు చిరుతిండి (92 కేలరీలు, 3 గ్రాముల కార్బోహైడ్రేట్) 12 ఉప్పు లేని పొడి-కాల్చిన బాదం మధ్యాహ్న భోజనం (469 కేలరీలు, 40 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 బచ్చలికూర మరియు స్ట్రాబెర్రీ మీల్ ప్రిపరేషన్ సలాడ్ 1 మీడియం ఆపిల్ సాయంత్రం స్నాక్స్ (48 కేలరీలు, 11 గ్రాముల కార్బోహైడ్రేట్) 3/4 కప్పు రాస్ప్బెర్రీస్ డిన్నర్ (510 కేలరీలు, 29 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 పెస్టో చికెన్ క్వినోవా బౌల్స్ 1 సిట్రస్-అరుగులా సలాడ్ రోజు 6 అల్పాహారం (388 కేలరీలు, 20 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 కప్పు తక్కువ కొవ్వు సాదా గ్రీకు పెరుగు కప్ బ్లాక్బెర్రీస్, కప్పు తరిగిన వాల్‌నట్‌లు అల్పాహారం (131 కేలరీలు, 35 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 పెద్ద పియర్ లంచ్ (327 కేలరీలు, 15 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 పెస్టో చికెన్ క్వినోవా బౌల్స్ సాయంత్రం స్నాక్స్ (100 కేలరీలు, 9 గ్రాముల కార్బోహైడ్రేట్), కప్పు ఎడామామ్ డిన్నర్ (553 కేలరీలు, 42 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 అవోకాడో క్రీమ్‌తో వేగన్ వాల్‌నట్ టాకోస్ రోజు 7 అల్పాహారం (403 కేలరీలు, 25 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 అవోకాడో మరియు కాలే ఆమ్లెట్ కప్ బ్లూబెర్రీస్ చిరుతిండి (208 కేలరీలు, 19 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 కప్పు తక్కువ కొవ్వు సాదా గ్రీకు పెరుగు ? కప్పు రాస్ప్బెర్రీస్ మధ్యాహ్న భోజనం (357 కేలరీలు, 20 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 పెస్టో చికెన్ క్వినోవా బౌల్స్ 1 ప్లం సాయంత్రం స్నాక్స్ (42 కేలరీలు, 10 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 కివి పండు డిన్నర్ (514 కేలరీలు, 38 గ్రాముల కార్బోహైడ్రేట్) 1 షీట్-పాన్ బాల్సమిక్-పర్మేసన్ కాల్చిన చికోపీస్ మరియు కూరగాయలు 1 సర్వింగ్ బేసిక్ గ్రీన్ సలాడ్ వినాగ్రెట్.

# వేడి వేడి ఆహారంలో నిమ్మరసం వేయకూడదు



మనం ఇంట్లో కచ్చితంగా రోజూ నిమ్మకాయని వాడుతుంటాం. నిమ్మరసం లేని రోజుని మీరు ఊహించగలరా.. నిమ్మకాయ నీరు, డ్రింక్స్, చనా మసాలా, సలాడ్స్ ఇలా ఏవైనా సరే నిమ్మరసం లేకుండా చేయడం చాలా కష్టం.. అయితే, వేడి ఆహారంలో నిమ్మకాయను పిండితే సమస్యలు వస్తాయంటారు.. దీని గురించి పూర్తి వివరాలు ఇప్పుడు చూద్దాం. సాధారణంగా మనం ఫుడ్ నిమ్మరసం ఎక్కువగా వాడుతుంటాం. నిమ్మకాయను కట్ చేసి దాని రసం తీసి ఫుడ్, డ్రింక్స్‌లో కలుపుతుంటాం.

వంటలు చేసేటప్పుడు నిమ్మరసం కలుపుతాం. నిమ్మరసం కలపడం ఎక్స్‌ట్రా టేస్ట్ యాడ్ అవుతుందనడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే వేడి ఫుడ్‌లో విటమిన్ సి కలపడం వల్ల ఎలాంటి ఉపయోగం ఉండదు. విటమిన్ సి అనే సున్నితంగా ఉంటుంది. ఇది వేడి వేడి ఫుడ్, డ్రింక్స్‌లో కలపడం వల్ల విటమిన్ సి ఎగిరిపోతుంది.

ఉష్ణోగ్రత, కాంతికి ప్రతిస్పందించే విటమిన్ సిలో ఆస్కార్బిక్ ఆమ్లం ఉండడం వల్ల వేడి వల్ల విటమిన్సిలోని పోషకాలు పలుచన అవుతాయి. అధిక ఉష్ణోగ్రత లకు గురైనప్పుడు అది త్వరగా దాని సామర్థ్యాన్ని తగ్గిస్తుంది. కాబట్టి ఈ విషయాన్ని కచ్చితంగా గుర్తుపెట్టుకోవాలని చెబుతున్నారు నిపుణులు.

అందుకే కచ్చితంగా ఉదయాన్నే గోరువెచ్చని నీటిలో మాత్రమే నిమ్మరసం కలపాలి. అదే విధంగా ఫుడ్ ఐటెమ్స్ కూడా చేసినప్పుడు అవి గోరువెచ్చగా, చల్లగా అయినప్పుడే నిమ్మరసం కలపాలి. అప్పుడే విటమిన్ సి గొప్ప లాభాలన్నీ మీరూ పొందగలరు. చాలా మంది స్నాక్స్, సలాడ్స్ వేసినప్పుడు ఆ సమయంలో అవి కాస్తా చల్లగా అయ్యాక మాత్రమే నిమ్మరసాన్ని కలపండి.

నిమ్మకాయ పులిహోర, ఉదయాన్నే గోరు వెచ్చని నీటిలో కలిపే వారు కచ్చితంగా ఈ విషయాన్ని తెలుసుకోవాలి. వీటితో పాటు మొక్కజొన్న పొత్తులు కూడా కాల్చినప్పుడు వేడిగా ఉన్నదానిపైనే నిమ్మరసం వేసుకుని తింటారు. అలాంటప్పుడు కేవలం రుచిని మాత్రమే ఆస్వాదించగలరు. కానీ, విటమిన్ సి లాభాలను పొందలేరు. ఇక సలాడ్స్, సూప్స్‌లో కూడా చేసుకున్నప్పుడు అవి కూడా చల్లగా అయ్యే వరకూ కచ్చితంగా వెయిట్ చేయాలి.

# జుట్టు రాలడం వెనుక ఐదు బలమైన కారణాలపై శ్రద్ధ వహించండి



ఆరోగ్య సంరక్షణ మరియు అందం సంరక్షణకు దగ్గరి సంబంధం ఉంది. కానీ ఈ సందర్భంలో జుట్టు నష్టం ఎల్లప్పుడూ చాలా సవాలుగా ఉంటుంది. అయితే అటువంటి పరిస్థితులకు పరిష్కారం కనుగొనాలంటే మనం ఏమి శ్రద్ధ వహించాలో చూద్దాం. చర్మవ్యాధి నిపుణుల అభిప్రాయం ప్రకారం, రోజుకు మీ సాధారణ వెంట్రుకలలో 50 వరకు రాలడం సాధారణం. అయితే ఇంతకంటే ఎక్కువ జుట్టు రాలినప్పుడు మాత్రం జాగ్రత్తగా ఉండాలి.

మీరు అసాధారణమైన జుట్టు రాలడాన్ని ఎదుర్కొంటుంటే, వైద్యుడిని సంప్రదించడం చాలా అవసరం. పొడవాటి జుట్టు ఉన్నవారు జుట్టు రాలడాన్ని త్వరగా గమనిస్తారు. అందువల్ల, అటువంటి పరిస్థితులన్నింటినీ జాగ్రత్తగా చూసుకోవాలి. హెయిర్ స్టైలింగ్ అలవాట్లు మరియు రెగ్యులర్ హెయిర్ కలరింగ్ కారణంగా స్త్రీలు పురుషుల కంటే ఎక్కువ జుట్టును కోల్పోతారు. అదనంగా, గర్భం మరియు రుతువిరతి వంటి జీవిత సంఘటనలు పురుషుల కంటే ఎక్కువ మంది మహిళల్లో జుట్టు రాలడానికి కారణమవుతాయి.

పేద పరిశుభ్రత అలవాట్లు నిత్యం తల కడుక్కోకపోతే స్కాల్ప్ మురికిగా మారుతుంది. జిడ్డుగల తల చర్మం మురికి, చెమట, మలినాలు మరియు చుండ్రు పెరగడానికి అనుకూలమైన పరిస్థితులను సృష్టిస్తుంది. ఇది రంధ్రాలను అడ్డుకుంటుంది మరియు కొత్త జుట్టు పెరుగుదలను నిరోధిస్తుంది. ఫలితంగా, మీరు జుట్టు రాలడాన్ని కూడా అనుభవించవచ్చు. ఇది తరచుగా సరైన జుట్టు కడగడం ద్వారా తొలగించబడుతుంది. అందువల్ల, అటువంటి పరిస్థితుల్లో జుట్టును సరిగ్గా శుభ్రం చేయడానికి జాగ్రత్త తీసుకోవాలి.

చెడు స్టైలింగ్ అలవాట్లు మనలో చాలా మంది బిగుతుగా ఉండే హెయిర్ క్లిప్‌లు మరియు హెయిర్ బ్యాండ్‌లను ధరించడం ద్వారా మన జుట్టు యొక్క దీర్ఘాయువును కూడా పెంచుకుంటారు. దీని వల్ల జుట్టు రాలిపోతుంది. రెగ్యులర్ స్లిక్ పోనీలు మరియు టైట్ బ్రెయిడ్‌లు మీ స్కాల్ప్‌పై ఒత్తిడి తెచ్చి, ఫోలికల్ డ్యామేజ్ మరియు జుట్టు రాలడానికి కారణమవుతాయి. కాబట్టి మీ జుట్టును కట్టుకునేటప్పుడు మీరు జాగ్రత్తగా ఉండాలి. ఈ పరిస్థితిలో మీరు మరింత జాగ్రత్తగా ఉండాలి. ఎందుకంటే జుట్టు రాలిపోవడానికి అలవాట్లు క్రియేట్ చేస్తున్నాం.

హెయిర్ డ్రైయర్ మీ హెయిర్ డ్రైయర్, కర్లింగ్ వాండ్ మరియు స్ట్రెయిట్‌నెర్‌ల వంటి హాట్ స్టైలింగ్ సాధనాలను క్రమం తప్పకుండా ఉపయోగించడం వల్ల మీ జుట్టు పొడిగా, విరిగిపోయే అవకాశం ఉంది మరియు చాలా షెడ్డింగ్‌కు గురవుతుంది. అధిక వేడి హెయిర్ షాఫ్ట్‌లను బలహీనపరుస్తుంది మరియు జుట్టులో తేమను తొలగిస్తుంది, ఇది విరిగిపోయే అవకాశం ఉంది. కాబట్టి, అలాంటి వాటిపై శ్రద్ధ వహించాలి.

పోషకాహార లోపం జుట్టు రాలడానికి మరొక కారణం సరైన పోషకాహారం. ఐరన్ మరియు అమినో యాసిడ్స్ లోపం వల్ల జుట్టు రాలిపోతుంది. హిమోగ్లోబిన్ ఉత్పత్తికి ఐరన్ చాలా అవసరం, ఇది మీ శరీరంలోని కణాల పెరుగుదల మరియు మరమ్మత్తు కోసం ఆక్సిజన్‌ను తీసుకువెళుతుంది, జుట్టు పెరుగుదలను ప్రేరేపించే కణాలతో సహా. మీ జుట్టు ఎక్కువగా కెరాటిన్‌తో తయారవుతుంది, ఇది ప్రొటీన్. కెరాటిన్‌ను ఉత్పత్తి చేయడానికి శరీరానికి మొత్తం 18 అమైనో ఆమ్లాలు అవసరం కావచ్చు.

ఒత్తిడి మీ జుట్టు రాలిపోతోందని మీరు చెప్పినప్పుడు, ఒత్తిడి పాత్ర చిన్నది కాదు. ఈ విషయాలు తరచుగా ఒత్తిడిని పెంచుతాయి. ఒత్తిడి వల్ల వచ్చే జుట్టు రాలడాన్ని టెలోజెన్ ఎఫ్లూవియం అంటారు. అధిక స్థాయి ఒత్తిడి హెయిర్ ఫోలికల్స్‌ను విశ్రాంతి దశలోకి నెట్టివేస్తుంది మరియు కాలక్రమేణా, జుట్టు దువ్వినప్పుడు లేదా కడిగినప్పుడు, ప్రభావితమైన తంతువులు రాలిపోతాయి.

# సుప్రీంలో ఐపీఎస్ సతీష్ చంద్రకు ఊరట



2004లో ఇష్రాత్ జహాన్ నకిలీ ఎన్ కౌంటర్ కేసులో కీలక అఫిడవిట్ దాఖలు చేసిన ఐపీఎస్ సతీష్ చంద్ర వర్మకు ఇవాళ సుప్రీంకోర్టులో కాస్త ఊరట లభించింది. ఈ కేసులో అఫిడవిట్ దాఖలు చేసినందుకు తనను డిస్మిస్ చేయడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టును ఆశ్రయించిన సతీష్ చంద్రకు ఊరట దక్కలేదు. దీనిపై సుప్రీంకోర్టును ఆశ్రయించిన ఆయనకు ఈ ఉత్తర్వులపై వారం రోజుల పాటు స్టే లభించింది.

2011లో సతీష్ చంద్ర వర్మ రిటైర్ అవుతుండగా నెల రోజులకు ముందే ఆయన్ను కేంద్రం ఉద్యోగం నుంచి డిస్మిస్ చేస్తూ ఆదేశాలు ఇచ్చింది. దీనిపై ఆయన పోరాటం చేస్తూనే ఉన్నారు. ఈ ఏడాది సెప్టెంబర్ 7న కేంద్రం చర్యను ఢిల్లీ హైకోర్టు సమర్థించినప్పటికీ.. దాని అమలును సోమవారానికి వాయిదా వేయడంతో వర్మ తొలగింపును సవాలు చేశారు. హైకోర్టును ఆశ్రయించేందుకు వర్మను అనుమతించేందుకు జస్టిస్‌లు కేఎం జోసెఫ్, జస్టిస్ హృషికేష్ రాయ్‌లతో కూడిన ధర్మాసనం డిస్మిస్ పై స్టేను పొడిగించింది. తొలగింపు ఆర్డర్‌కు వ్యతిరేకంగా సవాలు చేయడానికి ఢిల్లీ హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న తన పిటిషన్‌ను సవరించడానికి చర్యలు తీసుకోవడానికి అప్పీలుదారు అయిన వర్మకు అనుమతి ఉంటుందని కోర్టు తెలిపింది. ఉద్వాసనపై ఇంకా స్టే విధించాలా వద్దా అని తేల్చేందుకు ధర్మాసనం దానిని హైకోర్టుకు వదిలివేసింది.

వర్మ తరఫున హాజరైన కపిల్ సిబల్.. తొలగింపు సవాలును సుప్రీంకోర్టులో విచారించాలని లేదా గత ఏడాది నుంచి పెండింగ్‌లో ఉన్న శాఖాపరమైన విచారణల్లో అభియోగాల రూపకల్పనకు వ్యతిరేకంగా హైకోర్టులో పెండింగ్‌లో ఉన్న పిటిషన్‌ను ముందుకు తీసుకురావాలని కోరారు. తన క్లయింట్ సెప్టెంబర్ 30న పదవీ విరమణ చేయనుండగా, సెప్టెంబర్ 7న ఉద్వాసనకు ఆమోదం తెలిపిన హైకోర్టు వర్మ వ్యాజ్యాన్ని జనవరిలో విచారణకు పోస్ట్ చేసింది. సెప్టెంబరు 22న ఇచ్చిన ఉత్తర్వుల్లో తన అనుమతి లేకుండా వర్మపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు ఆదేశించింది. ఈ ఉత్తర్వులపై కేంద్రం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. వర్మపై విచారణ హైకోర్టులో పెండింగ్‌లో ఉంది. సుప్రీం కోర్టులో అప్పీల్ చేయడం వల్ల హైకోర్టులో ఆలస్యమైందని కేంద్రం తెలిపింది. ఆగస్టు 30న వర్మపై విచారణ చేపట్టేందుకు హైకోర్టు కేంద్రాన్ని అనుమతించగా.. అదే రోజు ఆయనను డిస్మిస్ చేసింది. ప్రభుత్వ ఉద్యోగులను నియంత్రించే నిబంధనలను ఉటంకిస్తూ తన క్లయింట్‌కు వ్యతిరేకంగా వ్యవహరించడంలో తొందరపాటు ఏమిటని సిబల్ ప్రశ్నించారు. ప్రభుత్వోద్యోగి పదవీ కాలంలో ఏదైనా క్రమశిక్షణా చర్యను ప్రారంభించినట్లయితే పదవీ విరమణ తర్వాత కూడా దానిని ముగించవచ్చని ఆయన అన్నారు. వర్మకు వ్యతిరేకంగా కేంద్రం ప్రవర్తించిన తీరును సుప్రీంకోర్టు తప్పుబట్టింది.

# ఐసీపీకు సంబంధించి విద్యార్థులకు కౌన్సెలింగ్ నిర్వహించిన బీపీహెచ్




కాకినాడ, (విశాఖ సమాచారమ్): జెఎన్‌టియుకె కాకినాడ మరియు స్వీడన్‌లోని బ్లెకింగే ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (బిటిహెచ్)లు సంయుక్తంగా నిర్వహిస్తున్న 6సంవత్సరాల (3+2+1) ఇంటర్నేషనల్ కొలాబొరేటివ్ ప్రోగ్రాం (ఐసిపి)కు సంబంధించి 2022-23 విద్యా సంవత్సరంలో ప్రవేశాలకు విద్యార్థులకు సెనేట్ హాలు నందు కౌన్సిలింగ్ నిర్వహించినట్లు ఉపకులపతి ప్రొ.జివిఆర్.ప్రసాదరాజు తెలిపారు.

ఆరేళ్ల ఐసిపి ప్రోగ్రామ్‌లో భాగంగా సిఎస్ఈ, సిఎస్ఈ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్) కోర్సులలో మొత్తం 11మంది విద్యార్థులు అడ్మిషన్‌లు పొందినట్లు డైరెక్టర్ ఆఫ్ అడ్మిషన్స్ ప్రొ.ఏ.కృష్ణమోహన్ తెలిపారు. వీరిలో సిఎస్ఈ విభాగానికి సంబంధించి 8మంది, సిఎస్ఈ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ & మెషిన్ లెర్నింగ్) విభాగానికి సంబంధించి ముగ్గురు అడ్మిషన్‌లు పొందారన్నారు.

త్వరలో రెండవ కౌన్సిలింగ్‌కు ప్రకటన విడుదల చేస్తామని, ఆసక్తి గల విద్యార్థులు జెఎన్‌టియుకె వెబ్‌సైట్ www.jntuk.edu.in ద్వారా గాని, జెఎన్‌టియుకె అడ్మిషన్స్ డైరెక్టరేట్ విభాగం ద్వారా గాని తెలుసుకోవచ్చునన్నారు.

కౌన్సిలింగ్‌లో రెక్టార్ ప్రొ.కెవి.రమణ, అకడమిక్ ఆడిట్ డైరెక్టర్ ప్రొ.సిహెచ్.సాయిబాబు, ఎఫ్‌యుఆర్ డైరెక్టర్ ప్రొ.ఎస్.శివనాగరాజు, అడ్మిషన్స్ డైరెక్టర్ ప్రొ.ఏ.కృష్ణమోహన్, యుసిఇకె ప్రిన్సిపాల్ ప్రొ.ఎంహెచ్ఎం.కృష్ణప్రసాద్, సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బదిలీలను వెంటనే ఆపాలి

కాకినాడ, (విశాఖ సమాచారమ్): దేశ వ్యాప్తంగా సెంట్రల్ బ్యాంక్ ఆఫ్ ఇండియాలో బ్యాంకు యాజమాన్యం అనాలోచితంగా బదిలీలు చేస్తూ బ్యాంకు సిబ్బందిని తీవ్ర ఇబ్బందికి గురి చేస్తుందని, ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల యునైటెడ్ ఫోరం ఆఫ్ సెంట్రల్ బ్యాంక్ యూనియన్స్, ఆంధ్ర తెలంగాణ రాష్ట్రాల, ఉపాధ్యక్షుడు బి మురళీకృష్ణ తీవ్రంగా ఖండించారు. అనారోగ్యంతో ఉన్నవారిని గర్భిణీ స్త్రీలను 55 సంవత్సరాలు దాటిన వారిని కూడా ఇబ్బంది పెడుతూ బ్యాంకు యాజమాన్యం బదిలీలు చేస్తూ జారీచేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని లేనిచో సిబ్బంది సమ్మెలోకి వెళ్తారని హెచ్చరించినా యాజమాన్యం సహకరించలేదని అందుచేత తప్పనిసరిగా సమ్మె చేయడానికి నిర్ణయం తీసుకోవాల్సి వచ్చిందని మురళీకృష్ణ అన్నారు అంతేకాకుండా ప్రభుత్వ సర్క్యులర్స్ ను, చేసుకున్న ఎం ఓ యు లను కూడా బేఖాతరుచేస్తూ బ్యాంకు సిబ్బందిని ఈ విధంగా బాధ పెట్టడం సరికాదని అంటూ యునైటెడ్ ఫోరం ఆఫ్ సెంట్రల్ బ్యాంక్ యూనియన్స్ ఆదేశాల మేరకు సమ్మె చేయడానికి నిర్ణయం తీసుకున్నామని కస్టమర్స్ దయచేసి సహకరించవలసిందిగా మురళీకృష్ణ కోరుతున్నారు.

# టీవిఎన్ఎల్ అశ్వినీకి డాక్టరాఫ్ ఫిలాసఫీ అవార్డు

కాకినాడ, (విశాఖ సమాచారమ్): నిపుణుల బృందం సిఫార్సు మేరకు టి.వి.ఎన్.ఎల్.అశ్విని సిద్ధాంత వ్యాసం "సబ్-నైక్విస్ట్ వైడ్‌బ్యాండ్ స్పెక్ట్రం సెన్సింగ్ ఫర్ వైర్‌లెస్ అప్లికేషన్స్" జెఎన్‌టియుకె అధికారులచే ఆమోద ముద్ర పొందినది. ఈమెకు పిహెచ్‌డి 'డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ' అవార్డు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ (ఈసిఈ) విభాగంలో లభించినది. టి.వి.ఎన్.ఎల్.అశ్విని తన సిద్ధాంత వ్యాసాన్ని కాకినాడలోని జెఎన్‌టియుకె యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ కాకినాడ (యుసిఇకె) ఈసిఈ విభాగం ప్రొఫెసర్ డా.కె.పద్మరాజు మరియు కాకినాడలోని జెఎన్‌టియుకె యుసిఇకె ఈసిఈ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా.బి.లీలా కుమారి గార్ల ఆధ్వర్య పర్యవేక్షణలో సమర్పించారు.

# వైద్యారోగ్యశాఖలో కొనసాగుతున్న ఖాళీల భర్తీ



విజయనగరం: వైద్యారోగ్య శాఖలో కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ పోస్టుల భర్తీ ప్రక్రియ కొనసాగుతోంది. లేబ్ టెక్నీషియన్స్-15, ఫార్మాసిస్ట్-5, ఎఫ్ఎన్ఓ-1, శానిటరీ వర్కర్ / వాచ్‌మెన్-1 పోస్టుల కోసం ధరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు, కలెక్టరేట్‌లో మంగళవారం ఇంటర్వ్యూ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఎ.సూర్యకుమారి సమక్షంలో, ఎంపిక కమిటీ మెంబర్ కన్వీనర్, డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ ఎస్‌వి రమణకుమారి, సభ్యులైన ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మలీల, డిసిహెచ్ఎస్ డాక్టర్ జి.నాగభూషణరావు, అభ్యర్థులను ఇంటర్వ్యూ చేశారు. ఎంపికైన అభ్యర్థులకు నియామక పత్రాలను, జిల్లా కలెక్టర్ సూర్యకుమారి అందజేశారు.

## ఏపీ అసెంబ్లీ నూతన ఉపసభాపతి వీరభద్ర స్వామిని కలుసుకొని శుభాకాంక్షలు



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): :పార్వతీపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అలజంగి జోగారావు గారు వరుసగా గత రెండు రోజులుగా అసెంబ్లీ సమావేశాలలో పాల్గొనగా



నిన్ననే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాసనసభ ఉప సభాపతిగా ఎన్నికకాబడిన మన ఉమ్మడి విజయనగరం జిల్లా శాసనసభ్యులు కోల గట్ల వీరభద్ర స్వామి ని వారి ఛాంబర్లో ఈరోజు ఉదయం గౌరవపూర్వకంగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్రెడ్డి గతంలో ఇచ్చిన మాట ప్రకారం ఉత్తరాంధ్ర ప్రాంతంనకు అది కాకుండా మన ఉమ్మడి జిల్లాకు ఈ గౌరవం దక్కడం చాలా సంతోషంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. అనంతరం అసెంబ్లీ లాబీల్లో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి గిరిజన శాఖ మంత్రి పీడిక రాజన్న దొర ని రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రివర్యులు అర్ కే రోజా ని మర్యాద పూర్వకంగా కలుసుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులతో పాటుగా ఆయన వెంట పార్వతీపురం నియోజకవర్గ వైసీపీ నాయకులు ఉన్నారు.

# ఐస్ ప్లాంట్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి



పరవాడ, (విశాఖ సమాచారమ్): పరవాడ ఏపీఐఐసి ఇండస్ట్రియల్ పార్కులోని శ్రీ వినాయక ఐస్ ప్లాంట్ లో శుక్రవారం అర్ధరాత్రి గోస్ మహమ్మద్ 22 అనుమానాస్పద గా మృతి చెందడం పలు అనుమానాలకు దారితీస్తుందని సిఐటియు జిల్లా కార్యదర్శి గని శెట్టి సత్యనారాయణ అన్నారు. ఈ సంఘటనపై పోలీస్, రెవెన్యూ, లేబర్, పరిశ్రమల తనిఖీ అధికారులు విచారణ చేసి యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని మృతుడు కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని గని శెట్టి డిమాండ్ చేశారు. సోమవారం కార్మికుడు మృతి చెందిన పరిశ్రమను కార్మికుడి నివాసం ఉంటున్న గదిని పరిశీలించి అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్ రాష్ట్రానికి చెందిన కార్మికుడు ఆరోగ్యంగా ఏ విధమైన అనారోగ్యం లేకుండా ఉన్నాడని తోటి కార్మికులు చెప్తున్నారని అయితే పరిశ్రమలో పని ఒత్తిడి వలన కార్మికుడు పరిశ్రమలో చనిపోయాడని అన్నారు అయితే పరిశ్రమలో కార్మికుడు చనిపోయిన యాజమాన్యం పరవాడ పిఎస్సి అగనంపూడి ఆసుపత్రులకు తిప్పి కేజీహెచ్ కి తరలించారని అయితే యాజమాన్యం జరిగిన సంఘటన గోప్యంగా ఉంచడం ఆరోగ్యంగా ఉన్న కార్మికులకు అనారోగ్యం ఉందని చెప్పడం పలు అనుమానాలకు దారితీస్తుందని గని శెట్టి అన్నారు ఈ పరిశ్రమలో కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయకపోవడం అధిక పని గంటల పనిచేయించడం, వలస కార్మికుల తో పనులు చేయించడం వలన కార్మికుల చట్టం అమలు చేయకపోవడం ఈఎస్ఐ,పిఎఫ్ ,అమలు చేయకపోవడం వంటి లోపాలను గమనించడం జరిగిందని దీనిపై జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తున్నట్లు గని శెట్టి తెలిపారు.

# ముంపు ప్రాంతాలను పరిశీలించిన జనసేన నాయకులు



పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్): పార్వతీపురం మున్సిపాలిటీలో అతి చెత్త పాలన జరుగుతోందని జనసేన పార్టీ నాయకులు ఆరోపించారు. మంగళవారం పార్వతీపురం మున్సిపాలిటీలోని సౌందర్య సినిమా హాలు వెనుకనున్న నివాసలతో పాటు, గణేష్ నగర్ తదితర ముంపు ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ జిల్లా నాయకులు చందక అనిల్ కుమార్, వంగల దాలి నాయుడు, రాజాన రాంబాబు, గొర్లి చంటి, గంగిరెడ్ల జగదీష్ తదితరులు మాట్లాడుతూ ఏమాత్రం వర్షం పడిన పార్వతీపురం మున్సిపాలిటీలోని మెయిన్ రోడ్డు తో పాటు బైపాస్ కాలనీ, సౌందర్య సినిమా హాలు వెనుకనున్న ప్రాంతము, గణేష్ నగర్ తదితర ప్రాంతాలు నీట మునుగుతున్నాయ న్నారు ఈ విషయమై వేసవిలోనే ముందస్తు చర్యలు చేపట్టాలని జనసేన పార్టీ తరపున మున్సిపాలిటీ అధికారులకు, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రాలు అందజేయడం జరిగిందన్నారు. అయినప్పటికీ చర్యలు శూన్యం అన్నారు. ముఖ్యంగా సౌందర్య సినిమా హాలు వెనుక నన్ను ప్రాంతంలో ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు నివాసం ఉంటున్నారని, అటువంటి ప్రాంతాలకే దిక్కు లేకపోతే మిగతా సాధారణ జనం నివసించే ప్రాంతాల పరిస్థితి ఏంటని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో సబ్ కలెక్టర్, డి.ఎస్.పి తదితర అధికారులతో పాటు టీచర్లు, పోలీసు, రెవెన్యూ తదితర శాఖలకు చెందిన ఉద్యోగులు నివసిస్తున్నారన్నారు. అటువంటి ప్రాంతం ఏమాత్రం వర్షం పడిన నీట మునిగి రహదారిలో రాకపోకలు సాగించేందుకు ఇబ్బందులు పడే పరిస్థితి ఉందన్నారు. ఇళ్ల మధ్య వర్షపు నీరు నిలబడటంతో దోమలు, ఈగలు, పందులు చేరి రోగాల బారిన పడేలా చేస్తున్నాయన్నారు. ఇక మున్సిపల్ కులాయిల్లో తాగునీటి పరిస్థితి గురించి ఎంత తక్కువగా చెప్పుకుంటే అంత మంచిదన్నారు. ఎందుకంటే పార్వతీపురం పరువు పోయే పరిస్థితి నెలకొందన్నారు. అలాగే పారిశుధ్యం, రోడ్లు, వీధిలైట్లు తదితర సమస్యలు ప్రజలను వేధిస్తున్నాయన్నారు. పార్వతీపురం మన్యం జిల్లా ఏర్పడిందన్న సంతోషం కంటే జిల్లా కేంద్రం పార్వతీపురం దుస్థితి చూస్తే ఆవేదన చెందాల్సిన పరిస్థితి అన్నారు. కొత్త జిల్లా కేంద్రానికి ఐఏఎస్ లు, ఐపీఎస్ లు వచ్చినా ఏమాత్రం పట్టణ తీరు మా ర లేదన్నారు. తక్షణమే పాలకులు, అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించని పక్షంలో జనసేన పార్టీ జనసైనికులు రోడ్డు ఎక్కే పరిస్థితి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆ కాలనీకి చెందిన పలువురు వ్యక్తులు తమ బాధలను జనసేన పార్టీ నాయకుల వద్ద మొర పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# నేడు గురుజాడ జయంతి ఉత్సవాలు

విజయనగరం: మహాకవి శ్రీ గురుజాడ వెంకట అప్పారావు గారి 160వ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ ఎ. సూర్యకుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుండి 9.30 గంటల వరకు గురజాడ స్వగృహంలో గురజాడ అప్పారావుగారి చిత్రపటానికి పూలమాలాంకరణ గావించి, జ్యోతి ప్రకాసనం చేయడం జరుగుతుందన్నారు. ఉదయం 10 నుండి 10.30 గంటల వరకు గురజాడ విగ్రహం వద్ద ప్రముఖులచే పూల మాలాలంకరణ గావించి గురజాడ రచించిన దేశభక్తి గేయం దేశ మంటే మట్టి కాదోయ్ సమూహిక గీతాలాపన ఉంటుందని తెలిపారు.

ఈ కార్యక్రమానికి అందరూ ఆహ్వానితులేనని, సాహితీ వేత్తలు, పురప్రముఖులు, కళాకారులు, పాత్రికేయులు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం గావించాలని కోరారు.

## ఘనంగా ముగిసిన విశ్వకర్మ జయంతి యజ్ఞం మహోత్సవాలు



విజయనగరం: విశ్వకర్మ జయంతి యజ్ఞం మహోత్సవాలు విజయనగరం జిల్లా పూసపాటిరేగ గ్రామంలో మండల విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవ అధ్యక్షుడు కందికుప్ప చిన్న బాబు గారు అధ్యక్షుడు గురజాపు సత్యనారాయణ ఆధ్వర్యంలో ఏడుగురు విశ్వకర్మ మాలాధారణ చేసి బ్రహ్మాండంగా కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ విశ్వకర్మ జయంతి యజ్ఞమహోత్సవ కమిటీ వ్యవస్థాపకుడు ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు కర్రి వేణుమాధవ్ నీ ఆహ్వానించగా కార్యక్రమంలో పాల్గొని పూజా కార్యక్రమంలో తీర్థప్రసాదాలు తీసుకొని సభలో ప్రసంగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ విశ్వబ్రాహ్మణ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ విజయనగరం జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు జాన ప్రసాద్ గారు ప్రధాన కార్యదర్శి పెదగాడి ప్రసాద్ ,ఆంధ్రప్రదేశ్ స్వర్ణకార సంఘం పిఆర్ఓ బంగారు దేవుళ్ళు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధికార ప్రతినిధి ఆంధ్రప్రదేశ్ బీసీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కర్రి వేణుమాధవ్ జిల్లా నాయకుల సమక్షంలో పూసపాటిరేగ విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు కందిపప్పు చిన్న బాబు గారిని విశ్వబ్రాహ్మణ పురోహితులు మణికంఠ చారి గారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ మాల ధారణ 11 రోజులుచేసిన వారిని అభినందించి త్వరలో బీసీ సబ్ ప్లాన్ ద్వారా కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి ప్రణాళికలు తయారు చేయాల్సిందిగా కర్రి వేణుమాధవ్ వారికి సూచన చేశారు.

## అంబేద్కర్ ను అవమానించిన జనసేన నాయకుడు

పిఠాపురం, (విశాఖ సమాచారమ్): జనసేన అధినేత పవన్ కళ్యాణ్ త్వరలో చేపట్టే బస్సు యాత్ర విజయవంతం కావాలని కోరుకుంటూ పిఠాపురం మండలం, కందరాడ గ్రామంనకు చెందిన జనసేన నాయకుడు డాక్టర్ పిల్లా శ్రీధర్ దంపతులు తన స్వగ్రామం కందరాడ గ్రామం నుండి అన్నవరం సత్యదేవుని సన్నిధికి ఆదివారం నాడు చేపట్టిన పాదయాత్రలో భాగంగా మార్గ మధ్యలో ఉన్న అంబేద్కర్ వారి విగ్రహాలకు నివాళులు అర్పించిన సందర్భంలో ఇరువూరు తమ పాదరక్షలు విడవకుండా నివాళులర్పించడం పై పి.వి రావు మాల మహానాడు తీవ్రంగా ఖండిస్తుంది అని పేర్కొన్నారు. మంగళవారం పిఠాపురంలో పి.వి రావు మాల మహానాడు పట్టణ అధ్యక్షులు వేలంగి వెంకటేష్ దీనిపై పత్రికా ప్రకటన విడుదల చేస్తూ భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించే సమయంలో పాదరక్షకులు విడిచి నివాళులు అర్పించాలనే కనీస అవగాహన లేకపోవడం దారుణమని, ఈ విషయంలో డాక్టర్ శ్రీధర్ దంపతులు బేషరతుగా క్షమాపణ చెప్పాలని, లేకుంటే మేము కూడా తగిన విధంగా స్పందించవలసి ఉంటుంది అని పేర్కొన్నారు.

# అబద్ధాల ప్రదేశ్గా మారిపోయిన ఆంధ్రప్రదేశ్



**అమరావతి:** తిరుపతి మాజీ ఎంపీ ఆ నియోజకవర్గం నుంచి ఏకంగా ఆరుసార్లు ఎంపీగా గెలిచిన సీనియర్ రాజకీయ నేత చింతా మోహన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అబద్దాల ప్రదేశ్గా మారిపోయిందన్నారు. ఈ క్రమంలో జగన్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. ఏపీని బయటి రాష్ట్రాల్లో అబద్దాల ప్రదేశ్ అంటున్నారని గుర్తు చేశారు. అసెంబ్లీలో అన్నీ అబద్ధాలేనంటూ విమర్శించారు. రాజధాని నగరం రాష్ట్రంలో పూర్తిగా ఆగిపోయిందని గుర్తు చేశారు. రాష్ట్రంలో ఆర్థిక అసమానతలు కనిపిస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఉపాధ్యాయులను విద్యా దీవెన పేరుతో సాక్సులు బెల్టులు ఇవ్వడానికి పంపుతున్నారని జగన్ ప్రభుత్వంపై చింతా మోహన్ మండిపడ్డారు. ఏపీలో విద్యా ప్రమాణాలు నాశనం అయిపోయాయన్నారు. వైద్య ప్రమాణాలు తీసికట్టుగా తయారయ్యాయని తెలిపారు. విద్య వైద్యం ఉపాధి ఏపీలో నిల్ అంటూ తీవ్ర విమర్శలు చేశారు.ఆంధ్ర రాష్ట్రం అదానీ రాష్ట్రంగా మారిపోతోందని చింతా మోహన్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఏమీ లేకుండా ఒకప్పుడు రోడ్డు మీద నిలబడ్డ అదానీ ప్రపంచ కుబేరుడు కాబోతున్నాడని తెలిపారు. దేశంలో 60 కోట్ల మంది ఆకలితో నిద్రపోతున్నారని.. రాష్ట్రంలో ఒక కోటి మంది ఆకలితో ఉంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విజయవాడలో 2 లక్షల మంది ఆకలితో అలమటిస్తున్నారని చెప్పారు. ఎక్కడ ప్రభుత్వ భూమి ఉంటే అక్కడ దోచుకుంటున్నారని నిప్పులు చెరిగారు. అసెంబ్లీలో ఎర్ర చొక్కాలు ఖద్దరు చొక్కాలు లేకుండా పోయాయని.. దీంతో అబద్ధాలు వినబడుతున్నాయని ధ్వజమెత్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని విడగొట్టింది గులాంనబీ అజాద్ అని మండిపడ్డారు. ఆయన నరేంద్ర మోడీతో వారానికి ఒకసారి కాంటాక్ట్లో ఉంటారని ధ్వజమెత్తారు. ఉత్తరప్రదేశ్ను నాశనం చేసిన ఘనత కూడా గులాంనబీ అజాద్ కే దక్కుతోందని నిప్పులు చెరిగాను. తాను ఇచ్చిన ఫార్ములా ఫాలో అయి ఉంటే రాజీవ్ గాంధీ బతికేవారని చింతా మోహన్ ఆవేదన వ్యక్తం చేశారు. 1974 నుంచి చంద్రబాబు తాను కాంగ్రెస్లో ఉన్నామన్నారు. రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే ఏపీలో ప్రజలు పరుగులెత్తేవారని చెప్పారు.రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్ర విజయవంతమైందని చింతా మోహన్ తెలిపారు. 2024లో బిజెపీకి 100 సీట్లకు మించి రావని జోస్యం చెప్పారు. బీజేపీ పాలనలో గాలి మీద తప్ప అన్నిటిపైన ట్యాక్సులు ఉన్నాయన్నారు. ఇప్పటివరకు బీజేపీ సాధించింది ఎనిమిది చీతాలను మాత్రమేనంటూ ఎద్దేవా చేశారు. 8 చీతాలను తీసుకొచ్చి గొప్పలు చెబుతోందని ధ్వజమెత్తారు.బీజేపీ కల్తీ పనులు చేస్తోందని.. 2024లో కేంద్రంలో యూపీఏ ప్రభుత్వం రావడం ఖాయమని చింతా మోహన్ ఆత్మవిశ్వాసం వ్యక్తం చేశారు. యూపీఏ ప్రభుత్వం రాగానే 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. దేశ సరిహద్దుల్లో చైనా వెయ్యి చదరపు కిలోమీటర్ల మేర ఆక్రమిస్తే మోడీ ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని కేంద్రంపై మండిపడ్డారు.

# చంద్రబాబు తిరుపతి పర్యటన

**విజయవాడ:** విజయవాడ-విశాఖ-గుంటూరు- ఇలా.. ఎటు నుంచి తిరుపతి వైపు వెళ్లాలన్నా.. అడుగడుగునా.. చెక్ పోస్టులు.. ఎక్కడికక్కడ పోలీసుల తనిఖీలు.. నిలువరింతలు.. ఆధార్ కార్డు పరిశీలనలు.. ఇదీ.. ఈ రోజు ఉదయం నుంచి విజయవాడ-తిరుపతి జాతీయ రహదారిపై ఏపీ పోలీసులు చేస్తున్న విధి నిర్వహణ. అంతేకాదు.. ఈ దారిలో వెళ్తున్న ప్రతి వెహికల్ను వారు ఆపుతున్నారు. ఎందుకు వెళ్తున్నారు? ఎవరికోసం వెళ్తున్నారనే ఆరా చేస్తున్నారు. సీనియర్ అధికారుల నుంచి కానిస్టేబల్ వరకు అందరూ జాతీయ రహదారిపై చేరుకున్నారు.దీనికి కారణం.. టీడీపీ అధినేత చంద్రబాబు ఈ రోజు తిరుపతిలో పర్యటించ నున్నారు. సాయంత్రం ఆయన తిరుపతిలో ఆయన ఒక కార్యక్రమంలో పాల్గొంటారు. అదేవిధంగా కుప్పం నియోజకవర్గంలోనూ పర్యటిం చనున్నట్టు తెలుస్తోంది. అయితే.. షెడ్యూల్లో మాత్రం తిరుపతి పర్యటన అని మాత్రమే ఉంది. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఆయన హైదరాబాద్ నుంచి బయలు దేరి.. మధ్యాహ్నం తర్వాత.. తిరుపతికి చేరుకునేందుకు బయలు దేరారు.అయితే.. చంద్రబాబు తిరుపతికి వస్తున్నందన.. ఆయన సంఘీభావంగా.. రాష్ట్రంలోని పార్టీ నాయకులు శ్రేణులు తిరుపతి వెళ్తారేమోనని.. పోలీసులు ఉలిక్కి పడ్డారని.. టీడీపీ నాయకులు అంటున్నారు.ఈ క్రమంలోనే జాతీయ రహదారిపై కాపు కాచారని..అంటున్నారు. తిరుపతి వైపు వెళ్తున్న వాహనాలను క్షుణ్నంగా పరిశీలిస్తున్నారు. దీనికి సంబంధించిన వీడియో ఒకటి తాజాగా సోషల్ మీడియాలో వైరల్ అయింది. టీడీపీ నేతలను నిలువరించడంతోపాటు.. చంద్రబాబు పర్యటనకు వెళ్తే.. కేసులు తప్పవని పోలీసులు హెచ్చరిస్తున్నట్టు నాయకులు తెలిపారు.అయితే.. ఇంత ఉలుకుపాటు ఎందుకు? అనేది టీడీపీ నేతల ప్రశ్న.



ప్రస్తుతం మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామా.. లేక జగన్ నియంతృత్వంలో ఉన్నామా.. అని వారు ప్రశ్నిస్తున్నారు.ఒక దేశ సరిహద్దు దాటేందుకు కూడా ఇన్ని తనిఖీలు ఉండవని.. సొంత రాష్ట్రంలో ఒక ప్రాంతం నుంచి మరో ప్రాంతానికి వెళ్లేందుకు .. ఎందుకు తనిఖీలని ప్రశ్నిస్తున్నారు. రాష్ట్రంలో ఏమైనా ఉగ్రవాద హెచ్చరికలు జారీ చేశారా? అని నిలదీస్తున్నారు.చంద్రబాబును చూసి అంత వణుకు ఎందుకని అంటున్నారు.

# నేడు నులి పురుగుల నిర్మూలన కార్యక్రమం

**పార్వతీపురం మన్యం, (విశాఖ సమాచారమ్):** జాతీయ నులి పురుగుల నిర్మూలనా కార్యక్రమంను (నేషనల్ డీవార్మింగ్ డే) బుధ వారం నిర్వహిస్తున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బి. జగన్నాథరావు తెలిపారు. ఈ మేరకు మంగళవారం ఒక ప్రకటన విడుదల చేశారు. వైద్య సిబ్బందికి తగు మార్గదర్శకాలను ఇచ్చారు.

జిల్లా వ్యాప్తంగా 1సం. నుండి 19 సం. వయస్సు వరకు 1,88,917 మంది పిల్లల లక్ష్యంగా కార్యక్రమం నిర్వహించడం జరుగుతోందని ఆయన అన్నారు. ఇందులో 55,418 పిల్లలకు ఆయా పరిధిలో వుండే అంగన్వాడీ కేంద్రాలలోను, 1,33,509 విద్యార్థులకు ప్రభుత్వ , ప్రైవేట్ పాఠశాలలు , కళాశాలల్లోను ఆల్బెండ జాల్ మాత్రలు వేయించడం జరుగుతుందని ఆయన వివరించారు. జిల్లా, మండల స్థాయిలో వైద్య శాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్ శాఖల సమన్వయంతో ఇప్పటికే తగు కార్యాచరణ నిర్దేశాలు చేసామని ఆయన చెప్పారు. పిల్లల్లో ముఖ్యంగా రక్త హీనత నివారణ, తద్వారా వారి ఎదుగుదలకు అల్బెండ జోల్ మాత్రలు వేయించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశ్యం అన్నారు.

1సం - 2సం. పిల్లలకు సగం మాత్ర రెండు చెంచాల మధ్య పొడిచేసి మంచి నీటిలో కలిపి ఇవ్వాలని,

2సం. - 3సం. పిల్లలకు ఒక పూర్తి మాత్రను రెండు చెంచాల మధ్య పొడిచేసి మంచి నీటిలో కలిపి ఇవ్వాలని,

3సం. - 19సం. పిల్లలకు ఒక పూర్తి మాత్రను బాగా నమిలి మింగించి, నీరు తాగించాలని ఆయన చెప్పారు. అనారోగ్యంగా ఉన్న పిల్లలకు ఆల్బెండజోల్ మాత్రలు వేయరాదని, వారికి నయమైన తర్వాత మాత్రమే ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం అంగన్వాడీ కేంద్రాలు , పాఠశాలలు, కళాశాలల్లో మాత్రమే నిర్వహించాలని ఆయన సూచించారు. విద్యా శాఖ , ఐ.సి.డి.ఎస్, ప్రైవేట్ పాఠశాలలు, కాలేజ్ యాజమాన్యాలు డీ వార్మింగ్ డే కార్యక్రమం విజయవంతం కావడానికి సహకార, సమన్వయం అందించాలని ఆయన కోరారు.

ఏవైనా కారణాల వలన బుధ వారం ఆల్బెండజోల్ మాత్రలు వేయని పిల్లలకు 24వ తేదీన మాప్ అప్ డే రోజున వేయడం జరుగుతుందని ఆయన అన్నారు. కార్యక్రమంలో భాగంగా చేతులను శుభ్రం చేసుకునే విధానం వివరించాలని ఆయన చెప్పారు. విద్యార్థులతో చేతులు శుభ్రం చేసే కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించాలని ఆయన ఆదేశించారు. కార్యక్రమ నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను ఆయన వివరించారు.

# జగన్ నిర్వహించాలనుకున్న సమావేశాన్ని ఎందుకు వాయిదా వేశారు

## జగన్కు జనసేన సవాల్



**విజయవాడ:** వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలతో సెప్టెంబర్ 20న జగన్ నిర్వహించాలనుకున్న సమావేశాన్ని ఎందుకు వాయిదా వేశారని తన బస్సు యాత్రను వాయిదా వేస్తున్నానని జనసేన అధినేత పవన్ కల్యాణ్ చేసిన ప్రకటనపై వైఎస్సార్సీపీ మంత్రి ఆర్కే రోజా మాజీ మంత్రి పేర్ని నాని అవాకులు చెవాకులు పేలుతున్నారని తూర్పుగోదావరి జనసేన పార్టీ అధ్యక్షులు కందుల దుర్గేష్ మండిపడ్డారు. ఏ పరిస్థితుల్లో బస్సు యాత్రను వాయిదా వేయాల్సి వచ్చిందో పవన్ జనసేన లీగల్ సమావేశంలో వివరించారని గుర్తు చేశారు. తమను ప్రశ్నించే ముందు వైఎస్సార్సీపీ ఎమ్మెల్యేలతో సెప్టెంబర్ 20న జగన్ నిర్వహించాలనుకున్న సమావేశాన్ని ఎందుకు వాయిదా వేశారని కందుల దుర్గేష్ ప్రశ్నించారు. ప్రజాస్వామబద్ధంగా నిర్వహించాల్సిన సమావేశాన్ని వాయిదా వేయడం వెనుక ఎమ్మెల్యేలు మంత్రులంటే జగన్కు లెక్కలేదా అని నిలదీశారు.పేర్ని నానికి ఈ బానిసత్వం ఎందుకని కందుల దుర్గేష్ ప్రశ్నించారు. పేర్ని నాని తండ్రి కృష్ణమూర్తి నేషనల్ మజ్దూర్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉండేవారని గుర్తు చేశారు. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ హయాంలో మంత్రిగా పనిచేశారన్నారు. అలాంటి వ్యక్తి కడుపున పుట్టి జగన్కు బానిసలాగా తయారయ్యారని మండిపడ్డారు. పేర్ని నాని ఒక పండిత పుత్ర: పరమ శుంఠ: మాదిరి తయారయ్యారని ఎద్దేవా చేశారు. పేర్ని నాని మంత్రిగా ఉన్నప్పుడు ఆయన శాఖపై సజ్జల రామకృష్ణారెడ్డి మాట్లాడేవారని గుర్తు చేశారు. ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉండి నియోజకవర్గ సమస్యలు ప్రజా సమస్యలు పరిష్కరించకుండా పవన్ కల్యాణ్ను తిట్టడానికి అప్పుడు ఇప్పుడు పేర్ని నాని పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. కాపలా కుక్కలా బానిసత్వపు బతుకు వద్దని పేర్ని నానికి హితవు పలికారు. తమ పార్టీ నిర్ణయాలపై పవన్ మాట్లాడుతుంటే వాటిని కూడా పేర్ని నాని విమర్శిస్తున్నారని మండిపడ్డారు.అలాగే ఆర్కే రోజా.. జగన్పై పవన్ పోటీ చేసి గెలవాలని సవాళ్లు విసురుతున్నారని.. అయితే అందుకు జగన్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాల్సి ఉంటుందనే విషయాన్ని రోజా గుర్తుంచుకోవాలన్నారు. అక్కడిదాకా అవసరం లేదని దమ్ముంటే రాష్ట్రంలో ఎక్కడైనా వైఎస్సార్సీపీ నేతలు జగన్తో సభ పెట్టించాలని కోరారు. మరుసటి రోజు అదే ప్రదేశంలో పవన్ కూడా సభ పెడతారని.. ఎవరి సభకు ఎక్కువ వచ్చారో తేలుద్దామని సవాల్ విసిరారు. ఇప్పటికే జగన్ సభలకు జనాన్ని తరలించడం కోసం అధికారాన్ని దుర్వినియోగం చేస్తున్నారని డబ్బు మద్యం బిర్యానీ పొట్లాలు పంచుతున్నారని కందుల దుర్గేష్ నిప్పులు చెరిగారు. అంతేకాకుండా రవాణా శాఖ అధికారులపై ఒత్తిడి తెచ్చి వాహనాలను కూడా తరలిస్తున్నారని మండిపడ్డారు.అసెంబ్లీలో జగన్ మాటలకు నటనకు ఆస్కార్ అవార్డు ఇవ్వవచ్చన్నారు. పోలవరం ప్రాజెక్టును అన్ని విధాల భ్రష్టుపట్టించారని కందుల దుర్గేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు పోలవరం పూర్తవుతుందో తనకే తెలియదని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. మాటలు తప్ప చేతలు లేవని జగన్ ప్రభుత్వంపై దుర్గేష్ ధ్వజమెత్తారు. పోలవరంపై ఇన్ని విన్యాసాలు ఏమిటని నిలదీశారు. ముందు పోలవరంతో నష్టపోయే వాళ్లకు ఆర్ఆర్ ప్యాకేజీ కింద రూ.15 లక్షలు ఇస్తామన్నారని.. మళ్లీ ఆ తర్వాత రూ.10 లక్షలు ఇస్తామని మాట మార్చారని ధ్వజమెత్తారు. ఇప్పటివరకు ఒక్కరికి కూడా రూ.10 లక్షలు ఇవ్వలేదని ఆరోపించారు. నిర్వాసితులు నెలల తరబడి ఉద్యమాలు చేస్తున్నా ప్రభుత్వానికి కళ్లు కనిపించడం లేదని విమర్శించారు. వైఎస్సార్సీపీ అధికారంలోకి వచ్చిన మూడేళ్లలో పోలవరానికి ఎంత డబ్బు తీసుకొచ్చారో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.వైఎస్ వివేకానందరెడ్డి హత్యపై స్వయంగా సుప్రీంకోర్టు జగన్ ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసిందని కందుల దుర్గేష్ విమర్శించారు. జగన్ పాలన తీరు అలా ఉందని దుయ్యబట్టారు. స్వయంగా జగన్ చిన్నాన్న కూతురుకే న్యాయం దక్కని పరిస్థితి ఆంధ్రప్రదేశ్లో ఉందన్నారు. అన్న మీద నమ్మకం లేక విచారణను వేరే రాష్ట్రానికి మార్చాలని అడుగుతుందంటే ఎంత సిగ్గు చేటో ఆలోచించాలన్నారు. చిరంజీవికి పవన్ వెన్నుపోటు పొడిచారని పేర్ని నాని చెబుతున్నారని ఎద్దేవా చేశారు. వైఎస్ వివేకా కూతురు సమస్యపై పేర్ని నాని స్పందించాలని డిమాండ్ చేశారు. చిరంజీవి పార్టీని పవన్ కొనసాగిస్తున్నారని దుర్గేష్ గుర్తు చేశారు.కాకినాడలో బల్క్ డ్రగ్ యూనిట్ను ఏర్పాటు చేస్తామని జగన్ చెబుతున్నారని మండిపడ్డారు. కాకినాడలో ఈ బల్క్ డ్రగ్ యూనిట్ వల్ల మత్స్యకారుల జీవనోపాధికి తీవ్ర నష్టం ఏర్పడుతుందని తెలిపారు. జగన్ తనకు కావాల్సిన అరబిందో ఫార్మాకు ఈ బల్క్ డ్రగ్ యూనిట్ ను కట్టబెడుతున్నారని ధ్వజమెత్తారు. వచ్చే ఎన్నికల్లో జగన్ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని తేల్చిచెప్పారు.

# భార్య

నేను ముందు పోతే పసుపు, కుంకాలు మిగిలిపోతాయేమో గానీ ఆ జీవుడు ఎంత అవస్థపడతాడో నాకు తెలుసు.

పైనున్న భగవంతుడికి తెలుసు. ....... 2012లో రోచెస్టర్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ శాస్త్రవేత్తలు ఒక అధ్యయనం చేశారు. అందులో ఒక ఆసక్తికరమైన అంశం వెల్లడైంది.

సాధారణంగా భార్యాభర్తల్లో పురుషులు వయసులో పెద్దవారై ఉంటారు కాబట్టి, వారు తమ కన్నా ముందే మరణిస్తారనే అంశాన్ని జీర్ణించుకోవడానికి మహిళలు సిద్ధమై ఉంటారట.

తన కన్నా చిన్నదైన భార్య చనిపోతుందనే సన్నద్ధత పురుషుల్లో ఉండదట.

భార్య చనిపోతే భర్త కుంగుబాటుకు గురవడానిక ఇది కూడా ఒక ప్రధాన కారణమని వారు విశ్లేషించారు.

భార్య మీద జోకులేస్తారు. కోపమొస్తే అరుస్తారు, అలుగుతారు, తిడతారు.

కొందరు ప్రబుద్ధులైతే పురుషాహంకారంతో కొడతారు కూడా !

ఆమె శాశ్వతంగా దూరమైతే మాత్రం తట్టుకొని బతికేంత మానసిక బలం పురుషులకు ఉండదు.

'ఆమె' లేని మగాడి జీవితం.. మోడువారిన చెట్టుతో సమానం.

ఆమె వెళ్లిపోయిననాడు, మనసులో మాటను చెప్పుకొనే తోడు లేక..అందరితో కలవలేక.. మనసులోనే కుమిలిపోయి శారీరకంగా క్షీణించిపోతారు!

ఒరే.. పచ్చటి చెట్టుకింద కూర్చుని చెబుతున్నా. 'దేవుడా ఈ మనిషిని తీసుకెళ్లు.

ఆ తర్వాత నా సంగతి చూడు'

అని రోజూ దణ్ణం పెట్టుకునేదాన్ని.

'మొగుడి చావు కోరుకునే వెర్రిముండలుంటారా అని అనుకోకు... వుంటారు.

నాకు మీ మావయ్యంటే చచ్చేంత ఇష్టంరా. ఆయన మాట చెల్లకపోయినా కోరిక తీరకపోయినా నా ప్రాణం కొట్టుకుపోయేది.

చీకటంటే భయం.

ఉరిమితే భయం.

మెరుపంటే భయం.

నే వెన్నంటి ఉండకపోతే ధైర్యం ఎవరిస్తారు ?

అర్ధరాత్రిపూట ఆకలేస్తోందని

లేచి కూర్చుంటే అవిరికుడుములూ కందట్లూ పొంగరాలూ ఎవరు చేసి పెడతారు ?"... ప్రముఖ రచయిత శ్రీరమణ రాసిన 'మిథునం'లో భర్త మరణం గురించి బుచ్చిలక్ష్మి పాత్ర ఆవేదన ఇది !

నటుడు రంగనాథ్ గుర్తున్నారా ? భార్యతో అపూర్వమైన అనుబంధం ఆయనది. మేడ మీద నుంచి పడటంతో నడుం విరిగి ఆవిడ మంచాన పడితే.. పద్నాలుగేళ్లపాటు ఆమెకు సేవలు చేశారాయన ! తాను ఎంతగానో ప్రేమించిన భార్య శాశ్వతంగా దూరమవడాన్ని తట్టుకోలేక కుంగుబాటుకు గురై 2015లో ఉరి వేసుకుని చనిపోయారు.

ప్రముఖ చిత్రకారుడు, దర్శకుడు బాపు సైతం.. భార్య భాగ్యవతి మరణాన్ని తట్టుకోలేక ఆమె వెళ్లిపోయిన ఏడాదిన్నరలోపే తుదిశ్వాస విడిచారు.

సాధారణంగా భార్య అంటే చాలా మందికి చులకన భావం ఉంటుంది. భార్య తన మీద ఆధారపడి ఉందని తాను తప్ప ఆమెకు దిక్కులేదని చాలామంది పురుషులు అనుకుంటారు.

కానీ వాస్తవంలో అందుకు విరుద్ధంగా జరుగుతుంది. చాలామంది పురుషులు తమకు తెలియకుండానే భార్యపై మానసికంగా ఆధారపడిపోతారు.

భార్యను కోల్పోయినప్పుడు ఆ లోటు వారికి బాగా తెలుస్తుంది. వారి జీవితం గందరగోళంలో పడిపోతుంది.

భాగస్వామి దూరమైనప్పుడు మహిళలు స్పందించే తీరు భిన్నంగా ఉంటుంది.

భర్తకు దూరమైన తరువాత మహిళలు కుటుంబ సభ్యులతో కలిసిపోవడం, కొన్ని బరువు బాధ్యతలు తీసుకుంటారు.

స్త్రీ చిన్నప్పటి నుంచి స్వతంత్రంగా బతుకుతుంది.

తండ్రికి బాగోలేకపోయినా, భర్తకు జ్వరం వచ్చినా, పిల్లలకు జలుబు చేసినా తనే సేవ చేస్తుంది.

అదే తనకు ఏదైనా అయితే ఎవరి కోసం ఎదురుచూడదు. తనకు తానే మందులు వేసుకుంటుంది. ఓపిక లేకపోయినా లేచి పనులు చేసుకోవడానికి యత్నిస్తుంది.

ఆ మనోబలమే... భర్త లేకపోయినా ధైర్యంగా బతకడానికి ఉపయోగపడుతుంది.

**భావోద్వేగ బలం ఆమెదే :-**

పురుషుడు శారీరకంగా బలంగా ఉంటే, స్త్రీ భావోద్వేగాలపరంగా బలంగా ఉంటుంది.

సామాజిక బాధ్యతలు భర్త తీసుకుంటే, భార్య కుటుంబ బాధ్యత మోస్తుంది.

ఒక విధంగా చెప్పాలంటే..

ఇంట్లో ఆమే రిమోట్ కంట్రోల్.

ఎక్కడ ఏది నొక్కాలో ఆమెకే తెలుసు..ఎంతటి భావోద్వేగాన్నయినా భరిస్తుంది. పిల్లలే సర్వస్వంగా బతుకుతుంది. అందుకే భర్త తనువు చాలించినా పిల్లల కోసం తను కష్టపడుతుంది.

అందుకే ఆడదే మగాడికి సర్వస్వం..యత్ర నార్యంతు పూజ్యంతే రమంతే తత్ర దేవత.

# తెలుగు రాష్ట్రాలతోపాటు కేంద్రం ఈసీకి కూడాసుప్రీంకోర్టు నోటీసులు



**న్యూఢిల్లీ:** తెలుగు రాష్ట్రాల్లో అసెంబ్లీ సీట్ల పెంపు వ్యవహారం మరోసారి తెరపైకి వచ్చింది. తాజాగా దీనిపై తెలుగు రాష్ట్రాలతోపాటు కేంద్రం ఈసీకి కూడా సుప్రీంకోర్టునోటీసులు జారీ చేసింది. మరి దీనిపై ఎవరి వాదనలు గెలుస్తాయన్నది వేచిచూడాలి.ఏపీ తెలంగాణ విభజన చట్టంలో అసెంబ్లీ సీట్ల సంఖ్య పెంచాలని పొందుపరిచారు. కానీ కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వచ్చాక ఆ విషయాన్ని పక్కనపెట్టింది. జమ్మూకశ్మీర్ ను రాష్ట్రంగా గుర్తించిన కేంద్ర ప్రభుత్వం అక్కడ మాత్రం అసెంబ్లీ సీట్లను పెంచింది. దీనిపై తెలుగు రాష్ట్రాల నుంచి నిరసన వ్యక్తమైంది.తాజాగా అసెంబ్లీ సీట్ల పెంపుపై దాఖలైన రిట్ పిటీషన్ పై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. తెలంగాణ ఏపీలో అసెంబ్లీ సీట్ల పెంపుపై సుప్రీంకోర్టులో రిట్ పిటీషన్ దాఖలైంది. తెలంగాణలో అసెంబ్లీ సీట్లను 119 నుంచి 153కి పెంచాలని .. ఏపీలో 175 నుంచి 225 వరకూ పెంచాలని ప్రొఫెసర్ పురుషోత్తం రెడ్డి పిటీషన్ వేశారు.దీనిపై దాఖలైన రిట్ పిటీషన్ ను సుప్రీంకోర్టు విచారణకు స్వీకరించింది.పర్యావరణ నిపుణులు ప్రొఫెసర్ కే.పురుషోత్తం రెడ్డి ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. విభజన చట్టం నిబంధనలు అమలు చేసేలా కేంద్రప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేయాలని కోరారు.దీనిపై విచారణ చేపట్టిన సుప్రీంకోర్టు కేంద్రం ఈసీ తెలంగాణ ఏపీ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. ఈ రిట్ పిటీషన్ ను జమ్మూకశ్మీర్ నియోజకవర్గాల పిటీషన్ ను జతచేయాలని రిజిస్ట్రీని ఆదేశించింది.తెలుగు రాష్ట్రాలు అసెంబ్లీ సీట్లు పెంచాలని కోరుతున్నా కేంద్రం మాత్రం పట్టించుకోవడం లేదు. కానీ జనాభా లెక్కల సేకరణ పూర్తికాకపోవడం.. రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రప్రభుత్వానికి సయోధ్య లేక ఇతర రాజకీయ అంశాలు కూడా తెలుగు రాష్ట్రాల్లో సీట్లు పెంచకపోవడానికి కారణం. ఇలా కేంద్రానికి ఇప్పుడు సుప్రీంకోర్టులో గట్టి ఎదురుదెబ్బ తగిలింది.

# కెకె లైన్లో త్వరితగతిన ముగించబడే రైలు సేవలు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** భద్రతా కారణాల దృష్ట్యా, కెకె లైన్లోని రైలు సేవలు ఈ క్రింది విధంగా నియంత్రించబడతాయి.

20.09.2022 నుండి 26.09.2022 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 18514 విశాఖపట్నం-కిరండూల్ ఎక్స్ప్రెస్ దంతేవారలో షార్ట్ టర్మినేట్ చేయబడుతుంది మరియు దంతేవార నుండి విశాఖపట్నంకు కిరండూల్కు బదులుగా 2.09.202 నుండి 2.202.202 వరకు 18513గా తిరిగి వస్తుంది.

2. అదే విధంగా 20.09.2022 నుండి 27.09.2022 వరకు విశాఖపట్నం నుండి బయలుదేరే రైలు నం. 08551 విశాఖపట్నం - కిరండూల్ ప్యాసింజర్ ప్రత్యేక రైలు దంతేవార వద్ద షార్ట్ టర్మినేట్ చేయబడుతుంది.

ప్రజలు ఈ మార్పులను గమనించి తదనుగుణంగా వ్యవహరించాలని అభ్యర్థించారు. జరిగిన అసౌకర్యానికి ప్రగాఢ విచారం వ్యక్తం చేశారు.

# కనకదుర్గమ్మ ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ సన్యాసినాయుడు



**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శతకం పట్టులో వేంచేసియున్న శ్రీ కనకదుర్గమ్మ ఆలయ ఉత్సవ కమిటీ ఛైర్మన్ గా ప్రముఖ బెల్లం వర్తకుడు కర్రి సన్యాసినాయుడు నియమితులయ్యారు. ఆయనతో పాటు 9 మంది డైరెక్టర్లను కూడా ఆలయ కమిటీ నూతనంగా నియమించింది. డైరెక్టర్లుగా దొడ్డి రవి, పాలిమేరమణి, ఆళ్ల సూరిబాబు పెంటకోట శ్రీనివాసరావు పాలమ ర శెట్టి కాళిదాసు బి శెట్టి సంతోష్ దాడి అప్పలనాయుడు పెంటకోట లక్ష్మీనారాయణ సూరిశెట్టి హృదయ్ నియమితులయ్యారు. శ్రీ కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకుడు ఆలయ అధ్యక్షుడు పివీ రమణ, ఆలయ నిర్వాహకులు కాండ్రెగుల నాయుడు నూతన కమిటీని శాలువాలతో సత్కరించి, శ్రీ కనకదుర్గమ్మ చిత్రపటాలను జ్ఞాపికలుగా అందజేశారు. కార్యక్రమంలో కొణతాల బాబురావు, కొణతాల మురళీకృష్ణ, దాడి కృష్ణ, కొణతాల శ్రీనివాసరావు, కే ఎం నాయుడు, కొణతాల నర్సింగరావు తదితరులు పాల్గొన్నారు.

## అక్షరాలా రూ.23.7వేలకోట్లు దాతృత్వానికి ఖర్చు చేసిన భారతీయులు



**న్యూఢిల్లీ:** భారతీయులు తమ దాతృత్వాన్ని చాటుకున్నారు. 2021-22 సంవత్సరంలో అక్షరాలా రూ. 23.7వేలకోట్లు దాతృత్వానికి ఖర్చు చేశారు. ఇందులో అత్యధికంగా ధార్మిక సంస్థలకే విరాళాలు ఇచ్చినట్లు ఓ ప్రైవేట్ యూనివర్సిటీ నిర్వహించిన అధ్యయనంలో వెల్లడైంది. ఆ తర్వాత ఎక్కువగా యాచకులకు సాయం అందించినట్లు తేలింది. మానవసేవయే మాధవ సేవగా తలిచే సంస్కృతి మనది. ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న వారికి, ఆపద సమయాల్లో దాతలు చేయూతనందిస్తూ వస్తుంటారు. అధ్యయనం ప్రకారం.. సగటు విరాళాల్లో మొదటి స్థానంలో దక్షిణ భారతం, ఆ తర్వాత స్థానంలో పశ్చిమ భారతం ఉన్నది.ఇందులో ధార్మిక సంస్థలకు ఇచ్చిన విరాళాల మొత్తం రూ.16.6వేలకోట్లు. విరాళాల మొత్తంలో 70శాతం. ఆ తర్వాత 12శాతం అంటే.. రూ.2.9వేలకోట్లు యాచకులకు సాయం అందించారు. మరో తొమ్మిది శాతం అంటే రూ.2వేలకోట్లు.. కుటుంబీకులు, స్నేహితులు అందజేశారు. 5శాతం అంటే రూ.1.1వేలకోట్లు మతేతర సంస్థలకు, రూ.వెయ్యికోట్లు గృహనిర్మాణ కార్మికులకు ఇచ్చారు. అయితే, విరాళాలు ఇచ్చే కుటుంబాల సంఖ్య పరంగా పట్టణాల కంటే గ్రామీణ భారతమే ముందంజలో ఉండడం విశేషం.అయితే, విరాళాల్లో రూ.10వేలు, రూ.5వేల నుంచి రూ.10వేలు, రూ.1001 నుంచి రూ.5వేల చొప్పున విరాళాలను ఎక్కువగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, ఇంట్లో పని చేసే వారికి ఇచ్చినట్లుగా అధ్యయనంలో గుర్తించారు. అత్యల్పంగా రూ.100 కంటే తక్కువగా యాచకులకు ఇచ్చినట్లు తేలింది. అశోక విశ్వవిద్యాలయం సెంటర్ ఫర్ సోషల్ ఇంపాక్ట్ అండ్ ఫిలాంత్రోపీ అండ్ కాంటార్‌లోని వరల్డ్ ప్యానెల్ విభాగం 'హౌ ఇండియా గివ్స్ 2021-22' పేరిట అధ్యయనం ప్రచురించింది. ఇందులో 18 రాష్ట్రాల నుంచి 81వేల మందిని సర్వే చేసింది.

# ప్రపంచంలోనే అతి పెద్ద ఉద్యమం గా రికార్డుకెక్కిన-ప్రపంచ స్థాయి రాజధాని అమరావతి పోరాటం




**విజయవాడ (పీఐబీ):** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం విభజన అనంతరం తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ లుగా విడిపోయిన తరువాత ఆంధ్రప్రదేశ్ కి కొత్త రాజధాని ఏర్పాటుకు 2014 లో నాటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అప్పుడున్న 13 జిల్లాలకు కేంద్ర బిందువుగా ఉన్న కృష్ణా నది తీరంలోని ఉండవల్లి వద్ద ఈ రాజధాని నిర్మాణం చేపట్టాలని అందుకు అవసరమైన 33 వేల ఎకరాల సుక్షేత్రమైన పంట భూముల్లో నిర్మించేందుకు ప్రయత్నాలు ప్రారంభించారు.ఈ మొత్తం భూములు 29 గ్రామాల్లో విస్తరించి ఉన్నాయి. దనిగడ్డలాంటి వ్యవసాయ భూములను ఇతర కట్టడాలకు వినియోగించకూడదన్న సుప్రీంకోర్టు ఆదేశాలు వున్నప్పటికి, పైగా ఇదే ప్రాంతంలో అటవీ భూములున్నాయి కూడా.అయితే రైతులకు,రైతు కూలీలకు కొన్ని మేళ్లు చేకూరుస్తామని ఇచ్చిన హామీలు, అటవి భూములకు బదులు మరోచోట అడవులు పెంచుతామన్న ప్రభుత్వ హామీ మేరకు సంభందించిన శాఖలను ఒప్పించటము, తరచూ వరదలు వచ్చే ఈ ప్రతిపాదిత రాజధాని మధ్య ప్రాంతంలో ఉన్న కొండవీటి వాగుని మళ్లించి దానికి ఎత్తిపోతల విధానంతో కృష్ణానదిలోకి వరద నీరు పంపేందుకు ఎత్తిపోతల నిర్మాణం జరిగింది. ఒక వైపు కృష్ణా నది ,మరోవైపు ప్రకృతితో విరాజిల్లే కొండలు,చుట్టూ పైరు పచ్చలతో కను విందుచేసే పంటపొలాల నడుమ రాజధాని నిర్మాణం కోసం చకచకా నిర్ణయాలు జరగటం తాత్కాలిక సచివాలయం భవనాలు నిర్మితమై కార్యకలాపాలు ప్రారంభమైనాయి.ఇదే ప్రతిపాదనతో కాపిటల్ రీజన్ డవలప్మెంట్ అథారిటీని 217 చ.కి.మీ విస్తీర్ణంలో ప్రకటించి ఇందులో 9 థీమ్ సిటిలు ,27 టౌన్ షిప్ లు ఏర్పాటు చేయాలనే నిర్ణయం జరిగింది.అంతే కాక ఆర్థిక మండలి,జాబ్ గ్యారంటీ హబ్,విదేశీ పెట్టుబడిదారులను ఆకర్షించి వివిధ పరిశ్రమల కోసం ఈ భూములు అమ్మి స్వయంగా ఆర్థిక నిధులు సమకూర్చుకుని ప్రపంచ స్థాయి రాజధాని నగరంగా ఈ చారిత్రాత్మకమైన అమరావతి ప్రాంతంలో ఉన్న ఈ ప్రదేశానికి "అమరావతి " గా నామకరణం జరిగింది. కొన్ని విద్యా,వాణిజ్య సంస్థలు వచ్చాయి కూడా. అయితే 2019 లో అప్పటివరకు అధికారంలో ఉన్న టీడీపీ ఓటమి పాలై వై ఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వై ఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం జరిగింది అనేది వేరే చెప్పాల్సింది లేదు. అయితే రెండు రైలు పట్టాలు ఎప్పటికి కలవు అన్నట్లు గానే ఒక ప్రభుత్వ ఆలోచనా విధానంతో మరొకటి ఏకీభవించరు అనేది ముఖ్యంగా రాజకీయ నాయకుల్లో ఎక్కువే అని చెప్పక తప్పదు.చంద్రబాబు నాయుడు ప్రపంచ స్థాయి రాజధానిగా చేసి జాతీయ అంతర్జాతీయ పర్యాటకులను కూడా ఆకర్షించేలా తీర్చిదిద్దుతామని అనుకుంటే-2019 లో ప్రభుత్వ పగ్గాలు చేపట్టిన వై ఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో పాలనా సౌలభ్యం కోసం అమరావతిని శాసన రాజధానిగా ఉంచి విశాఖపట్నం లో పాలనా రాజధానిగాను,కర్నూలు న్యాయ రాజధాని గాను మూడు రాజధానులు ఏర్పాటుకు నిర్ణయించారనేది తెలిసిందే! అయితే చారిత్రాత్మక ప్రాంతం విజయవాడ మంగళగిరి అమరావతి ల మధ్య నిర్మిస్తారని తమ దనిగడ్డలాంటి పంట పాలాలు ఇ చ్చిన రైతుల్లో ఆందోళన మొదలైంది.రాజధానిని అమరావతిలోనే ఉంచాలని "అమరావతి రాజధాని పరి రక్షణ సమితి" పేరుతో ఆందోళన ప్రారంభం అయింది. కొందరు కోర్టుల కెళ్లారు, న్యాయస్థానం నుండి దేవస్థానం వరకు (అమరావతి నుండి తిరుపతికి) పాదయాత్ర నిర్వహించారు.ప్రపంచ స్థాయి రాజధాని చూస్తామనుకున్న రైతులు చివరకు పరిరక్షణ సమితి ద్వారా చేస్తున్న దీక్షలు వెయ్యి రోజులకు పైగా దాటి ప్రపంచంలోనే అత్యంత సుదీర్ఘ నిరసన దీక్షా కార్యక్రమంగా రికార్డ్ సాధించింది.ఈ విషయంలో ప్రభుత్వాల నిర్ణయాలు, న్యాయస్థానాల ఆదేశాలు అటుంచితే ఈ ప్రాంతంలో రాజధాని ఏర్పాటు కి చారిత్రాత్మక ప్రాధాన్యతకూడా కొంతైనా ఇక్కడ ప్రస్తావించాల్సివుంది. చరిత్ర తిరగేస్తే బెజవాడ బౌద్ధం,జైనం,శైవం ఇలా ఎన్నో మత ధర్మాల ప్రధాన స్థావరంగా విలసిల్లిన పవిత్ర ప్రదేశం. శాతవాహనుల కంటే ముందు కాలం నుండి కూడా కృష్ణా నదీమ తల్లి చలువతో గొప్ప వనిధ్య కేంద్రమే కాక అంతకు మించి యుద్ధ భూమి కూడా.కారణం భౌగోళికంగా ఇది కృష్ణా నదీ తీరాన ఉండటం,చౌట్టూ పెట్టని కోటలా కొండలు సంరక్షిస్తున్న కారణంగా బెజవాడ ఏ రాజవంశీకులు పాలనలో అయినా అనేక యుద్ధాలకు రణభూమిగా నిలిచింది. నాగులు, ఇక్ష్వాకులు, పల్లవులు,విష్ణు కుండినులు, శాలంకాయనులు ,చోళులు, కాకతీయులు,గజపతులు , కుతుబ్షాహీలు, అసఫ్ జాహీలు, బ్రిటీషర్లు,గోల్కొండ సుల్తానులు, ఎందరో ఈ నగరాన్ని కేంద్రంగా పాలించారు .క్రీ.పూ.500 ఏళ్లకు ముందే "బేజ"అనే దేవతను పూజించేవారు.బేజ పేరున బెజవాడ పేరుగా పిలువబడి ఉండొచ్చని పరిశోధకుల అభిప్రాయం. ఆంధ్రుల తొలి రాజధాని నగరంగా ఉన్న ఈ నగరంలోని మొగల్రాజపురం కొండల్లో గుహలు క్రీ.పూ.100 సం ల నాటికే గొండల్లో గుహలు తొలచి బౌద్ధులు విహారాలు నిర్మించారట. జైనులు నేటి కనక దుర్గమ్మ కొండ దగ్గర జైనమతం లు నిర్మించారు. అలాగే ప్రతిపాదిత రాజధాని ప్రాంతంలోని తాడికొండ గ్రామంలో సమస్త భువనాశ్రయా శివాలయం,పెద్ద ధర్మసత్రాన్ని రెండవ అమ్మిరాజు నిర్మించడాని చరిత్ర తెలుపుతోంది.బెజవాడ ఆ నాటి కాలంలో రాజధాని కేంద్రంగా ఉండేది.సకాలంలో శైవుల సింహపరిషత్ అనగా ప్రధాన కార్యాలయం బెజవాడ లానే ఉండేది.విష్ణు కుండినుల కాలంలో మల్లిఖార్జున స్వామి ఆలయం తో పాటు అనేక శివాలయాలు నిర్మించారు. చివరకు ఈ హిందు రాజ్యాన్ని జయించిన కుతుబ్షాహీలు, తరువాత వచ్చిన అసఫ్ జాహీల పాలనలో క్రమంగా బెజవాడ ప్రాముఖ్యత తగ్గి కొండపల్లి రాజ్య కేంద్రంగా మారింది.1700-1846 మధ్య కాలంలో బెజవాడ జమీందారులుగా ఉన్న కలువ కొలను వారు కొన్ని కారణాలతో తమ జమీని కేవలం నామమాత్రపు వేలంలో 3 వేల రూపాయలకే బ్రిటిష్ వారు పాడుకున్నారు. బ్రిటిష్ ఆధీనంలోకి వచ్చిన బెజవాడ వద్ద కృష్ణా నదిపై ఒక ఆనకట్ట నిర్మాణం అవసరం అని గుర్తించి1792 లో మేజర్ బీస్ట్ సన్ ఒక ప్లాన్ తయారు చేసాడు.అంతలో డొక్కల కరువొచ్చి నిర్మాణం ఆగిపోయింది.అయితే 1839 లో ఆ ఆనకట్ట నిర్మాణ ప్రతిపాదనను చికిల్ అనే ఇంజనీరు బ్రిటిష్ ప్రభుత్వానికి పంపి ఆమోదించగా 24 అక్టోబర్ 1881 నాటికి ఆనకట్ట నిర్మాణం పూర్తి అయ్యింది. ఇది ఇలా ఉంచితే! తిరిగి మళ్ళీ చరిత్రలోకి తొంగి చూస్తే క్రీ.శ 6 వ శతాబ్దంలో చైనా యాత్రికుడు హ్యాన్ త్సాంగ్ నేడు విజయవాడగా పిలిచే ఆ నాటి బెజవాడ లో ఒక నెల మొగల్రాజపురం లోగల బౌద్ధ గుహల్లో మకాం చేసి "మూల అభి ధమ్మా సూత్రాలు ఇక్కడ బౌద్ధ గురువుల వద్ద నేర్చుకున్నట్లు చరిత్ర చెబుతోంది. ఈ కొండ గుహల్లో "పూర్వశిల" అనే బౌద్ధ వాదానికి సంభందించిన విద్యాలయం ,అమరావతి రాజధాని నడిబొడ్డున ఉన్న ఉండవల్లి కొండ గుహల్లో "అపర శిల" అనే బౌద్ధ వాద విద్యాలయం ఉండేవని, బెజవాడ పూర్వ శైలికులే మహాయాన బౌద్ధాన్ని అభివృద్ధి చేసినట్లు చారిత్రక ఆధారలున్నాయి. క్రీ.శ.3 వ శతాబ్దంలోనే బృహత్పలాయన రాజవంశీకులు బెజవాడ ను రాజధానిగా చేసుకుని మొగల్రాజపురం లో ఒక కోటను నిర్మించారని,ఆనాడే వీరు అనేక మంది పండితులు,మత గురువులు,శిల్పులు,ఇతర కళాకారులు బెజవాడ ప్రాంతాలనుండి ఆగ్నేసియా దేశాలకు వెళ్లేందుకు ఎంతగానో తోడ్పడ్డారు బృహతపలాయన రాజులు. క్రీ.శ.1687 లో ఔరంగ్ జేబు గోల్కొండ రాజ్యాన్ని జయించిన తరువాత రాజ్య రక్షణకు కొంతమంది సైన్యాన్ని ఈ కోటలో ఉంచారని నాటినుండే ఈ ప్రాంతానికి మొఘల్ రాజపురం గా పిలువ బడుతోంది.ఇలా పేర్కొంటే ఉజ్వల చరిత్ర ఉన్న బెజవాడ స్వానంత్ర్యం విజయవాడగా పిలుస్తున్న నగరం కలకత్తా-చెన్నై,మచిలీపట్నం-పూనే జాతీయ రహదారులపై ఉండటం,ప్రముఖ రైల్వే కూడలి వలన,అంతర్జాతీయ విమానాశ్రయం లు ఉండటం తో దేశంలోని ఏప్రాంతం నుండైనా సులభంగా చేరుకోవచ్చు. ఇంత ప్రాచీన చరిత్ర కలిగిన ఈ ప్రాంతంలో కొత్తగా ఏర్పడిన రాష్ట్రానికి రాజధాని గా విజయవాడ -మంగళగిరి-అమరావతి ల మధ్య అనుకూలంగా ఉంటుందని గత ప్రభుత్వం ఆలోచిస్తే,నేటి ప్రభుత్వం పాలనా సౌలభ్యం, ప్రజల సౌకర్యం కోసం మూడు రాజధానులు తెరపైకి తెచ్చింది. దీనిలో ఎవరి సౌలభ్యం వారిది,ఎవరి పాలనా నిర్ణయం వారిది. ఎక్కడ అనేది కాలమే నిర్ణయిస్తుంది.

ఇలా వుంటే వెయ్యి రోజుల ఆందోళన పూర్తి చేసుకుని సమస్య ఎటూ తేలకపోవటంతో తిరిగి అమరావతి నుండి శ్రీకాకుళం జిల్లాలోని ప్రసిద్ధ సూర్యదేవాలయం వున్న అరసవెల్లి వరకు మరో 45 రోజుల పాదయాత్ర చివరికి హైకోర్టు ఆదేశాలతో మొదలయిందని తెలిసిన విషయమే!



చలాది పూర్ణచంద్రరావు,
సెల్: 9491545699

# మహోన్నత చరిత్రకారుడు ప్రొ.లాల్

ఎలిజబెత్ మరణంపై భారతదేశంలోని చాలా మంది వ్యక్తులు మరియు మీడియా ఎలిజబెత్ ఏమి చేసేది,

ఆమె ఏమి తినేది,

ఆమె ఎలా నిద్రపోయింది, అంటూ మీడియా చెబుతోంది.

భారతదేశపు గొప్ప భూవిజ్ఞాన శాస్త్రవేత్త మరియు చరిత్రకారుడు ప్రొఫెసర్ లాల్ 10 సెప్టెంబర్ 2022 రాత్రి న్యూఢిల్లీలో కన్నుమూశారు. ఆయన 02 మే 1921న ఝాన్సీలో జన్మించాడు. మరణించే సమయానికి, ఆయన 100సంవత్సరాల కంటే ఎక్కువ వయస్సులో మరణించాడు. కానీ మీడియాలో అంటే టీవీ ఛానల్స్‌లో లేదా ఇతర కమ్యూనికేషన్ మార్గాల్లో ఈ విషయం గురించి ఎటువంటి వార్తలు లేవు.

రామాయణం, మహాభారతం, ఉపనిషత్తు మొదలైనవాటిని పాఠశాల పుస్తకాల్లో పురాణగాథలుగా, రామకృష్ణుడు కల్పితమని చెప్పేవారికి ప్రొ. బిబి లాల్ అది అబద్ధమని నిరూపించాడు.

ఇప్పుడు అయోధ్యలో నిర్మిస్తున్న రామమందిరానికి ప్రధాన కారణం బాబర్ ధ్వంసం చేసిన రామమందిరం అదే అని నిరూపించారు బి.బి.లాల్.

ప్రొ. రామాయణ మహాభారతం కల్పితం కాదని భారతదేశంలోని హిందువులు తెలుసుకున్నారు. ఇది నిజమైన సంఘటన, బి.బి.లాల్ ద్వారకా నగరాన్ని పరిశోధించారు. సముద్రంలో ద్వారకను పరిశోధించి, దానిపై పరిశోధన చేశాడు. భారతదేశంలోని రామాయణ మరియు మహాభారత కాలపు అవశేషాలను కనుగొనడానికి ఆయన చాలా పరిశోధనలు చేశాడు. ఈయన చేసిన ఈ సేవ కారణంగా, ఆర్యన్ ప్రజలు బయటి నుండి వచ్చారు అనే సిద్ధాంతం కూడా తప్పు అని నిరూపించబడింది. ఏ మీడియాలోనూ, వార్తాపత్రికలోనూ ఆయన మరణ వార్త రాలేదు. అందరూ బ్రిటన్ రాణి మరణం వెనుకే ఉన్నారు.

ప్రొ. బిబి లాల్ రాసిన పుస్తకం:-

"ఇంద్రప్రస్థ: ది బేకింగ్ టైమ్ ఆఫ్ ఢిల్లీ"

అటువంటి మరపురాని వ్యక్తిత్వానికి వందనం మరియు గౌరవప్రదమైన నివాళి.

# ఘనంగా అక్కినేని నాగేశ్వరావు జయంతి వేడుకలు




**అనకాపల్లి, (విశాఖ సమాచారమ్):** అక్కినేని నాగేశ్వరరావు 99వ జయంతి వేడుకలు మంగళవారం తెలుగుదేశం నాయకుడు అక్కినేని వీరాభిమాని ఉత్తరాంధ్ర కింగ్ నాగార్జున ఫాన్స్ అధ్యక్షుడు మల్ల సురేంద్ర స్వగృహం వద్ద ఘనంగా జరిగాయి. కార్యక్రమంలో ముఖ్య అతిథిలుగా రిటైర్డ్ ప్రిన్సిపాల్ బుద్ధ అప్పారావు, నాగార్జున ఫ్యాన్స్ అధ్యక్షుడు సిహెచ్ అవతారం (అవ్వ) తెలుగుదేశం పార్టీ నాయకులు పోలారపు త్రినాధ, సబ్బవరపు గణేష్ ఆంధ్రప్రదేశ్ వెంకటేష్ హెల్పింగ్ హాండ్స్ కన్వీనర్ పాలమర శెట్టి చందు, పాల్గొన్నారు. సందర్భంగా సురేంద్ర మాట్లాడుతూ తెలుగు చలనచిత్రం పరిశ్రమ కు భారత దేశంలో ఖ్యాతి తెచ్చిన మహోన్నతునటుడు అక్కినేని నాగేశ్వరరావు అన్నారు.ఈ ఏడాది 99 వసంతాలు పూర్తి చేసుకుంటున్న సందర్భంగా వచ్చే ఏడాది అక్కినేని శత జయంతి ఉత్సవాలు అనకాపల్లిలో వారం రోజులు చేపట్టాలన్న ఆలోచన తో ఉన్నామని అన్నారు.

ఈ సందర్భంగా ఆయన అక్కినేని జన్మదిన కేక్ ని అభిమానుల సమక్షంలో కట్ చేశారు, అనంతరం పేద మహిళల కి చీరలు పంపిణీచేశారు.

ఈ కార్యక్రమంలో గోల్డ్ వాసు, మోహన్ రావు, సురేష్ చౌదరి, ఆడారి కాశి, దురునాయుడు, ఎస్. భానుచందర్ (అఖి),చందు, దొరబాబు, ఎండకుర్తి అప్పలరాజు, జొన్నడ సురేష్, బుద్ధ విశ్వనాథ్, మోనో శీను, చందు, రాజబాబు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# రావాడలో స్వచ్ఛత హి సేవా కార్యక్రమం



**పరవాడ, (విశాఖ సమాచారమ్):** పరవాడ మండలం రావాడ పంచాయితీ శృంగారపాడు గ్రామం ఎలిమెంటరీ స్కూల్ నందు మంగళవారం స్వచ్చతా హి సేవ కార్యక్రమము లో పరవాడ వైస్ ఎంపీపీ బంధం నాగేశ్వర రావు మరియు రావాడ గ్రామ సర్పంచ్ మోటూరు సన్యాసి నాయుడు అధ్యక్షతన ర్యాలీ నిర్వహించి ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో రావాడ పంచాయితీ కార్యదర్శి అనురాధ, గ్రామ సచివాలయం సిబ్బంది , వాలంటీర్‌లు, డ్వాక్రా వీరు నాయుడు, డ్వాక్రా సభ్యులు, కడవల వెంకటేష్, మెడిశెట్టి అప్పలరాజు, పితాని శ్రీను మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# బయోమెట్రిక్ హాజరు ఆధారంగా వైద్య సిబ్బందికి జీతాలు




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** బయోమెట్రిక్ హాజరు ఆధారంగా వైద్య సిబ్బందికి జీతాలు చెల్లింపులు జరుగుతాయని ఐటిడి ఏ రోణంకి గోపాల క్రిష్ణ అన్నారు . మంగళవారం మధ్యాహ్నం ఐటిడి ఏ సమావేశ మందిరంలో 11 మండలాల ప్రాధమిక ఆరోగ్యకేంద్రాల వైద్యాధికారులతో సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతీ నెలలో రెండవ మంగళవారం ఎంపిడి ఓ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖ , ఐసిడి ఎస్ అధికారులు , సిబ్బంది సమన్వయం సమావేశం నిర్వహిం చాలన్నారు . మాతా శిశు మరణాలపై చర్చించి మరణాలకు గల కారణాలను నివేదించాలని సూచించారు . మర ణాలు జరగడానికి ఎక్కడ తప్పిదం జరి గిందో గుర్తించాలని చెప్పారు . ఎంపిడి ఓలు , అంగన్వాడీ వర్కర్లు , సూపర్ వైజర్లు , మండల స్థాయి ప్రోగ్రాం అధికారులు తప్పని సరిగా హాజరు కావాలన్నారు . మాతా శిశు మరణాలు జరగకుండా తగిన వైద్య సేవలు అందించాలన్నారు . వైద్య సేవలు వివరాలు సంబంధిత యాప్లలో తప్పని సరిగా నమోదు చేయాలని అన్నారు . బర్త్ వెయిటింగ్ హోమ్స్ బిల్లులను ప్రతీ నెలా ఐదవ తేదీలోపు ఐటిడి ఏ కు పంపించాలని ఆదేశించారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు ఉన్న నెట్ వర్క్ సదుపాయాలను అడిగి తెలుసుకుని నెట్ సదుపాయాలు కల్పించాలని ఎపి ఫైబర్ నెట్ అధికారులను ఆదేశించారు . ఈ సమావేశంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా . బి . సుజాత , డిటిసి ఓ డా . టి . విశ్వేశ్వర నాయుడు , ఎడి ఎం హెచ్ ఓ డా . లీలా ప్రసాద్ , 11 మండలాల వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనాల బోర్డు ఏర్పాటుకై కలెక్టరేట్‌ను ముట్టడించిన కార్మికులు

**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం రాష్ట్రంలో కనీసవేతనాల బోర్డును ఏర్పాటు చేసి కనీసవేతనం 26వేలు చెల్లించాలని సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం విశాఖపట్నం కలెక్టరేట్‌ను కార్మికులు ముట్టడిరచారు. రాష్ట్రంలో షెడ్యూల్ రంగాల కార్మికులకు కనీసవేతనాలను సవరించాలని, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేయాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని, సమానపనికి సమానవేతనం చెల్లించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని సిఐటియు రాష్ట్ర అధ్యక్షులు సిహెచ్ నర్సింగరావు డిమాండ్ చేసారు.

కనీసవేతనం 26వేలు చెల్లించాలన్న డిమాండ్‌తో సిఐటియు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కార్యాలయాల వద్ద ధర్నాలకు పిలుపునిచ్చింది. అందులో భాగంగా విశాఖజిల్లా సరస్వతీపార్కు నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు వేలాది మంది కార్మికులు కదంతొక్కారు. సరస్వతీ పార్కు నుండి జగదాంబ, లేపాక్షి మీదుగా భారీ కార్మిక ప్రదర్శన జరిగింది. అనంతరం కలెక్టర్ ఆఫీస్ వద్ద సిఐటియు జిల్లా కార్యదర్శి పి.మణి అధ్యక్షతన జరిగిన సభలో సిహెచ్ నర్సింగరావు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా షెడ్యూల్డ్ రంగాల్కెన షాప్స్, హాస్పిటల్స్, పెట్రోల్‌బంక్స్, సెక్యూరిటీ గార్డ్స్, రవాణా రంగం, హెూటల్స్, సీఫుడ్స్, ఆటోమొబైల్స్, ఎలక్ట్రానిక్స్, సినిమాహాల్స్, విద్యాసంస్థలు, ప్రైవేట్ పరిశ్రమలు, ఇండ్రస్టియల్ ఎస్టేట్స్, ఆటోనగర్‌లు మొదలగు సంస్థల్లో సుమారు 50లక్షల మంది కార్మికులు పనిచేస్తున్నారన్నారు. ఒక్క విశాఖ జిల్లాలో 2లక్షల మంది పైబడి కార్మికులు పనిచేస్తున్నారు. కనీస వేతనాల చట్టం 1948 ప్రకారం ప్రతి 5సం?రాలకు పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనాల జివోలను సవరించాలి. 2006 నుండి నేటి వరకు జివోలను సవరించలేదు. దీనివలన కార్మికులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికీ అనేకచోట్ల 7వేల రూ?ల నుండి 12వేల రూ?లు మాత్రమే జీతాలు ఇస్తున్నారు. ఈ కాలంలో నిత్యావసర వస్తువుల ధరలతో పాటు విద్యా, వైద్యం, ఇంటిఅద్దెలు, వంటగ్యాస్, పన్నులు విపరీతంగా పెరిగాయన్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన 7వ పే కమీషన్ ప్రకారం పెరిగిన ధరలకు అనుకూలంగా కనీస వేతనం అన్‌స్కిల్డ్ 26వేల రూ?లు చెల్లించాలని చెబుతున్నా దీనిని అమలు చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధచూపడటం లేదన్నారు.

మరోవైపు రాష్ట్ర వై.ఎస్.ఆర్.సి.పి ప్రభుత్వం అధికారంలోకి వస్తే కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి అందర్నీ పర్మినెంట్ చేస్తామని చెప్పిందన్నారు. కానీ ఏ ఒక్కరినీ పర్మినెంట్ చేయకపోగా కార్మికులకు నష్టంచేసిందన్నారు. 2006 నుండి కాంగ్రెస్, తెలుగుదేశం, వైసిపి ప్రభుత్వాలు మారినా కార్మికుల బ్రతుకులు అంధకారంలోకి నెట్టాయన్నారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని చెప్పి అధికారంలోకి వస్తున్నాయి తప్పా వారికిచ్చిన హామీలు అమలు చేయడం లేదన్నారు. ఈ రాష్ట్రంలో విద్య, వైద్యం, రవాణా అత్యంత ఖరీదుగా మారిపోయిందన్నారు. వచ్చే ఆదాయాలు ఇంటి అద్దెలు, కరెంటు బిల్లులు, ఇతర పన్నులు చెల్లించడానికే సరిపోతుందని మరి కుటుంబం ఎలా బ్రతకాలని ప్రశ్నించారు. స్కీం వర్కర్లుకు, మున్సిపల్, ఆప్కాస్‌లో ఉండే కార్మికులకు ప్రభుత్వ పథాకాలేవీ అమలు కావటం లేదన్నారు.

నేడు రాష్ట్రంలో స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రతకల్పించి, కార్మికులుగా గుర్తించాలని డిమాండ్ చేసారు. రవాణా రంగంలో పనిచేసే కార్మికులకు పోలీస్‌లు, ఆర్టీవో అధికారుల వేధింపులు ఆపాలన్నారు. ఆన్ లైన్ రవాణారంగం కార్మికులకు 8శాతంకి మించి యాజమాన్యాలు కమీషన్ తీసుకోకుండా, కేరళ, తమిళనాడు రాష్ట్రాల తరహాలో వారికి వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేసారు. రాష్ట్రంలో కాంట్రాక్ట్ విధానాన్ని రద్దుచేసి ఇఎస్ఐ, పిఎఫ్, గ్రాట్యుటీ, శెలవులు వర్తింపజేసే విధంగా ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టకపోతే 2024లో వైసిపిని ఇంటికి పంపించాల్సి ఉంటుందని హెచ్చరించారు.

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి ఎం.జగ్గునాయుడు మాట్లాడుతూలి వివిధ ప్రభుత్వ, ప్రైవేట్‌రంగ పరిశ్రమల్లో పనిచేసే కాంట్రాక్ట్ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. 75శాతం స్థానికులకే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ప్రభుత్వం దానిని అమలు చేయడంలో నిర్లక్ష్యం చేసిందని ఎద్దేవాచేశారు.

సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్ మాట్లాడుతూలి ప్రభుత్వం కాంట్రాక్టర్ల వ్యవస్థలేకుండా చేస్తామని చెప్పి హాస్పిటల్స్, ఆర్టీసి, విద్యుత్, డిఆర్‌డిఏ తదితర ప్రభుత్వసంస్థల్లో కార్మికులను ముక్కలు ముక్కలు చేసి కాంట్రాక్టర్ల వ్యవస్థను కొనసాగించడం దుర్మార్గమన్నారు. షాపింగ్‌మాల్స్, సెక్యూరిటీ కార్మికులకు పని గంటలను పెంచి నామమాత్రపు జీతాలు ఇస్తున్నా లేబర్ అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. ఇంటిపనివారలకు వెల్ఫేర్‌బోర్డు ఏర్పాటు చేసి ప్రత్యేక పథకాలు అమలు చేయాలన్నారు. తోపుడుబండ్లు కార్మికులను అక్రమంగా తొలగింపులు ఆపి ఉపాధిరక్షణ కల్పించాలన్నారు.

ఈ ధర్నాలో స్టీల్‌ప్లాంట్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు, 78వవార్డు కార్పొరేటర్ డా.బి.గంగారావు, ఏపి మున్సిపల్ వర్కర్స్ ఫెడరేషన్ గౌరవాధ్యక్షులు పి.వెంకటరెడ్డి, స్టీల్‌ప్లాంట్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ గౌరవాధ్యక్షులు పివిఎస్‌బి శ్రీనివాసరాజు, నాయకులు బి.జగన్, ఆర్.లక్ష్మణమూర్తి, పి.పైడిరాజు, ఎం.సుబ్బారావు, బి.వెంకటరావు, ఎం.రాంబాబు, జి.అప్పలరాజు, వి.ఎస్.కుమార్, పి.వెంకటరావు, వై.రాజు, పి.రాజ్‌కుమార్, ఒ.అప్పారావు, కొవిరి అప్పలరాజు, శంకరావు, పబ్లిక్ సెక్టార్ కో-ఆర్డినేషన్ కోకన్వీనర్, కె.ఎం.కుమార్ మంగళం, కె.కుమారి తదితరులుపాల్గొని నాయకత్వం వహించారు.

# విశాఖలో కదం తొక్కిన జర్నలిస్టులు

## వారం రోజుల్లో అక్రిడేషన్ల సమస్య పరిష్కారం సమస్యలపై కలెక్టర్ హామీ




**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** విశాఖపట్నంలో జర్నలిస్టులు మంగళవారం కదం తొక్కారు, కోర్కెల దినం విజయవంతమైంది. జర్నలిస్టుల సమస్యలను తక్షణమే పరిష్కారానికి తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున హామీ ఇచ్చారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్, మరియు ఆంధ్రప్రదేశ్ బ్రాడ్ కాస్ట్ జర్నలిస్ట్ అసోసియేషన్లు సంయుక్తంగా జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించాయి.అనంతరం కలెక్టర్ ను కలిసి వినతి పత్రాన్ని సమర్పించాయి. ఈ సందర్భంగా అక్రిడేషన్ల సమస్యను ప్రధానంగా కలెక్టర్ కు వివరించారు. వెంటనే ఆయన డీపీఆర్ఓ మణిరాంను రప్పించి ఈనెల 27వ తేదీలోగా ఆ సమస్య పరిష్కరించాలని ఆదేశాలు జారీ చేశారు. 1994,2005 జర్నలిస్టుల స్థలాల సమస్యకు సంబంధించి ఇప్పటికే ప్రభుత్వానికి పూర్తి వివరాలు అందజేశామని తెలిపారు. జర్నలిస్టులకు ఇల్లు,ఇళ్ల స్థలాలు,బీమా,పింఛన్ సదుపాయం,ఆటాక్స్ కమిటీల నియామకం వంటివి చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో జాతీయ జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ నగర అధ్యక్షులు పి. నారాయణ్,బ్రాడ్కాస్ట్ జర్నలిస్టుల అసోసియేషన్ నగర అధ్యక్షులు ఇరోతి ఈశ్వరరావు,ఫెడరేషన్ నాయకులు ఎ.సాంబశివరావు,శివప్రసాద్,దాడి రవికుమార్,కామాకుల మురళీకృష్ణ,జి శ్రీనివాసరావు,మధు,బొప్పన రమేష్, రాజశేఖర్,ఎమ్మెస్సార్ ప్రసాద్,చింతా ప్రభాకర్,ఆనంద్ కృష్ణమూర్తి, నగేష్, శివరాం, కడలి ప్రసాద్ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# వార్డు అభివృద్ధే ప్రథమ కర్తవ్యం



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** వార్డు అభివృద్ధి, సమస్యలు పరిష్కారించడమే తన ప్రథమ కర్తవ్యమని జీవీఎంసీ 22వ వార్డు కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్ చెప్పారు. మంగళవారం ఆయన పీతలవానిపాలెం గెడ్డలో 19.95 లక్షల రూపాయలతో రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మూర్తి యాదవ్ మాట్లాడుతూ కార్పొరేటర్ గా పదవి చేపట్టనప్పటి నుంచి వార్డులో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందన్నారు. న్యూరేనపువానిపాలెం జీవీఎంసీ స్కూలుకు కోటి 34 లక్షల రూపాయలతో స్మార్ట్ స్కూల్ గా తేర్చిదిద్దే పనులకు శ్రీకారం చుట్టామన్నారు. అలాగే వార్డులో పలు రోడ్ల నిర్మాణాలకు ప్రతిపాదనలు చేశామన్నారు. వార్డు లోని లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు మంజూరకు కృషి చేయడం జరుగుందన్నారు. దశల వారీగా వార్డు సమస్యలు పరిష్కారించి అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఈ శ్రీనివాస్, సైట్ సూపర్ వైజర్ రామారావు, సాయి, పీతల మధుసూదనరావు, ఒమ్మి గోవింద్, నుడగల గణపతి, పెసల శ్రీను, వియ్యపు ఎర్రజి, బొబ్బిలి రవి, డొక్కరి రమణ, మళ్ళ రవి, నక్క మహేష్, పీతల తిరుమల, పీతల రామ్ కుమార్, కాంట్రాక్టర్ శేషు తదితరులు పాల్గొన్నారు.

# అసంపూర్తిగా ఉన్న పనులు త్వరితగతిన పూర్తి చేయండి




**పాడేరు, (విశాఖ సమాచారమ్):** ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో అసంపూర్తిగా ఉన్న పనులను వేగంగా పూర్తి చేయాలని ఐటిడిఏ పి ఓ రోణంకి గోపాల క్రిష్ణ ఆదేశించారు . ప్రతీ ఆసుపత్రికి అవసరమైన మౌలిక సదుయాలు కల్పించాలన్నారు . ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో చేయవలసిన పనులను వైద్యాధికారులను అడిగి నమోదు చేసుకున్నారు . నాడు నేడు కింద ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో చేపట్టిన పనులపై 33 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు , రహదారులు భవనాల శాఖ ఇంజనీరింగ్ అధికారులతో మంగళవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో సమీక్షా సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని రకాల పనులు పూర్తి చేసి వైద్యాధికారి సంతృప్తి చెందాక సంబంధిత ధృవీకరణ పత్రంపై సంతకం చేయాలని సూచించారు . ప్రాథమి ఆరోగ్య కేంద్రాలకు పూర్తి స్థాయిలో మరుగుదొడ్ల నిర్మాణాలు , సమావేశ మందిరాలు , ప్రహరీ గోడలు , గేట్లు పనులను 15 రోజుల్లో పూర్తి చేయాలని ఆదేశించారు . అవసరమైన ఆసుపత్రులకు ఇన్వర్టర్లను ఏర్పాటు చేయాలన్నారు.

పనులు చేసేటప్పుడు మరమ్మతులకు గురైన పర్నిచర్ మరమ్మతులు చేపట్టాన్నారు.

సిసి ర్యాంపులు , మంచినీటి సమస్యలు , డ్రైనేజీ పనులు , ఎలక్ట్రికల్ పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు . పెదబయలు, డుంబ్రిగుడ బర్త్ వెయిటింగ్ హాల్స్ నిర్వహణపై ఆరా తీసారు . ఐదుగురి వైద్యులకు షోకాజ్ నోటీసులు సమావేశానికి హాజరు కాని ఐదుగురు వైద్యాధికారులకు షోకాజ్ నోటీసులు జారీ చేయాలని జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు . ఆర్ జె పాలెం పి.హెచ్ సి వైద్యాధికారి డా . సంపత్ , కోరుకొండ డా.సంతోష్ , యూ.చీడిపాలెం డా . సుభాష్ , రూడకోట డా.శ్యామ్ ప్రసాద్ , కిలగాడ వైద్యాధికారి డా . రమేష్ కు షోకాజ్ నోటీలు జారీ చేసారు . ఈ సమావేశంలో రహదారులు భవనాల శాఖ ఇఇ బాల సుందర బాబు , జిల్లా వైద్యాధికారి డా . బి. సుజాత , అదనపు జిల్లా వైద్యాధికారి డా . లీలా ప్రసాద్ , డిటిసిఓ డా . టి . విశ్వేశ్వర నాయుడు , జిల్లా మలేరియా అధికారి సాంబమూర్తి , ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు , 11 మండలాల రహదారులు భవనాల శాఖ డి ఇ లు ఎ , ఇ ఇలు తదితరులు పాల్గొన్నారు.

# విభాగాలను పరిశీలించిన వీసీ ప్రసాద రెడ్డి



**విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్):** ఆంధ్రవిశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల పరిధిలోని పలు విభాగాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మంగళవారం ఉదయం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సంగీతం, నృత్య విభాగం, థియేట్ ఆర్ట్స్ విభాగం, జర్నలిజం, సోషియాలజీ, సోషల్ ఎక్స్‌క్లూజన్ ఇంక్లూజివ్ పాలసీ స్టడీస్ తదితర విభాగాలను స్వయంగా పరిశీలించారు. పలు విభాగాలలో తరగతిగదులు, సమావేశ మందిరాలు నిరుపయోగంగా ఉండటం, నిర్వహణ లేకపోవడం వీసీ గమనించారు. సమావేశ మందిరాలు విద్యార్థులకు ఉపయుక్తంగా ఉండే విధంగా వినియోగంలోకి తీసుకురావాలని సూచించారు. విభాగాలలో పనిచేసే పారిశుధ్య సిబ్బంది గదులను శుభ్రం చేయకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. విభాగాన్ని పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా విభాగాధిపతులు ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సిబ్బంది తమ విధులను సరిగా నిర్వర్తించని పక్షంలో తమకు ఫిర్యాదు చేయాలన్నారు. వారిపై క్రమశిక్షణ చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. పరిశుభ్రతకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని, విభాగాలను అందంగా తీర్చిదిద్దాలని సూచించారు. అనంతరం వీసీ ఇంజనీరింగ్ కళాశాలలో పలు భవనాలను పరిశీలించారు. కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య కె.సమత, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.రాజేంద్ర కర్మార్కర్, ఇంజనీర్ ఆచార్య ఆర్.శంక రావు, డీన్‌లు ఆచార్య ఎన్.సత్యనారాయణ, ఆచార్య ఎస్.ఏ.డి పాల్, ఆచార్య డి.వి.ఆర్ మూర్తి తదితరులు ఉన్నారు.


## మోహన వెంకట రెస్ట్ హోమ్స్ (రి)

**ప్రశాంతినగర్, తిరుపతి: ఫోన్ : 9393932718**

మీరు ప్రతీఏటా తిరుపతి-తిరుమల పుణ్యక్షేత్రంలోని శ్రీవేంకటేశ్వర, పద్మావతి అమ్మవార్ల దర్శనం ఇష్టంగా చేసుకుంటూ ఉంటారు. రోజు రోజుకు పెరుగుతున్న భక్తుల కారణంగా ఇప్పుడు తిరుపతిలో గాని, తిరుమలలో గాని వసతి చాలా కష్టమవుతోంది.

ఇలాంటి సమస్యకు పరిష్కారంగా తిరుపతిలో (బస్‌స్టాండ్ రైల్వేస్టేషన్‌లకు కేవలం 8.5 కి.మి. దూరంలో) ప్రకృతి వనరులతో 14 ఎకరాల స్థలంలో ప్రశాంతినగర్ నిర్మాణంలో ఉంది.

అనేక అధునాతన సౌకర్యాలతో సుమారు 500 స్టూడియో అపార్ట్‌మెంట్లు మీకు అందుబాటులోకి వస్తున్నాయి. ఇప్పటికే 40 అపార్ట్‌మెంట్లతో ఒక బ్లాక్ సిద్ధంగా ఉంది. 24X7 రవాణాసౌకర్యం కూడా యాజమాన్యం కల్పించింది.

సంవత్సరానికి 5 రోజులు ఈ సుఖప్రదమైన ఆవాసం పొందడానికి మీకు ఇప్పుడు చక్కని అవకాశం లభిస్తోంది. కేవలం ఒక లక్షరూపాయలు (+ 18శాతం జీఎస్టీ చెల్లించి) ఒక సింగిల్ బెడ్ అపార్ట్‌మెంట్‌ను మీరు ఒక సంవత్సరంలో 5 రోజులు చొప్పున 12 ఏళ్ల పాటు వినియోగించుకోవచ్చును.

లభించే సదుపాయాలు : ఆన్‌లైన్ ద్వారా బుకింగ్ సదుపాయం. 24X7 రవాణా సౌకర్యం. మీరు స్వయంగా కూడా వాహనాలు నడపవచ్చు. (2,4 వీలర్ ఎలక్ట్రిక్ వాహనాలు) 24X7 క్లినిక్, గదిలో ఫ్రిజ్, మంచం, పరుపు, ఏసీ, సోఫా, టేబుల్, ఎల్‌పీజీ స్టౌ, గిన్నెలతో సహా కిచెన్.

పూర్తి శాఖాహార భోజన, ఫలహారశాల, అన్నిరకాల వస్తుసామాగ్రి దుకాణములు, వాకింగ్ ట్రాక్, ఈతకొలను, ఔషధ మొక్కలతో కూడిన వనసంపదల ఉద్యానవనం. అహ్లాదకరమైన ఆధ్యాత్మిక సంగీతభరిత వాతావరణం, ఉచిత వైఫై లభిస్తాయి.

**24×7 రక్షణ, లాండ్రీ, ఇతర సేవలు లభిస్తాయి.**

**వివరములకు సంప్రదించండి.**

**9393949345, 8247526179**


VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : S.Veerabhadra Rao , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16,Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345,
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 7013118088, Simhachalam : Cell: 96526 99699, Paravaada : Cell: 77804 33919, Aarilova : Cell: 97050 51389,
Cheedikaada : Cell: 97686 33999.